ఆంధ్రజ్యోతి

అమరావతి విజయవాడ

20

సోమవారం 1 జనవరి 2018 ★★★★★









ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY



అమరావతి
విజయవాడ

సోమవారం 1 జనవరి 2018

హ్యాప్పీ.. హ్యాప్పీ..

ఉత్సాహం ఉరిమింది. ఆనందం చిందేసింది. మిన్నంటిన కేరింతల హోరు.. బాణసంచా వెలుగు జిలుగుల్లో ఆదివారం అర్ధరాత్రి నగరం 2017కు వీడ్కోలు పలికింది. కొత్త వత్సరానికి సంబరంగా స్వాగతం పలికింది. కనీవినీ ఎరుగని రీతిలో బెజవాడలో న్యూ ఇయర్ సెలబ్రేషన్స్ జరిగాయి.

- సెంటర్ స్ప్రెడ్‌లో

- 'కొత్త' వత్సరానికి సంబరంగా స్వాగతం..
- నగరంలో వేడుకల హోరు



వేడుకల్లో సీపీ గౌతమ్ సవాంగ్ తదితరులు

బెంజ్‌సర్కిల్ వద్ద..

వేడుకలే లక్ష్యంగా..

- కల్తీ మాంసంతో ప్రజలకు బురిడీ!
- మీట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ తనిఖీలతో వెలుగులోకి!

కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతూ విందు పసందుగా చేసుకోవాలనుకున్న వారిని ఆదివారం మాంసం విక్రయదారులు కొందరు కల్తీతో బురిడీ కొట్టించే ప్రయత్నం చేశారు. న్యూ ఇయర్ ఈవెంట్లే లక్ష్యంగా వీరు కల్తీ మాంసం విక్రయాలకు తెరతీయగా, మీట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ప్రకాశ్‌నాయుడు ఆకస్మిక తనిఖీలు చేసి ఈ కల్తీ వ్యవహారాన్ని వెలుగులోకి తెచ్చారు. 15



నేటి నుంచి పుస్తక సంరంభం

6



- స్వరాజ్య మైదాన్‌లో నవ్యాంధ్ర పుస్తక సంబరాలు
- ప్రారంభించనున్న ఉపరాష్ట్రపతి, ముఖ్యమంత్రి
- లక్షల్లో పుస్తక ప్రియులు వస్తారని అంచనా

కన్న తండ్రే కాటికి పంపాడు

- బాలిక ప్రాణం తీసిన రాంగ్ కాల్
- అనుమానంతో కొట్టికొట్టి చంపిన తండ్రి
- అనుమానాస్పద మృతి కేసులో వెలుగులోకి వాస్తవాలు

అజిత్‌సింగ్‌నగర్, డిసెంబరు 31: కంటికి రెప్పలా కాపాడాల్సిన కన్న తండ్రే ఆ చిట్టి తల్లిని చంపేశాడు. పదో తరగతి చదువున్న ఆమె భవిష్యత్ కోసం కన్న కలలను రాక్షస మనస్తత్వంతో చిదిమేశాడు. తన సెల్‌కు వచ్చిన రాంగ్ కాల్ కుమార్తెకు ఆకతాయిలు ఫోన్ చేసి ఉంటారన్న ఒకే ఒక్క పిచ్చి అనుమానంతో కొట్టికొట్టి చంపేశాడు.. గంటల వ్యవధిలోనే అంత్యక్రియలకు సిద్ధం చేస్తున్న తరుణంలో గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. రంగంలోకి దిగిన పాయకాపురం పోలీసులు బాలిక మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం శనివారం రాత్రి ప్రభుత్వాసుపత్రికి తరలించి విచారణ ప్రారంభించగా వాస్తవాలు వెలుగులోకి వచ్చాయి. ఈ సంఘటనకు సంబంధించి పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. రాజీవ్‌నగర్‌లో నివసించే ఆటోడ్రైవర్ రమణ కుమార్తె కృష్ణవేణి (15) స్థానికంగా రాజీవ్‌గాంధీ నగర పాలక సంస్థ పాఠశాలలో పదో తరగతి చదువుతోంది. చదువుపై ఆసక్తి ఉన్న ఆమె స్కూల్ ఫస్ట్ లక్ష్యంగా ప్రణాళికలు రూపొందించుకుంది. రెండు రోజుల క్రితం తండ్రి సెల్‌ఫోన్‌కు కాల్ రావడంతో కృష్ణవేణి లిఫ్ట్ చేసింది. అవతల నుంచి మాటలు వినబడకపోవడంతో హలో..హలో అని ఫోన్ కట్టేసింది. కుమార్తెకు ఆకతాయిల నుంచి ఫోన్లు వస్తున్నాయని అనుమానం వ్యక్తం చేస్తూ ఎవరు చేశారని అడిగాడు. రాంగ్‌కాల్ అని చెప్పడంతో కృష్ణవేణిని కొట్టడం ప్రారంభించాడు. అడ్డు వచ్చిన తల్లిని కూడా కొట్టాడు. తల్లి, కుమార్తెలను గదిలో నిర్బధించి చితకబాదిన అనంతరం ఇంటి నుంచి బయటకు వచ్చి పూటుగా మద్యం తాగి వచ్చి మళ్లీ కొట్టడం ప్రారంభించాడు. దెబ్బలకు తాళలేక కుమార్తె కృష్ణవేణి మృతి చెందింది. విషయం బయటకు పొక్కితే ప్రమాదమని గ్రహించి కుమార్తె 24 గంటల కడుపు నొప్పితో మృతి చెందిందని డ్రామా రూపొందించాడు. అంత్యక్రియలు జరిపేందుకు ప్రయత్నాలు చేస్తున్న సందర్భంలో రంగ ప్రవేశం చేసిన పాయకాపురం పోలీసులు నిందితుడు రమణను అదుపులోకి తీసుకుని విచారిం చారు. పోస్టుమార్టం నివేదిక అనంతరం వివరాలు వెల్లడిస్తామని పాయకాపురం సీఐ ఎం.డి.సహేరా తెలిపారు.


నిందితుడు రమణ

వ్యక్తిపై బ్లేడ్‌తో దాడి

చిట్టినగర్: బ్లేడుతో దాడికి పాల్పడిన వ్యక్తిపై కొత్తపేట పోలీసులు ఆదివారం కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం కొత్తపేట సుబ్రమణ్యేశ్వరస్వామి గుడి ప్రాంతంలో నివ సిస్తున్న పిళ్లా అప్పారావు రిక్షా తొక్కుతూ జీవిస్తున్నాడు. గత కొంతకాలంగా ఇంటికి వెళ్లకుండా హిందూ హైస్కూల్ ప్రాంతం లోని అరుగులపై పడుకుంటున్నాడు. ఇటీవల సుభానీ అనేవ్యక్తి పరిచయమయ్యాడు. ఇద్దరు ఆయా ప్రాంతంలో రాత్రివేళల్లో అరుగులపై నిద్రపోతున్నారు. శనివారం రాత్రి మద్యం మత్తులో అప్పారావుతో సుభాని గొడవ పడి బ్లేడుతో దాడి చేసి గాయపర్చాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కొండపల్లి ఐవోసీ ప్లాంట్‌లో స్వచ్ఛ భారత్

కొండపల్లి(ఇబ్రహీంపట్నం), డిసెంబరు 31 : కొండపల్లి ఐవోసీ ప్లాంట్ విజయవాడ టెర్మినల్ ఆధ్వర్యంలో ఆదివారం స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించారు. టెర్మినల్ డీజీఎం డి.ఎస్.హరినాథ్ మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఎం.వి.రాంప్రసాద్, కో-ఆర్డినేటర్ వసుంధర పాల్గొన్నారు.


స్వచ్ఛ భారత్‌లో ఐవోసీ ఉద్యోగులు

మరుగుతో ఆత్మగౌరవం


జి.కొండూరులో మోటార్ బైక్ ర్యాలీ


రెడ్డిగూడెంలో...

» గ్రామాల్లో అవగాహన ర్యాలీలు

రెడ్డిగూడెం, డిసెంబరు 31 : ఆత్మగౌరవ దీక్ష 13వ రోజు కార్యక్రమంలో భాగంగా రెడ్డిగూడెంలో ఆదివారం అధికారులు, ప్రజాప్రతినిధులు మరుగుదొడ్లు నిర్మించి వాడుకోవాలని, ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని, మహిళల ఆత్మగౌరవం కాపాడాలంటూ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ మండల అధ్యక్షుడు నాగేశ్వరరెడ్డి మాట్లాడుతూ టీవీ సెల్‌ఫోన్ కన్నా మరుగుదొడ్డి మిన్నా అని, మరుగుదొడ్డి నిర్మించుకుని ఆరోగ్యాన్ని, కుటుంబ గౌరవాన్ని కాపాడుకోవాలని, మరుగుదొడ్డి లేని ప్రతి కుటుంబం మరుగుదొడ్డిని నిర్మించుకోవాలని కోరారు. కుదపలోని పంచాయతీ కార్యాలయం వద్ద చిన్నారులచే కోలాటాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. రంగాపురం పంచాయతీ కార్యాలయం నందు ప్యాన్సీ డ్రెస్ పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమాల్లో ఈవోపీఆర్డీ బాల వెంకటేశ్వరరావు, రెడ్డిగూడెం సర్పంచ్ ఉయ్యూరు అంజిరెడ్డి, టీడీపీ నాయకులు వెంకటేశ్వరరావు, కిరణ్, ఉదయ్, శేఖర్, రంగాపురం పంచాయతీ కార్యదర్శి జనార్దన్ కుమార్, కుదప పంచాయతీ కార్యదర్శి శివ కుమారి, కస్తూరిబాయి పాఠశాల ప్రత్యేకాధికారిణి మెరుస్సీసాబేగం, ఆశావర్కర్లు, పంచాయతీ సిబ్బంది, గ్రామస్థులు, కేజీబీవీ సిబ్బంది పాల్గొన్నారు.

జి.కొండూరు : ఆత్మగౌరవ దీక్షల్లో భాగంగా మండల కేంద్రమైన జి.కొండూరులో అధికారులు ఆదివారం మోటార్ బైక్ ర్యాలీ నిర్వహించారు. సర్పంచ్ పజ్జూరు అంజన ర్యాలీని ప్రారంభించారు. ఎంపీడీవో కార్యాలయం నుంచి గ్రామ పురవీధుల్లో ర్యాలీ కొనసాగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బి.ఎం.లక్ష్మీకుమారి, తహసీల్దార్ కె.సుధారాణి, ఏపీవో వి.వెంకటేశ్వరరావు, ఈవోపీఆర్డీ సీ.హెచ్.ప్రసాద్, పలువురు కార్యదర్శులు, వీఆర్వోలు పాల్గొన్నారు.

గొల్లపూడి : మరుగుదొడ్లను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఉపయోగించుకోవాలని, పంచాయతీ అధికారులు అప్పుడే పరిసరాలు పరిశుభ్రంగా ఉంటాయనే నినాదంతో అధికారులు ఆదివారం గొల్లపూడి, రాయనపాడు గ్రామాలలో బైక్‌ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఆత్మ గౌరవ దీక్ష 13వ రోజు చేరుకోవడంతో అందులో భాగంగా పంచాయితీ సిబ్బంది అవగాహన ర్యాలీ చేపట్టి, ప్రజలకు అర్థమయ్యే విధంగా మరుగుదొడ్ల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయితీ సిబ్బంది, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

కోడిపందాలపై దాడులు

జి.కొండూరు, డిసెంబరు 31 : మండల పరిధిలోని రెండు గ్రామాల్లో జరుగుతున్న కోడిపందాలపై ఎస్సై డి.రాజేష్ సిబ్బందితో కలిసి ఆదివారం దాడి చేశారు. తెల్లదేవరపాడులో పది మంది వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి ఒక పందెం కోడిని, రూ.2750 నగదును స్వాధీనం చేసుకున్నారు. పినపాకలో ఎనిమిది మందిని అదుపులోకి తీసుకొని వారివద్ద నుంచి పందెం పుంజును రూ. 2,565 నగదును స్వాధీన చేసుకున్నట్లు ఆయన తెలిపారు.

పేదల పండుగ జన్మభూమి

జి.కొండూరు, డిసెంబరు 31 : జనవరి రెండు నుంచి జన్మభూమి - మాఊరు గ్రామసభలు నిర్వహించి ప్రభుత్వం ప్రజలకు ఎంతో మేలు చేయనుందని టీడీపీ జి.కొండూరు మండల కార్యదర్శి కొల్లి నాగేశ్వరరావు అన్నారు. ఆదివారం ఆయన విలేఖర్లతో మాట్లాడుతూ జన్మభూమి పేద ప్రజలకు పండుగ లాంటిదన్నారు. ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో ప్రజల అవసరాలను, అభ్యర్థనలను ప్రభుత్వం గుర్తించిందన్నారు. అలాగే జన్మభూమి గ్రామసభల్లో ప్రజలు పెట్టుకునే అర్జీలకు సత్వర పరిష్కారం లభిస్తుందన్నారు. ఈ సభలను ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలన్నారు.

చెడును విస్మరించాలి

మైలవరం టౌన్, డిసెంబరు 31 : బాల్యంలో విద్యార్థులు చెడును విస్మరించి మంచిని అలవాటు చేసుకోవాలని సౌత్ ఇండియా ట్రస్టు కోస్తాంధ్ర రీజనల్ ఇన్‌చార్జి, జిల్లా ప్రధాన కార్యదర్శి కోయ సుధ అన్నారు. ఆదివారం స్థానిక ఎస్సీ బాలికల హాస్టల్‌లో సౌత్ ఇండియన్ ట్రస్టు ఆధ్వర్యంలో బాల్య జీవితం అనే అంశంపై విద్యార్థినిలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా నూతన సంవత్సర వేడుకలు పురస్కరించుకుని కేక్‌ను కట్‌చేసి విద్యార్థినిలకు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో స్కూల్ హెచ్‌ఎం శైలజ, వార్డెన్ దీవ, ఉపాధ్యాయులు, శ్వేత, లక్ష్మి పాల్గొన్నారు.

దూడల పెంపకంపై శ్రద్ధ తీసుకోవాలి

కొండపల్లి(ఇబ్రహీంపట్నం), డిసెంబరు 31 : పశు పెంపకం దారులు దూడల పెంపకంపై శ్రద్ధ తీసుకుంటే వ్యాధులకు దూరంగా ఉంచవచ్చని పశు సంవర్ధక శాఖ ఏడీఈ హరిహరనాథ్ తెలిపారు. దూడల పెంపకంపై అవగాహన సదస్సు గుంటుపల్లిలో ఆదివారం నిర్వహించారు. ఇంటాస్ కంపెనీ సౌజన్యంతో దూడల పెంపకంలో వాడాల్సిన మందులు వాటి వినియోగాన్ని వివరించారు. ఇంటాస్ ప్రతినిధి శ్రీనివాస్ మాట్లాడుతూ ఇంటాస్ మందులు దూడల పెరుగుదలకు ఉపయోగకరంగా ఉంటాయన్నారు. నులిపురుగుల నివారణకు మందులు వాడాలని, రోగ నిరోధక శక్తి పెరిగేందుకు ఇచ్చే మందులు ఆరోగ్యకరమైన దూడల పెరుగుదలకు దోహదం చేస్తాయన్నారు. కార్యక్రమములో పూర్ణిమ, దినేష్ పాల్గొన్నారు.

దుప్పట్లు పంపిణీ

కొండపల్లి(ఇబ్రహీంపట్నం), డిసెంబరు 31 : ఏపీ జెన్‌కో ఎంఈఏఫ్ సభ్యుల ఆధ్వర్యంలో వంద మంది అనాథలకు దుప్పట్లు ఆదివారం పంపిణీ చేశారు. విజయవాడ సొరంగం ప్రాంతంలో జీవించే అనాథలకు సభ్యులు దుప్పట్లు పంపణీ చేశారు. కార్యక్రమంలో జెన్‌కో ఎంఈఏఫ్ సభ్యులు వీరాస్వామి, మేకల ఇస్సాకు తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలను

ఆదుకోవాలి : బీజేపీ

మైలవరం టౌన్, డిసెంబరు 31: రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబాలకు ప్రభుత్వం ఒక్కొక్కరికి రూ. 10లక్షలు ఎక్స్‌గ్రేషియా ప్రకటించి ఆదుకోవాలని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు రేగళ్ల రఘు నాథరెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం పుల్లూరులోని మృతుల కుటుంబాలను నాయకులు పరామర్శించి, ప్రమాదానికి గల వివరాలు అడిగి తెలుసుకున్నారు. పరామర్శించిన వారిలో పి. వెంకటేశ్వరరావు, వజ్రాల వెంకటరెడ్డి, శేఖర్, నాగరాజు, నరేంద్ర, తదితరులున్నారు.


బాధితులకు బీజేపీ నేతల పరామర్శ


శాంతి కమిటీ సభ్యులతో మాట్లాడుతున్న సీఐ చవాన్

అపరిచితులతో అప్రమత్తం

» సీఐ చవాన్

కొండపల్లి(ఇబ్రహీంపట్నం), డిసెంబరు 31 : గ్రామంలో అపరిచిత వ్యక్తులు సంచరిస్తుంటే తమకు సమాచారం అందించాలని ఇబ్రహీంపట్నం సీఐ డి.చవాన్ కోరారు. రాజమహేంద్రవరంలో మౌజాన్ దారుణ హత్య నేపథ్యంలో ఆదివారం కొండపల్లి ఆర్యవైశ్య కల్యాణ మండపంలో శాంతి కమిటీతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ఎటువంటి వివాదాలకు తావులేకుండా సామరస్య పూర్వకంగా ఉండేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా శాంతి కమిటీ సభ్యులు సూచనలు, సలహాలు అందించాలని కోరారు. కొండపల్లిలో వివిధ ప్రాంతాల నుంచి వలస వచ్చి జీవించే వారి సంఖ్య పెరుగుతుందని, స్థానికంగా పోలీస్ స్టేషన్ ఉంటే బావుంటుందని సూచించారు. గతంలో పోలీస్ అవుట్ పోస్టు పెట్టారని ఆలా కాకుండా శాశ్వతంగా పోలీసులు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో డాక్టర్ గంగా మధుసూదనరావు, అక్కల గాంధీ, కాంగ్రెస్ కొండ గురువయ్య, మహ్మద్ హబీబుల్లా పాల్గొన్నారు.

ఘనంగా హజరత్ జలాజాలే సాహెబ్ పంజా వేడుకలు

కొండపల్లి(ఇబ్రహీంపట్నం), డిసెంబరు 31 : హజరత్ జలాజాలే సాహెబ్ పంజా వేడుకలు ఆదివారం కొండపల్లిలో ఘనంగా నిర్వహించారు. హజరత్ గౌసే అజాం జండా ఊరేగింపు కార్యక్రమం గ్రామ పురవీధుల్లో మేళతాళాల నడుమ ఘనంగా నిర్వహించారు. మతగురువులు హజరత్ సయ్యద్, నాజిరుద్దీన్, ఆస్థాన గురువులు మహమ్మద్ అల్తాఫ్ రజాలు పాల్గొని ప్రత్యేక ఫాతేహాఖాని నిర్వహించారు. కార్యక్రమంలో బాషా తదితరులు పాల్గొన్నారు.

జిల్లా స్థాయిలో ఆక్స్‌ఫర్డ్ విద్యార్థుల ప్రతిభ

మైలవరం టౌన్, డిసెంబరు 31 : జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ఈనెల 30న గన్నవరం జిల్లాపరిషత్ పాఠశాలలో నిర్వహించిన జవహర్‌లాల్ నెహ్రూ జాతీయ వైజ్ఞానిక, గణిత, పర్యావరణ ప్రదర్శన-2017లో మైలవరం ఆక్స్‌ఫర్డ్ విద్యార్థులు మొదటి బహుమతి సాధించి, రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల కరస్పాండెంట్ లక్ష్మి ఆదివారం తెలిపారు. బోరుబావిలో పడిన బేబిని తక్కువ సమయంలో ప్రాణాలతో కాపాడే నమూనా ప్రదర్శనకుగాను పాఠశాలకు చెందిన విద్యార్థినులు స్నేహలత, జ్యోతి, సాయిదుర్గలు బహుమతి సాధించారన్నారు. నెల్లూరులో రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు.

మైలవరంలో న్యూ ఇయర్ జోష్

జి.కొండూరు, డిసెంబరు 31 : న్యూ ఇయర్ ప్రవేశానికి మరి కొద్ది గంటలే ఉండటంతో మైలవరం పట్టణంలో న్యూ ఇయర్ జోష్ కనిపించింది. కొత్త ఏడాదిని కొంగొత్తగా ఆరంభించాలనే కోరికతో జనం ఇళ్ల వదిలి షాపుల దారి పట్టారు. సాధారణంగానే మైలవరంలో ఉన్న బేకరీల్లో కేకులకు మంచి గిరాకీ ఉంటుంది. న్యూ ఇయర్ కావడంతో ఆగిరాకీ కాస్త ఎక్కువయ్యింది. బేకరీలతో పాటు ఇతర షాపుల్లోను పెద్ద ఎత్తున 2018 న్యూ ఇయర్ కేకుల విక్రయాలు సాగాయి. దీంతో కిలో కూల్ కేక్ ధర రూ.500లు పలికింది. మరో పక్క రంగుల వద్ద మహిళలు పెద్ద సంఖ్యలో బారులు తీరారు. పువ్వులు ధరలు పెరిగాయి. మైలవరం పట్టణంకు చుట్టుపక్కల ఉన్న గ్రామాల నుంచి పెద్ద ఎత్తున్న షాపింగ్ నిమిత్తం తరలిరావడంతో విపరీతమైన రద్దీ ఏర్పడింది. ఒక దశలో తప్పుకునేందుకు వీలు లేనంతగా రద్దీ నెలకొనడం విశేషం.

మైలవరం, జి.కొండూరు, రెడ్డిగూడెం, ఇబ్రహీంపట్నం, కొండపల్లి తదితర చోట్ల చర్చిలను విద్యుత్ దీపాలతో అలంకరించారు. పలు చోట్ల అర్ధరాత్రి న్యూ ఇయర్ సంబరాలు జరుపుకునేందుకు యువత సిద్ధ పడ్డారు.


బేకరీలో సందడి


మైలవరం మెయిన్ సెంటర్‌లో రద్దీ

నిబంధనలు పాటించాలి



జి.కొండూరు, డిసెంబరు 31 : నిబంధనలు అతిక్రమించి అధికంగా ప్రయాణికులను ఆటోల్లో ఎక్కిస్తే అలాంటివారిపై కఠిన చర్యలు తీసుకుంటామని మైలవరం సీఐ రామచంద్రరావు డ్రైవర్లను హెచ్చరించారు. ఆదివారం డ్రైవర్లతో సమావేశం నిర్వహించారు.

అర్హులందరికీ సంక్షేమ ఫలాలు

మైలవరం టౌన్, డిసెంబరు 31 : ఈ అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం అని ఇన్‌చార్జి ఎంపీడీవో నాంచారరావు అన్నారు. ఈ నెల రెండు నుంచి 11వరకు మండలంలో జన్మభూమి గ్రామసభలు నిర్వహించనున్నట్లు ఆయన ఆదివారం తెలిపారు. రెండున చంద్రాల పీఏసీఎస్ కార్యాలయం వద్ద, 3న గణపవరం ఎంపీపీ పాఠశాల, 4న చంద్ర గూడెం ఆర్‌సీఎం పాఠశాల, 5న వెల్వడం పంచాయతీ కార్యాలయం, 6న పొందుగల ఎంపీపీ పాఠశాల, 7న పుల్లూరు జడ్పీ ఉన్నత పాఠశాల, 8న తోలుకోడు పంచాయతీ కార్యాలయం, 9న మొర్సుమిల్లి పీఏసీఎస్ కార్యాలయం, 10న కీర్తిరాయనగూడెం పంచాయతీ కార్యాలయం, 11న మైలవరం ఎంపీడీవో కార్యాలయాల వద్ద సభలు జరుగుతాయని పేర్కొన్నారు.

రెడ్డిగూడెం మండలంలో..

రెడ్డిగూడెం : ఈ నెల రెండు నుంచి మండలంలో జన్మభూమి, మాఊరు గ్రామసభలు నిర్వహించనున్నట్లు రామకృష్ణ నాయక్ తెలిపారు. రెండున నాగులూరు జడ్పీహైస్కూల్, పాతనాగులూరు పంచాయతీ కార్యాలయం, 3న రుద్రవరం ఎంపీయూపీ పాఠశాల, నరుకుళ్లపాడు జడ్పీటీసీ పాఠశాల, 4న రంగాపురం గురుకుల పాఠశాలలో, 5న కుదప పీహెచ్‌సీ సబ్ సెంటర్‌లో, 6న కూనపరాజుపర్వ జడ్పీహైస్కూల్‌లో, 8న ముచ్చనపల్లి పంచాయతీ కార్యాలయంలో, 9న మద్దులపర్వ పంచాయతీ నందు, 10న అన్నేరావుపేట పంచాయతీ కార్యాలయం వద్ద, 11న రెడ్డిగూడెం మండల పరిషత్ కార్యాలయం నందు గ్రామసభలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

జి.కొండూరు, డిసెంబరు 31 : తెలుగు యువత జిల్లా కార్యనిర్వహక కార్యదర్శి వెల్లటూరుకు చెందిన కుందేటి శ్రీనివాసరావు తయారు చేయించిన 2018 న్యూ ఇయర్ క్యాలెండర్‌ను రాష్ట్ర జలవనరులశాఖ కార్యాలయంలో ఆదివారం మంత్రి ఉమా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కుందేటి శ్రీనివాసరావు, ఉయ్యూరు వెంకట నరసింహారావు, ఆర్.శివయ్య, చింతపల్లి సుధాకర్, యలమంచిలి శ్రీనివాసరావు, చింతపల్లి బాబురావు, సర్నాల లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ వెంకటేశ్వర హైస్కూల్లో ...

స్థానిక శ్రీ వెంకటేశ్వర హైస్కూల్లో న్యూ ఇయర్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈసందర్భంగా పాఠశాల యాజమాన్యం తయారు చేయించిన న్యూ ఇయర్ 2018 క్యాలెండర్‌ను ప్రజా ప్రతినిధులు ఆవిష్కరించారు. విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వేములకొండ తిరుపతిరావు, ఉయ్యూరు నరసింహారావు, వేములకొండ రాంబాబు, సర్పంచ్ పజ్జూర అంజన, పాఠశాల డైరెక్టర్ గరిమెళ్ల సుబ్బారావు, ప్రిన్సిపాల్ జి.రేణుక తదితరులు పాల్గొన్నారు.

రింగ్ సెంటర్‌లో..

కొండపల్లి(ఇబ్రహీంపట్నం) : వైసీపీ నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆపార్టీ నియోజకవర్గ సమన్వయకర్త జోగి రమేష్ ఆదివారం రింగ్ సెంటర్‌లో ఆవిష్కరించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ బొమ్మసాని చలపతిరావు, గ్రామ కన్వీనర్ లంకే అంకమోహనరావు, నాగిరెడ్డి, మధు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా న్యూ ఇయర్ వేడుకలు

గొల్లపూడి, డిసెంబరు 31 : స్థానిక ఇండియన్ స్ప్రింగ్స్ స్కూల్‌లో ఆదివారం ఘనంగా నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. నర్సరీ నుంచి ఐదవ తరగతి విద్యార్థులకు ఫ్యాషన్ షో నిర్వహించారు. ప్రాంగణంలో నిర్వహించిన ముగ్గుల పోటీలు ఆకట్టుకున్నాయి. ఈ పోటీల్లో వందమంది విద్యార్థులు పాల్గొన్నారు. విజేతలకు బహుమతులు అందజేశారు. జనవరి 10న స్కూలులో ముగ్గుల పోటీలు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో స్కూలు సెక్రటరీ కొమ్మారెడ్డి చైతన్య, ఇన్‌చార్జ్‌లు వాణి, పద్మజ, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

అన్నమ్మ పాఠశాలలో..

కొండపల్లి(ఇబ్రహీంపట్నం) : అన్నమ్మ పాఠశాలలో ఆదివారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. దివ్యాంగులు మధ్య కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ దాసరి వసంతకుమారి తదితరులు పాల్గొన్నారు.





వివరాలు వెల్లడిస్తున్న నిర్వాహకులు

నేటి నుంచి.. పుస్తక సంరంభం

- విజయవాడ స్వరాజ్య మైదాన్‌లో నవ్యాంధ్ర పుస్తక సంబరాలు
- హాజరుకానున్న ఉపరాష్ట్రపతి, ముఖ్యమంత్రి
- 50లక్షల మంది పుస్తక ప్రియులు వస్తారని అంచనా

విజయవాడ, డిసెంబరు 31, (ఆంధ్రజ్యోతి): పుస్తక ప్రియుల సంబరాల ఆరంభ ఘడియలు వచ్చేశాయి. విజయవాడలోని స్వరాజ్య మైదాన్‌లో నవ్యాంధ్ర పుస్తక సంబరాలు సోమవారం ప్రారంభం కానున్నాయి. ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ సంబరాలను ప్రారంభిస్తారు. మొత్తం 300 స్టాల్స్‌ను ఏర్పాటు చేశారు. వాటిలో పదింటిని పిల్లలకు కేటాయించారు. ఎన్టీఆర్ ట్రస్ట్, విజయవాడ బుక్ ఫెస్టివల్ సొసైటీ (వీబీఎఫ్‌ఎస్) ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ సంబరాలకు సుమారు 50లక్షల మంది పుస్తక ప్రియులు హాజరవుతారని అంచనా. 11వ తేదీ వరకు ఈ ప్రదర్శన ఉంటుంది. 2017 జనవరి నుంచి నవ్యాంధ్ర పుస్తక సంబరాల పేరిటన పుస్తక ప్రదర్శన నిర్వహిస్తున్నారు. ఒక్క విజయవాడలోనే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా ఈ సంబరాలు నిర్వహించాలని ఎన్టీఆర్ ట్రస్ట్, వీబీఎఫ్‌ఎస్ భావించాయి. 2017లో రాష్ట్రంలో ఏడు చోట్ల ఈ పుస్తక ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. ఈ ఏడాది మొత్తం 13చోట్ల ఈ సంబరాలు నిర్వహించాలని భావిస్తున్నామని నిర్వహణ కమిటీ సమన్వయకర్త విజయ్‌కుమార్, ఎన్టీఆర్ ట్రస్ట్ సీఈవో విష్ణువర్ధన్ ఆదివారం విలేకరులకు చెప్పారు. మున్సిపాలిటీల్లోనూ చిన్నచిన్న పుస్తక ప్రదర్శనలు నిర్వహిస్తామన్నారు. సాహితీ కార్యక్రమాల వివరాలు..

● 2న తెలుగు భాష వికాసంపై..

తెలుగుభాష వికాసంపై రెండో తేదీన జరిగే సదస్సులో ఎమ్మెల్సీ డొక్కా మాణిక్యవరప్రసాద్ కీలకోపన్యాసం చేస్తారు. గౌరవ అతిథిగా సామల రమేష్‌బాబు హాజరవుతారు. తెలుగు భాష వికాసానికి మీడియా, జర్నలిజం చేయూత, తెలుగు భాష వికాసంలో సాహిత్యం పాత్ర, గ్రంథాలయ పునరుద్ధరణ - ఆవశ్యకత, తెలుగుభాష - శాసన సాహిత్యం, పొరుగు తెలుగు, పాఠ్యాంశాల్లో తెలుగు, తెలుగు భాషా వికాసంలో పుస్తక ప్రచురణ పాత్ర అనే అంశాలపై చర్చ ఉంటుంది.

● 3న సాహితీ సృజనలో స్త్రీలు

సాహితీ సృజనలో స్త్రీలు అనే అంశంపై ప్రముఖ రచయిత్రి ఓల్గా కీలకోపన్యాసం చేస్తారు. దీనికి గౌరవ అతిథిగా పి.సత్యవతి హాజరవుతారు. ఉద్యమ సాహిత్యం - స్త్రీలు, అస్తిత్వవాద సాహిత్య సృజనలో స్త్రీలు, కవిత్వ రచనలో స్త్రీలు, నవలారచన - స్త్రీలు అనే అంశాలపై చర్చాగోష్టి సాగుతుంది.

● 4న పుస్తక ప్రియుల పాదయాత్ర

నాలుగో తేదీన ప్రెస్‌క్లబ్ నుంచి పుస్తక మహోత్సవ ప్రాంగణం వరకు పుస్తక ప్రియుల పాదయాత్ర జరుగుతుంది. ఈ పాదయాత్రకు ప్రముఖ పాత్రికేయులు ఎస్.వెంకటనారాయణ ముఖ్యఅతిథిగా హాజరవుతారు. సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి భూమా అఖిలప్రియ పాదయాత్రను ప్రారంభిస్తారు. ఆంధ్రజ్యోతి సంపాదకులు కె.శ్రీనివాస్ పాదయాత్రకు నేతృత్వం వహిస్తారు.

● 5న తెలుగు కథ

తెలుగు కథ అంశంపై మధురాంతకం నరేంద్ర కీలకోపన్యాసం ఉంటుంది. గౌరవఅతిథిగా కొలకలూరి ఇనాక్ హాజరవుతారు. తెలుగుకథ - మారుతున్న స్వరం, కథానిర్మాణంలో నూతన ధోరణులు, ప్రయోగాలు, సామాజికాంశాల ప్రతిఫలనం తెలుగు కథ, కథాసంకలనాలు - తీరుతెన్నులు, గ్రామీణ నేపథ్యం - కథ అంశాలపై చర్చ సాగుతుంది.

● 6న నవ్వుల పందిరి

తెలుగు సాహిత్యంలో హాస్యం అనే అంశంపై పన్నాల సుబ్రహ్మణ్యభట్టు కీలకోపన్యాసం చేస్తారు. గౌరవ అతిథిగా శ్రీరమణ హాజరవుతారు. పానుగంటికి ముందే, నెమ్మది, దూకుడు, ఓ తమాషా జంట, మౌనం కూడా ముప్పే, ముట్టుకుంటే మట్టే, పేపెంట్ ఓ బ్రహ్మపదార్థం, కాదేదీ పచ్చడి కనర్హం, కొనకరాని కొయ్య, స్త్రీవాది భర్త - పురుషవాది భార్య, సర్వే మంత్రం.. ప్రసంగాలు

● 7న నవల - విమర్శ

నేటి నవల - విమర్శ, తీరుతెన్నులు అనే అంశంపై తెలకపల్లి రవి కీలకోపన్యాసం ఉంటుంది. కడియాల రామమోహన్‌రాయ్ గౌరవ అతిథిగా హాజరవుతారు. నవలారచనకు మూలాధారం, చరిత్ర - నవల, కొరవడుతున్న సాహిత్య విమర్శ - కారణాలు, సాహిత్య విమర్శ - దృక్పథాలు, ప్రాచీన సాహిత్య అధ్యయనం - నూతన దృక్పథంపై ప్రసంగాలు ఉంటాయి.

● 8న తెలుగు సాహిత్యంలో యువ స్వరాలు

తెలుగు సాహిత్యంలో యువస్వరాలు అనే అంశంపై అరిపిరాల సత్యప్రసాద్ నిర్వహణలో చర్చాగోష్టి ఉంటుంది. 'నేను - నా సృజన' అనే అంశంపై యువసాహితీ పురస్కార గ్రహీతలు వేంపల్లె గంగాధర్, వేంపల్లె షరీఫ్, చైతన్య పింగళి, పసునూరి రవీందర్, అప్పిరెడ్డి హరనాథరెడ్డి, మంత్రి కృష్ణమోహన్, మెర్సీ మార్గరెట్, అపర్ణ తోట, మానస ఎండ్లూరి, పాయల మురళీకృష్ణ ప్రసంగిస్తారు.

● 9న కవిత్వం

తెలుగు కవిత్వంపై డాక్టర్ పాపినేని శివశంకర్ కీలకోపన్యాసం చేస్తారు. గౌరవఅతిథిగా దేవీప్రియ హాజరవుతారు. మారుతున్న శిల్పం, కవిత్వంలో సామాజికాంశాలు, కవిత్వంలో మానవ సంబంధాలు, మట్టివాసనలు అనే అంశాలపై ప్రసంగాలు. అనంతరం కె.శివారెడ్డి అధ్యక్షతన జరిగే కవి సమ్మేళనంలో ఎండ్లూరి సుధాకర్, కొప్పర్తి, కొండేపూడి నిర్మల, మందరపు హైమవతి, బీవీవీ ప్రసాద్, నామాడి శ్రీధర్, ప్రసాదమూర్తి, పాటిబండ్ల రజని, సిరికి స్వామినాయుడు, అనిల్ డాని, బాలసుధాకరమౌళి, నరేష్, కట్టా సిద్ధార్థ, నన్నపనేని రవి, ర్యాలి శ్రీనివాస్, ఈతకోట సుబ్బారావు, పెరుగు రామకృష్ణ, పరవస్తు సత్యనారాయణ పాల్గొంటారు.

● 10న తెలుగువారికే ప్రత్యేకం

తెలుగు వారికే ప్రత్యేకమైన ప్రక్రియలు అనే అంశంపై డాక్టర్ గుమ్మా సాంబశివరావు కీలకోపన్యాసం చేస్తారు. గుమ్మడి గోపాలకృష్ణ గౌరవ అతిథిగా హాజరవుతారు. అనంతరం పద్యనాటకం, అవధానం, వేమన పద్యాలు, అన్నమయ్య పదాలు, శ్రీనాథ చాటువులు, జావళీలు, ఆహారం - సంస్కృతి అనే అంశాలపై చర్చాగోష్టి ఉంటుంది. ఇవి కాకుండా ప్రతి రోజూ సీవీ సాహిత్య వేదికపై అనేక అంశాలపై సదస్సులు, పుస్తకావిష్కరణలు, పుస్తక పరిచయ సభలు ఉంటాయి. ప్రతిభ వేదికపై విద్యార్థులకు పలు అంశాల్లో పోటీలు నిర్వహిస్తారు. రోజూ సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయి.

దుర్గగుడిలో 1,100 కిలోల వెండి
వేలానికి రంగం సిద్ధం

విజయవాడ, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): దుర్గగుడిలో వెండి అమ్మకానికి రంగం సిద్ధమైంది. అమ్మవారికి భక్తులు సమర్పించిన వెండి, బంగారు ఆభరణాలను నగదుగా మార్చేందుకు వేలం నిర్వహించాల్సిందిగా ఇటీవల దేవాదాయశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఆలయాల కార్యనిర్వహణ అధికారులు వారి పరిధిలో వేలం నిర్వహణకు చర్యలు తీసుకోవాల్సిందిగా కూడా ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఈమేరకు శనివారం జరిగిన దుర్గామల్లేశ్వరస్వామి దేవస్థానం ట్రస్ట్‌బోర్డు సమావేశంలో గతంలో కరిగించి బ్యాంకు లాకర్లలో భద్రపరచిన వెండి కడ్డీలను వేలం వేయడానికి ఆమోదం తెలిపారు. సేకరించిన సమాచారం మేరకు ఇప్పుడు దేవస్థానం 1100 కిలోల వెండి కడ్డీలను ఆయా బ్యాంకుల లాకర్లలో ఉంచారు. వాస్తవంగా దేవస్థానంలో వివిధ వెండి వస్తువులన్నీ కలిపి రెండువేల కిలోల వరకు ఉన్నట్టు అంచనా. దీనిలో బ్యాంకు లాకర్లలో ఉంచిన వెండికడ్డీలను వేలం వేయనున్నారు. ఇపుడున్న వెండి ధర మేరకు 1100కిలోల వెండి కడ్డీలను విక్రయిస్తే సుమారు మూడు కోట్ల ఆదాయం వచ్చే అవకాశం ఉన్నట్లుగా సమాచారం. అయితే ట్రస్ట్ బోర్డు సమావేశంలో పెట్టిన అజెండాలో మాత్రం వెండి ఎంత ఉందన్న వివరాలు లేవు. దేవాదాయశాఖ ఆదేశాల మేరకు వెండిని విక్రయించడానికి అనుమతి కోరుతూ అజెండా అంశంగా పెట్టారు. ఇక అమ్మవారి వద్ద ప్రస్తుతం కానుకల రూపంలో వచ్చిన పది కిలోల బంగారాన్ని కూడా బాండ్లలోకి మార్చేందుకు అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. నాలుగు సంవత్సరాల క్రితం దేవస్థానం వద్ద 50 కిలోల బంగారం ఉండగా, 72 కిలోల బంగారాన్ని మింట్‌లో ఉంచారు. అలాగే 1486 కిలోల వెండి దేవస్థానం వద్ద ఉండగా, 72 కిలోల వెండిని మింట్‌లో ఉంచారు. అప్పట్నుంచి కానుక రూపేణా వచ్చిన వెండి, బంగారాన్ని ఇపుడు నగదుగా మార్చుకునే ప్రయత్నం జరుగుతున్నది. హంసలదీవిలో దేవస్థానం దత్తత ఆలయంగా ఉన్న రుక్మిణీ సత్యభామా సమేత వేణుగోపాల స్వామివారి ఆలయాన్ని శృంగేరి పీఠానికి దత్తత ఇవ్వడానికి పెట్టిన అజెండాను ట్రస్ట్ బోర్డు ఆమోదించలేదు. యధాతధంగా దేవస్థాన ఆధ్వర్యంలోనే ఆలయ నిర్వహణను కొనసాగించాలని తీర్మానించారు.కాగా ప్రత్యేక శనైశ్చర స్వామి ఆలయంను దాత సహాయంతో పునర్నిర్మించేందుకు కూడా ఆమోదించారు.

ఉప రాష్ట్రపతిని కలిసిన పాలకమండలి, ఈవో



ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడును మర్యాదపూర్వకంగా కలిసిన దుర్గగుడిపాలక మండలి, ఈవో

ఇంద్రకీలాద్రి (వన్‌టౌన్) డిసెంబరు 31 : భారత ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు జిల్లాకు విచ్చేసిన సందర్భంగా ఆదివారం దుర్గామల్లేశ్వరస్వామి వార్ల దేవస్థానం పాలకమండలి ఛైర్మన్ గౌరంగబాబు, ఈవో సూర్యకుమారి, మంత్రి కామినేని శ్రీనివాస్‌లు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా దేశ రాజధానిలో దుర్గామల్లేశ్వరస్వామి వార్ల దేవస్థానానికి స్థలం కేటాయింపునకు చొరవచూపాలని సూచించారు. అనంతరం దుర్గగుడిలో అభివృద్ధి కార్యక్రమాలను ఉపరాష్ట్రపతికి వివరించారు. తొలుత వెంకయ్యకు అమ్మవారి లడ్డూ ప్రసాదం, శేషవస్త్రం బహూకరించారు. ఉపరాష్ట్రపతిని కలిసిన వారిలో పాలకమండలి సభ్యులు మోహన్, బి.ధర్మారావు, ఎల్.దుర్గప్రసాద్, కె.సూర్యలత కుమారి, తదితరులు ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

వన్‌టౌన్, డిసెంబరు 31 : బందరు లాకులు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో యువ కుడు మృతి చెందగా, మరొక యువ కుడుకి తీవ్రగాయాలు అయ్యాయి. పోలీసులు సమాచారం మేరకు.. కేదారేశ్వ రపేట ఐదవ లైన్ శాంతి నగర్‌లో నివా సం ఉంటున్న చాగంటిపాటి సాంబశి వరావు కుమారుడు జగదీష్ సాయి (19) బీకాం రెండవ ఏడాది చదువుతున్నాడు. జగదీష్ సాయి పుట్టినరోజు సందర్భంగా శనివారం స్నేహితుల సమక్షంలో వేడుకలు జరుపు కున్నాడు. అనంతరం రాత్రి 1.00 గంటకు సాయి అతని స్నేహితులు పి.నాగ బాబు, వెంక టేష్, మరోముగ్గురు మూడు మోటార్ సైకిళ్లపై బస్‌స్టేషన్‌కు బయలు దేరారు. బందరు లాకులు వద్ద సాయి అదుపు తప్పి రిక్షాను ఢీ కొన్నాడు. ఈ సంఘటనలో సాయి, వెంకటేష్‌కు తీవ్రగా యాలు అయ్యాయి.ఆసుపత్రికి తరలించగా సాయి మృతి చెందినట్లు నిర్ధారిం చారు. వెంకటేష్ ఆరోగ్యం విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. స్నేహితుడు నాగబాబు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

బస్సు ఢీకొని..

చిట్టినగర్, డిసెంబరు 31: కొత్తపేట పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందగా, మరొ కరు గాయపడ్డారు. పోలీసుల కథనం ప్రకారం కేదారేశ్వరపేటకు చెందిన సయ్యద్ షరీఫ్ (35), ఎస్.కె. ఖాజాలు ఆదివారం రాత్రి పాముల కాలువ ప్రాంతంలో వెల్డింగ్ పనులు ముగించుకొని చిట్టినగర్‌కు బైక్‌పై వస్తున్నారు. బ్రిడ్జిపై వెనుక నుంచి ఓ బస్సును క్రాస్ చేసి ఎదురుగా వస్తున్న బస్సును ఢీకొట్టారు. వెనుక కూర్చున్న సయ్యద్ షరీఫ్ కిందపడి అక్కడికక్కడే మృతి చెందగా బైక్ నడుపుతున్న ఖాజాకు తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న కొత్తపేట పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని మృతుడి వివరాలు సేకరించి పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

తండ్రి మందలించాడని..

చిట్టినగర్, డిసెంబరు 31: తండ్రి మందలించాడని ఓ యువకు డు ఇంట్లో వంట గదిలో చీరతో ఫ్యాన్‌కు ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ సంఘటన కొత్తపేట పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం జరిగింది. పోలీసుల కథనం ప్రకారం జక్కంపూడి హౌసింగ్ కాలనీ బ్లాక్ నంబర్ 215లో నివసిస్తున్న దేవరకొండ శివకు ముగ్గురు కుమారులు మొదటి కుమారుడు వెంకటేష్ పదో తరగతి చదువుతున్నాడు. స్కూల్‌కు సరిగ్గా వెళ్లకుండా తిరగటంతో మందలించాడు. దీంతో మనస్తాపా నికి గురైన వెంకటేష్ (18) ఆది వారం ఇంట్లో ఎవరూ లేని సమ యంలో ఫ్యాన్‌కు చీరతో ఉరేసుకొని ఆత్మహ త్యకు పాల్పడ్డాడు.

సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు వివరాలు సేకరించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు.



యువతుల ఆనంద హేల

అంబరాన్నంటిన సంబరాలు

- కిక్కిరిసిన రహదారులు
- యువత కేరింతలు

విజయవాడ, డిసెంబర్ 31 (ఆంధ్రజ్యోతి) : కుర్ర కారు దూసుకు పోయింది.పెద్దలు పిల్లలయ్యారు. నిద్రపోవాల్సిన నగరం జాగారం చేసింది. నూతన సంవత్సర సంబరాలు నగరంలో అంబరాన్నంటాయి. రాత్రి 7 గంటల నుంచే యువతీ, యువకులు రహదారులపై ఈలలతో రభస ప్రారంభించారు. వివిధ హోటళ్ళ, ఈవెంట్లలో కొంతమంది ఎంజాయ్ చేస్తే, రెస్టారెంట్లు, బంధువులు, స్నేహితుల ఇళ్లల్లో మరికొంత మంది ఎంజాయ్ చేశారు. ప్రతిరోజూ రాత్రి 12 దాటితే ఖాళీగా కనిపించే రహదారులు 7 గంటల నుంచి ఒంటి గంట వరకు కిక్కిరిసిపోయాయి. బందరు రోడ్డు, బిఆర్‌టిఎస్ రోడ్డు, ఏలూరు రోడ్డులతో పాటు మిగిలిన చిన్న చిన్న రహదా రులు తిరునాళ్లను తలపించాయి. అన్ని రహదారులను కార్లు, బైక్‌లపై యువత సందడి చేస్తూ కనిపించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు మున్సిపల్ గెస్ట్ హౌస్‌లో కేక్ కట్ చేయగా నగర పోలీసు కమిషనర్ గౌతమ్ సవాంగ్ బందరు రోడ్డులోని వ్యాస్ కాంప్లెక్స్ వద్ద కేక్ కట్ చేశారు. పోలీసు కుటుంబ సభ్యులు నగర ప్రజలతో కలిసి నూతన సంవత్సర సంబరాలు జరుపుకున్నారు. పోలీసులు ఎన్ని ఆంక్షలు విధించినప్పటికి యువత వాటిని ఖాతరు చేయలేదు.



ఈలల మోతతో యువత సంబరాలు

చికిత్స పొందుతూ మహిళ మృతి

- ఐదుకు చేరిన రోడ్డు ప్రమాద మృతుల సంఖ్య
- బాధిత కుటుంబానికి పలువురి నేతల పరామర్శ



రూతమ్మ(ఫైల్)

జి.కొండూరు, డిసెంబరు 31: మైలవరంలో ఆటో - కారు ఢీ కొని తీవ్రంగా గాయపడి విజయవాడ ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్న మందా రూతమ్మ (47) శనివారం అర్ధరాత్రి మృతి చెందింది. ఈమె మృతితో ఈ ప్రమాదంలో మృతుల సంఖ్య ఐదుకు చేరింది. జి.కొండూరు మండలం కందుల పాడు శివారు చేగిరెడ్డిపాడుకు చెందిన ఈమె రాజేశ్వరికి తల్లి. రూతమ్మ మృతితో ఈ ప్రమాదంలో ఒకే కుటుంబంలో మొత్తం ఐదుగురు మృతి చెందినట్లయింది. పోస్టుమార్టం అనంతరం రూతమ్మ మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు పోలీసులు అప్పగించారు. రోడ్డు ప్రమాద మృతుల కుటుంబాలను మంత్రి దేవినేని ఉమా పరామర్శించారు. ఆయనతో పాటు పలువురు టీడీపీ నేతలు పరామర్శించారు.

● చేగిరెడ్డిపాడులో రూతుమ్మ మృతదేహన్ని వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జోగి రమేష్, ఎంపీపీ వేములకొండ తిరుపతిరావు, మండల కన్వీనర్ మందా జక్రధరరావులు ఆదివారం సందర్శించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.



ల్యాప్‌టాప్ వైఫై హాట్‌స్పాట్‌గా..

కమ్యూనికేషన్ రంగంలో ఇంటర్‌నెట్ లేకుండా ఉండలేని పరిస్థితి. నెట్ ఒక నిత్యావసర వస్తువుగా మారిపోయింది. స్మార్ట్ ఫోన్ నుంచి ల్యాప్‌టాప్‌ల వరకు వైర్‌లెస్ ఇంటర్‌నెట్ కనెక్టివిటీ ఆధారంగా పనిచేస్తున్నాయి. ఇక ఇంటిల్లిపాదినీ నెట్‌లో కనెక్ట్ చేసి ఉంచడంలో వైఫై కనెక్షన్స్ కీలక పాత్ర పోషిస్తున్నాయి. ఇలాంటి సందర్భాల్లో చాలా పర్యాయాలు అంతరాయాలు వస్తుంటాయి. రౌటర్ వర్క్ అవనపుడు, మొబైల్ కనెక్టివిటీలో ఇబ్బందులు వస్తాయి. ఇలా వచ్చినపుడు మీ ల్యాప్‌టాప్‌నే వైఫై హాట్‌స్పాట్‌గా మార్చి ఇంటిల్లిపాదికీ నెట్‌ను షేర్ చేయండి. ఎలాగంటే ల్యాపీల్లో ఇన్‌బిల్ట్‌గా వైఫై చిప్‌లను పొందుపరుస్తున్నారు. దీని ద్వారా నెట్ కనక్షన్‌ను ఇతర డివైజ్‌లకు బ్రాడ్‌కాస్ట్ చేసుకునే వీలుంటుంది. మీ ల్యాపీ విండోస్10 యానివర్సరీ మీద రన్ అవుతున్నట్లయితే ఈ హాట్ స్పాట్ షేరింగ్ మరింత ఈజీ.

ఎలా అంటే..

ల్యాపీ సెట్టింగ్స్‌లోకి వెళ్లి నెట్ వర్క్ అండ్ ఇంటర్‌నెట్ సెట్టింగ్‌ను సెలక్ట్ చేయాలి. తరువాత మెయిన్ స్క్రీన్‌పై లెఫ్ట్ నేవిగేషన్ మెనూలో కనిపించే మొబైల్ హాట్‌స్పాట్ ఆప్షన్‌ను సెలక్ట్ చేసుకోవాలి. మీ కనెక్షన్‌ను ఇతర డివైజ్‌లో పొందలాంటే హాట్‌స్పాట్ కనెక్షన్ పాస్‌వర్డును టైప్ చేయాలి. సిస్టమ్ జనరేట్ చేసే పాస్‌వర్డ్ గుర్తుండకపోవచ్చు కనుక మీరు స్వంతగా గుర్తుండే పాస్‌వర్డును ఎంచుకోండి. అంతే మీ ల్యాపీ ఇతర డివైజ్‌లకు హాట్‌స్పాట్‌గా పనిచేస్తుంది.

- మొగల్రాజపురం




బీసెంట్ రోడ్డులో రద్దీ

మార్కెట్‌కు.. న్యూ ఇయర్ జోష్!

నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ఆదివారం నగర మార్కెట్ కళకళలాడింది. ఏడాది పొడవునా సంతోషమయ జీవితాన్ని కొనసాగించాలన్న ఆ కాంక్షతో.. న్యూ ఇయర్ ఆగమనాన్ని ఘనంగా జరుపుకోవటానికి నగర ప్రజలు ఖర్చుకు వెనుకాడలేదు. ఆదివారం ఉదయం నుంచి రాత్రి వరకు పర్వదినాలలో మాదిరి బీసెంట్ రోడ్డు కిక్కిరిసిపోయింది. లెనిన్ సెంటర్, ఎంజీ రోడ్డులోని వస్త్ర దుకాణాల్లో పెద్దఎత్తున కొనుగోళ్లు జరిగాయి. ఎంజీ రోడ్డు విద్యుత్ కాంతుల్లో మెరిసిపోయింది. నగరంలో బేకరీలు, దుకాణాల ఎదుట టెంట్లను ఏర్పాటు చేసి, స్వీట్స్, కేకులు, పండ్ల విక్రయాలు చేపట్టారు. ప్రత్యేకగా బొకే కౌంటర్లను కూడా ఏర్పాటు చేసి బొకేలను విక్రయించారు.

- ఆంధ్రజ్యోతి, విజయవాడ


లెనిన్ సెంటర్‌లో వస్త్ర దుకాణాల వద్ద..


ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఫ్లవర్ బొకే కౌంటర్లు



స్వీట్లు కొనుగోలు చేస్తున్న ప్రజలు


రంగుల విక్రయాలు

గ్రీటింగ్ పోయి.. ఫోనూ వచ్చే..

కొత్తసంవత్సరం వస్తుందంటే రెండు వారాల ముందునుంచే గ్రీటింగ్ కార్డుల కోసం పరుగులు.. వాటిని కొని తెచ్చుకోవడం, పోస్టు చేయడం అబ్బో.. ఎంత పనో. స్నేహితులు, బంధువుల నుంచి వచ్చిన గ్రీటింగ్ కార్డులను అపురూపంగా చూసుకోవడం.. భద్రంగా దాచుకోవడం.. ఇవన్నీ ఒకనాటి మధుర జ్ఞాపకాలు. ఇప్పుడు కాలం మారింది టెక్నాలజీ పెరిగింది. గ్రీటింగ్ కార్డులను పక్కకు నెట్టి క్షణాల్లో అందమైన డిజైన్లతో, అబ్బురపరిచే వీడియోలతో శుభాకాంక్షలు.. తెలుపుకునే సౌకర్యం అరిచేతిలోకి వచ్చేసింది. ఫేస్‌బుక్, వాట్సాప్, ఇన్‌స్ట్రాగ్రామ్.. అన్నీ మన చేతిలోనే. పుట్టినరోజైనా, పెళ్లిరోజైనా, కొత్త సంవత్సరమైనా, పండుగలైనా శుభాకాంక్షలు చెప్పడం ఎంత తేలికయిందో. డబ్బుతో పాటు సమయం కూడా ఆదా అవుతోంది.


- సత్యనారాయణపురం








వజ్రా గ్రౌండ్స్‌లో..




హోటల్ ఇంద్ర ప్రస్థలో..

హ్యాప్పీ.. హ్యాప్పీ..

- ‘కొత్త’ వత్సరానికి సంబరంగా స్వాగతం..
- నగరంలో వేడుకల హోరు




భవానీ ఐలాండ్‌లో జరిగిన వేడుకల్లో సతీసమేతంగా సీఎం చంద్రబాబు, ఇతర అధికారులు


భవానీ ఐలాండ్‌లో ప్రదర్శించిన లేజర్ షో


భవానీ ఐలాండ్‌లో జరిగిన వేడుకల్లో సందడి

ఆంధ్రజ్యోతి, విజయవాడ : ఆనందం అంబరాన్నంటింది. యువత కేరింతల్లో.. బాణసంచా వెలుగుల్లో ఆదివారం అర్ధరాత్రి నగరం 2017కు వీడ్కోలు పలికింది. కొత్త వత్సరానికి సంబరంగా స్వాగతం పలికింది. కనీవినీ ఎరుగని రీతిలో బెజవాడలో న్యూ ఇయర్ సెలబ్రేషన్స్ జరిగాయి. నూతన సంవత్సరం సందర్భంగా ఈవెంట్ ఆర్గనైజర్స్ ఏర్పాటు చేసిన ఈవెంట్స్ విజయవంతమయ్యాయి. నిర్వాహకులు ఊహించని దాని కంటే ప్రజలు పెద్ద ఎత్తున వేడుకకు తరలి వచ్చారు. నగరంలో నిర్వహించిన న్యూ ఇయర్ పార్టీలన్నీ సందర్శకులతో కిటకిటలాడిపోయాయి. విజయవాడలో హోటల్ ఇంద్రప్రస్థలో రివేరా ఈవెంట్స్ నేతృత్వంలో నిర్వహించిన నూతన సంవత్సర వేడుకలు అదిరిపోయాయి. మాతృదేవోభవ సీరియల్ కథానాయిక మౌనిక ఈ కార్యక్రమానికి యాంకర్‌గా వ్యవహరించి సెంటరాఫ్ అట్రాక్షన్‌గా నిలిచారు. డీజే మ్యూజిక్‌తో ముందుగా ఆహూతులతో డ్యాన్సులు వేయించారు. ఉత్తరాది నుంచి వచ్చిన డ్యాన్సర్లు హిందీ పాటలకు డ్యాన్సులు చేశారు. తెలుగుపాటలతో మ్యూజికల్ నైట్ నిర్వహించారు. లోకల్ టాలెంట్ పేరుతో ఆహూతులలో డ్యాన్స్ వచ్చిన వాళ్ళు ఉంటే వారితో కూడా డ్యాన్సులు చేయించారు. జూలకటక కామెడీ బృందంతో స్కిట్‌లు వేయించారు. కామెడీ స్కిట్‌లకు ఆహూతులు కడుపుబ్బా నవ్వుకున్నారు. మధ్యమధ్యలో జూలకటక టీమ్ వెరైటీ డ్యాన్సులు చేసి వినోదాన్ని పంచింది. వచ్చిన వారికి పోటీలు నిర్వహించింది.


ఫన్‌టైమ్స్ క్లబ్‌లో జరిగిన వేడుకల్లో మేయర్

పిల్లలను, వారి తల్లులను స్టేజీ మీదకు పిలిచి డ్యాన్సులు చేయించారు. హోటల్ ఫార్చ్యూన్‌మురళీలో నిర్వహించిన నూతన సంవత్సర వేడుకలు అంబరాన్నంటాయి. ఈవెంట్స్ నిర్వాహకులు సింగిల్స్, కపుల్స్, ఫ్యామిలీ ప్యాక్‌లను ప్రవేశపెట్టడంతో ఆయా వర్గాలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నాయి. ఆయా కేటగిరీల నుంచి వచ్చిన వారిలో కపుల్స్‌ను వేదికమీదకు పిలిచి డ్యాన్సులు చేయించారు. పిల్లలతో డ్యాన్సులు చేయించారు. పటమట ఫన్‌టైమ్స్ క్లబ్‌లో సంప్రదాయ నృత్యాలకు పెద్ద పీట వేశారు. రేలారేలారే శివనాగులు బృందం జానపద నృత్య ప్రదర్శన చేసింది. అనంతరం మేజిక్ షోను ప్రదర్శించారు. సినీ సంగీత విభావరి నిర్వహించారు. సినిమా పాటలకు డ్యాన్సులు వేశారు. విజయవాడ క్లబ్‌లో ప్రముఖ సంగీత దర్శకుడు దేవీశ్రీ ప్రసాద్ నేతృత్వంలో మ్యూజికల్ నైట్ జరిగింది. ఈ కార్యక్రమానికి భారీ స్థాయిలో ప్రజలు హాజరయ్యారు. దేవీశ్రీ ప్రసాద్ సంగీత హోరులో యువత కేరింతలు కొట్టింది. ఎగ్జిక్యూటివ్ క్లబ్, వీ కన్వెన్షన్‌లలో కూడా పెద్ద ఎత్తున నృత్య కార్యక్రమాలు జరిగాయి.

[redacted] వార్తలు


క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న సీఎం

ఆర్టీసీ కార్మికపరిషత్ నూతన క్యాలెండర్ ఆవిష్కరించిన సీఎం

(ఆంధ్రజ్యోతి, విజయవాడ) రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (ఏపీఎస్‌ఆర్‌టీసీ)లో టీఎన్‌టీయూసీ అనుబంధ కార్మిక సంఘం కార్మిక పరిషత్ రూపొందించిన నూతన సంవత్సర క్యాలండర్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదివారం విడుదల చేశారు. కార్మికపరిషత్ నాయకత్వం ఇతర యూనియన్లకు ఆదర్శంగా నిలవాలని సూచించారు. కార్మికపరిషత్ రాష్ట్ర అధ్యక్షులు వరహాల నాయుడు మాట్లాడుతూ, సంస్థలో కార్మికులకు గృహ సౌకర్యం త్వరగా చేపట్టాల, కాంట్రాక్టు కార్మికులను రెగ్యులరైజ్ చేయాలని, కారుణ్య నియామకాలు చేపట్టాలని కోరారు.


వెంకయ్యనాయుడును ఆశీర్వదిస్తూ పూజలు చేస్తున్న పండితులు

వెంకయ్యనాయుడుకు పండితుల ఆశీర్వచనాలు

గన్నవరం డిసెంబర్ 31: ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు ఆయురారోగ్యాలతో జీవించి ప్రజలకు మరింత సేవలు చేయాలని కోరుతూ విజయవాడ దుర్గమల్లేశ్వర స్వామి దేవస్థానం వేద పండితులు ఆశీర్వచన పూజలు చేశారు. ఆదివారం దేవస్థానం కమిటీ ఛైర్మన్ యలమంచిలి గౌరంగ బాబు, ఈవో సూర్యకుమారి స్వర్ణభారత్ ట్రస్టులో వెంకయ్య నాయుడును కలసి పూజలు చేశారు. దేశ ప్రజలకు తనవంతు సేవలను బతికున్నంత కాలం అందిస్తానని తెలిపారు.కమిటీ సభ్యులు నాదిండ్ల మోహన్,పద్మశేఖర్, ప్రసాద్ విజయశేఖర్, లక్ష్మీ నరసింహా, శంకర్, పండితులు రంగపాటి ప్రసాద్ పాల్గొన్నారు.



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న పీఆర్‌టీయూ నేతలు

పీఆర్టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ

గవర్నర్‌పేట, డిసెంబర్ 31: రాష్ట్ర కార్యాలయంలో పీఆర్‌టీయూ నగర శాఖ నూతన సంవత్సర 2018 క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం ఆదివారం జరిగింది. కార్యక్రమంలో పీఆర్‌టీయూ రాష్ట్ర కౌన్సిలర్ ఎ.సత్యనారాయణ, కృష్ణాజిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డి.శ్రీను, జీవిఆర్ పెరుమాళ్ల, నగర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఈ.వెంకటరెడ్డి, ఏ. శ్రీనివాసరావు, నాయకులు ఎస్. సంతోష్, సిహెచ్. వెంకట్రావు, జి.వెంకటరెడ్డి, ఎస్‌వి. శ్యామ్‌ప్రసాద్, పి.సునంద పాల్గొన్నారు.

ఏడాదిలోగా దేశంలోనే నెంబర్ వన్

- జిల్లాను తీర్చిదిద్దడానికి ప్రణాళికలు
- వ్యవసాయంలో గణనీయమైన వృద్ధి
- రిపబ్లిక్ డే రోజు లక్షమందికి ఇళ్ల పట్టాలు
- జిల్లా కలెక్టర్ లక్ష్మీకాంతం

విజయవాడ, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): రానున్న సంవత్సర కాలంలో జిల్లాను దేశంలోనే అత్యున్నత ప్రమాణాలతో తీర్చిదిద్దడానికి ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు కలెక్టర్ లక్ష్మీకాంతం అన్నారు. విజయవాడలోని కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఆదివారం మీడియాతో గెట్ టు గెదర్ నిర్వహించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ 2018కి స్వాగతం పలుకుతూ అందరికీ శుభం జరగాలని కోరుతూ, జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు చెప్పారు. దేశంలో 670 జిల్లాలు వుండగా కృష్ణాజిల్లాను అభివృద్ధి, సంక్షేమ రంగంలో ప్రథమ స్థానంలో నిలుపుతున్నామని చెప్పారు. వ్యవసాయ రంగంలో 20 శాతం అభివృద్ధిని సాధించామన్నారు. వ్యవసాయ అనుబంధ రంగాలైన ఉద్యాన, మత్స్య, రొయ్యల శాఖ పరంగా గమనిస్తే గణనీయమైన మార్పు వచ్చిందన్నారు. పట్టిసీమ జలాలతో గత ఖరీఫ్ సీజన్‌లో 2.98లక్షల హెక్టార్లలో సాగు జరగ్గా, ఈ ఏడాది ఖరీఫ్‌లో 3.27 లక్షల హెక్టార్లలో పంటలు సాగు చేసి ఆర్థికంగా అభివృద్ధి సాధించామన్నారు. అభ్యున్నతి పథకం ద్వారా స్వయం సహాయక సంఘాల కుటుంబాలను బలోపేతం చేసే దిశగా నాలుగు లక్షల మంది కుటుంబాలకు నెలకు రూ.10 వేలు ఆదాయం వచ్చే విధంగా చర్యలు చేపట్టినట్లు వివరించారు. మిగిలిన 2,27,000 మందికి మనకోడి ద్వారా ఆదాయం చూపించినట్లు చెప్పారు. రానున్న మూడు సంవత్సరాల కాలంలో అన్ని అంగన్‌వాడీ భవనాలకు పక్కా భవనాలు నిర్మించి ఇస్తామని స్పష్టం చేశారు. 6.60 లక్షల కుటుంబాలకు రూ.800 కోట్లతో ఇంటింటికీ కుళాయిలు ఏర్పాటు చేసి పరిశుభ్రమైన నీటిని అందిస్తామని అన్నారు. జిల్లాలో 80 వేల మందికి రక్తహీనత వున్నట్లు గుర్తించి వారికి అన్ని రకాల పౌష్టికాహారం అందించి 10 గ్రాములు హెచ్‌బీ వుండే విధంగా చర్యలు చేపట్టినట్లు చెప్పారు. 21 రోజులు ఆత్మగౌరవ దీక్షలు చేస్తున్నామన్నారు. చెత్త నుంచి సేంద్రియ ఎరువు తయారు చేయడానికి 600 పంచాయతీలకు నిధులు మంజూరు చేశామన్నారు. ఈ-పాస్ ద్వారా ఎరువులు పంపిణీ చేసే విధానం దేశంలోనే జిల్లా ప్రథమ స్థానంలో వుందన్నారు. గత ఏప్రిల్‌లో వివిధ శాఖల్లో రెండు లక్షల అర్జీలు పెండింగ్‌లో వుండగా వీటిని 20 వేలు కంటే తక్కువ స్థాయికి తీసుకొచ్చామన్నారు.జక్కంపూడి ఎకనామిక్ సిటీలో జీప్లస్‌త్రీలో 28వేల ఇళ్లు నిర్మించి ఇవ్వనున్నట్లు తెలిపారు. జెంజి సర్కిల్ ఫైఓవర్‌ను నిడమనూరు వరకు పొడిగిస్తున్నట్లు కలెక్టర్ ప్రకటించారు. విమానాశ్రయాన్ని విస్తరించే పనులు పూర్తయ్యాయని తెలిపారు. పున్నమి ఘాట్ నుంచి పవిత్ర సంగమం వరకు సైకిల్ ట్రాక్‌లు ఏర్పాటు చేస్తామని అన్నారు. రూ61 కోట్లతో 18 కిలోమీటర్ల దూరం కెనాల్స్‌ను సుందరీకరించే పనులు చేపటనున్నట్లు తెలిపారు. ఫిబ్రవరి 5 నుంచి మూడు రోజుల పాటు బుద్ధం, చరణం గచ్ఛామి కార్యక్రమాన్ని పవిత్ర సంగమం వద్ద నిర్వహించడానికి నిర్ణయించినట్లు వివరించారు. మార్చి 28న పెటికాన్ ప్యారడైజ్ నిర్వహణ చేపట్టడానికి నిర్ణయించినట్లు పేర్కొన్నారు. జన్మభూమిలో గ్రామీణ క్రీడలకు ఏర్పాటు చేస్తున్నామన్నారు. రిపబ్లిక్ డే రోజున లక్షమందికి ఇంటి పట్టాలు పంపిణీ చేసే లక్ష్యంతో పనిచేస్తున్నట్లు చెప్పారు. రూ. 1000 కోట్లు బ్యాంకు లింకేజీ కింద అర్హులైన లబ్ధిదారులకు రుణాలు పంపిణీ చేస్తామన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ లక్ష్మీకాంతం



యూటీఎఫ్ నూతన డైరీ, క్యాలెండర్‌లను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వరరావు, సంఘ నేతలు

ఇచ్చిన హామీలు ప్రభుత్వం అమలుచేయాలి

- యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు షేక్ సాబ్జీ, పి. బాబురెడ్డి

గవర్నర్‌పేట, డిసెంబర్ 31: నూతన సంవత్సరంలో తెలుగుదేశం ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు షేక్ సాబ్జీ, పి.బాబురెడ్డి డిమాండ్ చేశారు. యూటీఎఫ్ రాష్ట్ర కార్యాలయంలో ఆదివారం యూనియన్ డైరీ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నికై నాలుగో సంవత్సరం నడుస్తోన్నా, విద్యాశాఖలో అభివృద్ధి లేదని స్వయంగా ముఖ్యమంత్రి అనేక సమీక్షల్లో పేర్కొన్నారని అన్నారు. రానున్న ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర బడ్జెట్‌లో విద్యకు 30 శాతం కేటాయించాలని కోరారు. అమరావతి ప్రాంతంలో ప్రభుత్వ పాఠశాలలు, కాలేజీలు, మెడికల్, ఇంజనీరింగ్, ఐఐటీ, ఎన్‌ఐటీ, ఐఐఎం లాంటి ఉన్నత విద్యాసంస్థలు ప్రభుత్వ రంగంలో ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ప్రభుత్వ, జిల్లా పరిషత్, ఎయిడెడ్, మున్సిపల్, గిరిజన ఆశ్రమంలో పాఠశాలలతో పాటు గురుకుల, మోడల్ స్కూల్, కేజీబీవీలు అన్ని పాఠశాలలను ఒకే గొడుగు కిందకు తేవాలన్నారు. ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వ కార్యక్రమాలకు పాఠశాలలు వేదికలుగా మార్చడం వల్ల విద్యాబోధనకు ఆటంకం కలుగుతోందన్నారు. సమావేశంలో యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఏ.కృష్ణసుందరరావు, జిల్లా అధ్యక్షుడు ఎస్.పి. మనోహరకుమార్ తదితరులు పాల్గొన్నారు.

గ్రూప్-3 జిల్లా టాపర్ ప్రభుకిషోర్

వంచిలీపట్నం-టౌన్, డిసెంబరు, 31: ఏపీపీఎస్సీ ఇటీవల నిర్వహించిన గ్రూప్-3 పరీక్షల్లో స్థానిక గొడుగుపేటకు చెందిన చందన ప్రభు కిషోర్ జిల్లా టాపర్‌గా నిలిచాడు. జిల్లాలో ఖాళీగా ఉన్న 40 గామ పంచాయతీ కార్యదర్శుల పోస్టులకు వేల సంఖ్యలో పరీక్షలకు హాజరయ్యారు. ప్రిలిమినరీ పాస్ అయిన ప్రభుకిషోర్ మెయిన్స్‌లో తన ప్రతిభను ప్రదర్శించాడు. ఓపెన్ కేటగిరీలో కిషోర్ 300 మార్కులకు 187 మార్కులు సాధించాడు. బీఎస్సీ చదివిన ఈయన గ్రంథాలయాల్లో పోటీ పరీక్షలకు ప్రిపేర్ అయినట్టు తెలిపారు.


ప్రభు కిషోర్‌కు స్వీటు తినిపిస్తున్న ఆయన భార్య భవ్యశ్రీ

ఎసీటీవో కావడమే లక్ష్యం

గ్రూప్-2లో మంచి ర్యాంకును ఆశిస్తున్నా. ఎసీటీవో ఉద్యోగం దొరుకుతుందని అనుకుంటున్నా. నా భార్య భవ్యశ్రీ బిటెక్ చదివింది. ఇప్పటివరకు తెలంగాణాలో ఉద్యోగం చేశా. ఇక ఆంధ్రప్రదేశ్‌లో ఉద్యోగం చేస్తా.

తోటివారికి సహాయపడడంలోనే ఆనందం

- స్వర్ణభారత్‌ట్రస్ట్‌లో ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు

ఆత్కూరు(ఉంగుటూరు) డిసెంబరు 31: సొంత లాభం ఆశించకుండా తోటి వారికి సహాయం చేస్తే మాధవ సేవ చేసినంత ఆనందం కలుగుతుందని ఉప రాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు అన్నారు. ఆత్కూరు స్వర్ణభారత్‌ట్రస్ట్‌లో వెంకయ్యనాయుడు ఆదివారం పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చెవిటి, మూగ వారికి సైతం నేడు ఆధునిక వైద్యం ద్వారా వారికి వినికిడి, మాటలు వస్తాయన్నారు. అటువంటి వారికి వైద్యం చేయించేందుకు స్వర్ణభారత్ ట్రస్ట్ చేస్తున్న సేవలు అభినందనీయమన్నారు. ప్రతి ఒక్కరు జీవితంలో తోటివారికి సహాయపడాలని ఆకాంక్షించారు. అనంతరం చెవి, ముక్కు, గొంతు శస్త్ర చికిత్స నిపుణులు వైఎస్ రాయుడు పలువురు చిన్నారులకు చెవిటి, మూగ మిషన్లను వెంకయ్యనాయుడు నుంచి అందజేశారు. వైద్యశిబిరంలో 60 మందికి పరీక్షలు నిర్వహించగా ఏడుగురికి శస్త్ర చికిత్సలు చేయాలని వైద్యులు సూచించడంతో వారికి ట్రస్ట్ సహకరిస్తుందని నిర్వాహకులు చెప్పారు. స్వశక్తి శిక్షణా కేంద్రంలో 76 మంది, అబ్దుల్ కలాం శిక్షణా కేంద్రంలో 95, ముప్పవరపు ఫౌండేషన్‌లో 30, సైబర్‌గ్రామీణ్‌లో 49మంది నైపుణ్య శిక్షణ పూర్తి చేసుకున్న అభ్యర్థులకు ధ్రువీకరణ, ఉద్యోగ నియామక పత్రాలను అందజేశారు. ఎలీప్ సంస్థ నిర్వహించే అగ్రీ క్లీనిక్ బ్రోచర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీ కొనకళ్ల నారాయణరావు, రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి కామినేని శ్రీనివాసరావు, ట్రస్ట్ అధ్యక్షులు మండవ ప్రసాద్, డైరెక్టర్ చుక్కపల్లి ప్రసాద్, పరదేశి, తదితరులు పాల్గొన్నారు.


చెవిటి, మూగ మిషన్లను అందజేస్తున్న ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు

చేప ధర ఢమాల్

- కేజీ రూ.50కి పడిపోయిన వైనం
- చితికిపోతున్న ఆక్వా రైతు

కలిదిండి : చేపలకు గిట్టుబాటు ధర లేకపోవడంతో ఆక్వా రైతులు అల్లాడుతున్నారు. చేపల రైతులు ఎకరం రూ. 60 నుంచి రూ. 70 వేల చొప్పున లీజుకు తీసుకున్నారు. తౌడులోడు లారీ రూ. 1.50 లక్షల వరకు ఉంది. కనీసం మేత ఖర్చులు కూడా రావడంలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. క్రిస్మస్, సంక్రాంతి సీజన్‌లో చేపల ధర పెరుగుతుందని ఆశించారు. ప్రస్తుతం అందుకు భిన్నంగా చేపల ధర పడిపోవడం, మేతల ధర పెరిగిపోవడంతో చెరువుల్లో చేపలను పెంచలేక పట్టుబడికి రాకుండానే చిన్నసైజు చేపలను సైతం అయినకాడికి అమ్మేస్తున్నారు. చేపల ధర తగ్గిపోవడంతో గిట్టుబాటు ధర లేక అప్పులపాలవుతున్నామని ఆక్వా రైతులు ఆందోళన చెందుతున్నారు.

పడిపోయిన ఫంగస్ ధర

ఫంగస్ చేపల ధర అమాంతంగా పడిపోవడంతో ఆక్వా రైతులు నష్టాల ఊబిలో కూరుకు పోతున్నారు. నెలరోజుల క్రితం కిలో రూ. 80 వరకు అమ్మిన ఫంగస్ ధర ప్రస్తుతం రూ. 50కు పడిపోవడంతో కనీసం మేత ఖర్చులు కూడా రావడంలేదని వాపోతున్నారు. కిలోఫంగస్ చేపలు పెంచడానికి రూ. 65 వరకు ఖర్చు అవుతుందని, చేతికి రూ. 50 మాత్రమే వస్తుండడంతో లక్షలాది రూపాయల నష్టం వాటిల్లుతుందని ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. ఫిబ్రవరి వరకు చేపల రేట్లు పెరిగే అవకాశం కనిపించడం లేదని రైతులు అంటున్నారు. ఫంగస్ చేపల పెంపకం చేట్టిన రైతులకు గిట్టుబాటు ధర లభించకపోవడంతో నష్టాలపాలవుతున్నారు.



గుంటూరు చేరిన ఎస్‌పీఎఫ్ సైకిల్ ర్యాలీ

● సైకిలింగ్‌తో బహుళ ప్రయోజనాలు
● ఎస్‌పీఎఫ్ డీఐజీ యేసురత్నం

గుంటూరు, డిసెంబరు 31: ప్రజలు శారీరక, మానసికంగా ఆరోగ్యవంతులు కావడానికి సైకిలింగ్ ఎంతగానో దోహదపడుతుందనే విషయంపై అవగాహన కలిగించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక రక్షణ దళం (ఏపీఎస్‌పీఎఫ్) శ్రీకాకుళం - అనంతపురానికి ప్రారంభించిన సైకిల్ ర్యాలీ ఆదివారం గుంటూరుకు చేరుకుంది. ఉదయం ఏలూరులో ప్రారంభమైన ర్యాలీ మధ్యాహ్నానికి గుంటూరుకు చేరుకుంది. 59 సంవత్సరాల ఎస్‌పీఎఫ్ డీఐజీ ఏసురత్నం సైతం సైకిల్ తొక్కుతూ ర్యాలీలో పాల్గొని తోటి సిబ్బందికి స్ఫూర్తిగా నిలిచారు. ఆదివారం 95 కిలో మీటర్లు సైకిల్‌పై ప్రయాణించినట్లు డీఐజీ తెలిపారు. డిసెంబరు 27న శ్రీకాకుళంలో ర్యాలీని ప్రారంభించామన్నారు. ఏపీ ఎస్‌పిఎఫ్‌లో 3వేల మంది సిబ్బంది ఉండగా అందులో 1500 మంది ఈ ర్యాలీలో వివిధ దశల్లో పాల్గొంటున్నారన్నారు. రాష్ట్రంలోని 13 జిల్లాలను కవర్ చేస్తూ ఈనెల 7కు ర్యాలీ 1158 కిలోమీటర్లు పూర్తి చేసుకుని అనంతపురానికి చేరుకుంటుందన్నారు. ముఖ్యంగా శారీరక, మానసిక ఆరోగ్యంపై ప్రజల్లో అవగాహన పెంచాలనే ఉద్దేశంతో ఎస్‌పిఎఫ్ డీజీ మాదిరెడ్డి ప్రతాప్‌రెడ్డి సైకిల్ ర్యాలీకి ప్రణాళిక రూపొందించారన్నారు. ఈ సైకిల్ ర్యాలీలో డీజీ ప్రతాప్‌రెడ్డి కూడా పాల్గొన్నారన్నారు. కానిస్టేబుల్ నుంచి డీజీ స్థాయి వరకు ప్రతి ఒక్కరు సైకిల్ తొక్కడం స్ఫూర్తిదాయకమన్నారు. అంతేకాక ఎస్‌పీఎఫ్‌లో పని చేసే ప్రతి ఉద్యోగి విధి నిర్వహణలో సైకిల్‌ను మాత్రమే వినియోగిస్తున్నారన్నారు. గడిచిన మూడేళ్ళుగా డీజీపీ ప్రతాప్‌రెడ్డి రూ.12వేల నుంచి రూ.50వేల వరకు ఖరీదు చేసే వివిధ రకాలైన సైకిళ్ళను కేవలం సగం ధరకే ఎస్‌పీఎఫ్ సిబ్బందికి ఇప్పించారన్నారు. ఈ ర్యాలీకి ఎస్‌పీఎఫ్ కమాండెంట్ డాక్టర్ కె.నరసింహారావు, అసిస్టెంట్ కమాండెంట్ సత్యం, వెంకటేశ్వరరావు, ఇన్‌స్పెక్టర్లు బాలయ్య, లక్ష్మయ్య, నారాయణరావు, ఎస్‌ఐ విజయ్‌కుమార్ తదితరులు నేతృత్వం వహించారు. ఈ ర్యాలీలో సుమారు వంద మంది పాల్గొన్నారు. కాగా తమ ర్యాలీకి దారి పొడవునా విద్యార్థులు, యువత, రాజకీయ నాయకులు ఇలా అన్ని వర్గాల వారు స్వాగతం పలుకుతూ కొంత దూరం వారు కూడా సైకిలింగ్‌లో పాల్గొంటున్నారన్నారు.



గుంటూరుకు చేరుకున్న ఎస్‌పీఎఫ్ సైకిల్ ర్యాలీ

హాయ్‌ల్యాండ్‌లో న్యూఇయర్ జోష్

▸ అలరించిన సినీ హీరోయిన్ తమన్నా
నెవర్ బిఫోర్ ది బ్లాస్ట్ 2018
▸ సందడి చేసిన హీరో సంపూర్ణేష్‌బాబు, పటాస్ టీం

మంగళగిరి రూరల్: మంగళగిరి మండలం చినకాకాని హాయ్‌ల్యాండ్‌లో నూతన సంవత్సర వేడుకలు అదరహో అనిపించాయి. మిల్కీబ్యూటీ తమన్నా స్పెషల్ ఎట్రాక్షన్‌గా ఎంఎంఆర్ గ్రూప్, డిఫోర్ ఎంటర్‌టైన్‌మెంట్, శ్రేయాస్ మీడియా ఆధ్వర్యంలో నెవర్ బిఫోర్ ది బ్లాస్ట్ - 2018 పేరిట నిర్వహించిన న్యూఇయర్ వేడుకలు యూత్‌ను అలరించాయి. తమన్నాతోపాటు మొహ్రీన్ కౌర్, కైరాదత్‌ల షో ఉర్రూతలూగించింది. మ్యూజిక్ డైరెక్టర్ సాయి కార్తీక్ ఆధ్వర్యంలో నిర్వహించిన మ్యూజికల్ నైట్, నటరాజ్ గ్రూప్ ఆధ్వర్యంలో డ్యాన్స్ షోలు అందరినీ ఆకట్టుకున్నాయి. హీరో సంపూర్ణేష్‌బాబు ఆకర్షణగా నిలిచారు. బుల్లితెరపై సందడి చేస్తున్న పటాస్ టీం, యాంకర్లు రవి, మేఘన ముద్దమందారం ఫేం తనూజ, సునంద, పున్నాగ ఫేం అంజనలు స్టేజీపైకి రాగానే యువత కరతాళ ధ్వనులతో వారికి స్వాగతం పలికారు. మొత్తం మీద హాయ్‌ల్యాండ్‌లో న్యూఇయర్ ఎంటర్‌టైన్‌మెంట్ యూత్‌కు జోష్‌ను నింపింది.

దుర్గమ్మను దర్శించుకున్న హైకోర్టు జడ్జి



దుర్గగుడిలో హైకోర్టు జడ్జి శివశంకర్‌కు అమ్మవారి చిత్రపటం, లడ్డూ ప్రసాదం అందజేస్తున్న ఉద్యోగి

ఇంద్రకీలాద్రి (వన్‌టౌన్) డిసెంబరు 31 : దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానంలో కనకదుర్గమ్మను హైకోర్టు జడ్జి శివశంకర్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు, ఉద్యోగులు ఆయనకు ఆలయ మార్యాదలతో స్వాగతం పలికి, అమ్మవారి సన్నిధికి తోడ్కొనివెళ్ళి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితులు అమ్మవారి ఆశీస్సులు అందజేశారు. అనంతరం అమ్మవారి చిత్రపటం, లడ్డూ ప్రసాదం అందజేశారు.

ముగిసిన కేజీబీవీ క్రీడా పోటీలు

● ఆటలూ ముఖ్యమే : ఆర్జేడీ శ్రీనివాసులురెడ్డి ● విజేతలకు బహుమతుల ప్రదానం

పిడుగురాళ్ల టౌన్, డిసెంబరు 31: చదువుతోపాటు ఆటలూ ముఖ్యమేనని, క్రీడల్లో రాణిస్తే మంచి భవిష్యత్ ఉంటుందని ఆర్జేడీ శ్రీనివాసులురెడ్డి అన్నారు. పిడుగురాళ్ల జడ్పీ పాఠశాలలో రెండు రోజులుగా జరుగుతున్న కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల(కేజీబీవీ) జిల్లా స్థాయి క్రీడా పోటీలు ఆదివారం ముగిశాయి. ముగింపు కార్యక్రమానికి హాజరైన ఆర్జేడీ శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ నేటి తరం బాలికలు చదువు, ఆట పాటల్లోనూ ముందుంటున్నారన్నారు. సర్వశిక్షా అభియాన్ పీవో వెంకట సత్యవతి, మునిసిపల్ చైర్‌పర్సన్ భవనాశి హైమావతి, సీఐ హనుమంతరావు మాట్లాడారు. అనంత రం విజేతలకు బహుమతులు అందజేశారు.

క్రీడాపోటీల విజేతలు..

కబడ్డీలో కారంపూడి కేజీబీవీ జట్టు విజేతగా నిలిచింది. నరసరావుపేట జట్టు రెండో స్థానం సాధించింది. ఖోఖోలో నూజెండ్ల, కారంపూడి, వాలీబాల్‌లో చిలకలూరిపేట, గురజాల, టెన్నీకాయిట్‌లో నూజెండ్ల, మాచవరం, టెన్నీకాయిట్ డబుల్‌లో ముప్పాళ్ల, నూజెండ్ల కేజీబీవీలు విన్నర్స్, రన్నర్స్‌గా నిలిచాయి. కారంపూడి కేజీబీవీ ఓవరాల్ చాంపియన్ షిప్ సాధించింది. అథ్లెటిక్స్ విభాగంలో 100 మీటర్ల పరుగులో మొదటి బహుమతి కేజీబీవీ రొంపిచర్ల, రెండో బహుమతి నూజెండ్ల, మూడో బహుమతి రెంటచింతల, నాల్గో బహుమతి కారంపూడి విద్యార్థినులు సాధించారు. 200 మీటర్ల పరుగులో నూజెండ్ల, కారంపూడి, చిలకలూరిపేట మొదటి మూడు బహుమతులు కైవసం చేసుకున్నాయి. 800 మీటర్లలో రొంపిచర్ల, కారంపూడి, నూజెండ్ల, రెంటచింతల వరుసగా నాలుగు స్థానాల్లో నిలిచాయి. లాంగ్‌జంప్‌లో మాచవరం,దాచేపల్లి, బెల్లంకొండ విద్యార్థిను లు తొలి మూడు బహుమతులు సాధించారు. షార్ట్‌పుట్‌లో మొదటి బహుమతి మాచవరం, రెండవ బహుమతి బెల్లంకొండ, మూడవ బహుమతి దాచేపల్లి, నాల్గవ బహుమతి కారంపూడి విద్యార్థినులు గెలుచుకున్నారు. డిస్క్ త్రోలో మాచర్ల, బెల్లంకొండ, నూజెండ్ల, గురజాల మొదటి నాలుగు స్థానాల్లో నిలిచాయి. జావలిన్ త్రోలో మొదటి బహుమతి దాచేపల్లి, రెండో బహుమతి బెల్లంకొండ, మూడవ బహుమతి రెంటచింతల, నాల్గవ బహుమతి మాచర్ల గెలుచుకున్నాయి. తాడు ఆటలో కారంపూడి, రెంటచింతల, నూజెండ్ల తొలి మూడు స్థానాల్లో ఉన్నాయి. 1500 మీటర్ల పరుగులో మొదటి బహుమతి కారంపూడి, రెండవ బహుమతి రొంపిచర్ల, మూడవ బహుమతి చిలకలూరిపేట కేజీబీవీ విద్యార్థినులు సాధించారు.



విజేతలకు బహుమతులు అందజేస్తున్న ఆర్జేడీ శ్రీనివాసులురెడ్డి, పీవో సత్యవతి, చైర్‌పర్సన్ హైమావతి తదితరులు



దుర్గమ్మ ఆలయంలో కనిపించిన అపరిచిత వ్యక్తి..

అర్ధరాత్రి పూజలపై ఆరా..!

▸ దుర్గగుడిలో ఈనెల 26న సంఘటనపై పోలీసుల విచారణ
▸ సీసీ ఫుటేజిలో కనిపించిన అపరిచిత వ్యక్తి
▸ ఆలయ అర్చకుడు కాదని ప్రాథమిక సమాచారం
▸ అర్ధరాత్రి దేవస్థాన అర్చకుల సమక్షంలో ప్రత్యేక పూజలు

విజయవాడ/వన్‌టౌన్, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి) : దుర్గామల్లేశ్వరస్వామి దేవస్థానంలో ఆలయ ఆచారానికి విరుద్ధంగా డిసెంబరు 26 అర్ధరాత్రి అంతరాలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజలపై ఇంటిలిజెన్స్, ప్రత్యేక పోలీసులు ఆరా తీస్తున్నారు. వాస్తవంగా అర్ధరాత్రి అర్చనలకు అనుమతి వుండదు. ఆలయాన్ని రాత్రి 9 గంటలకు మూసివేస్తారు. ఇటీవల ఏసీబీ అధికారులకు పట్టుబడి కటకటాలు లెక్కిస్తున్న దేవాదాయశాఖ రీజినల్ కమిషనర్ అజాద్ ఈవోగా పనిచేసినపుడు కూడా ఇటువంటి సంఘటనే జరిగింది. దానికి ఆలయంలో మరమ్మతుల కోసమని ఆయన బుకాయించారు. ఈనెల 26న అర్ధరాత్రి అంతరాలయంలో జరిగిన ప్రత్యేక పూజల సమయంలో దేవస్థానేతర వ్యక్తి కాషాయ వస్త్రాలు వేసుకుని అక్కడ ఉన్నట్టుగా సీసీటీవీ ఫుటేజీలో స్పష్టమైంది. దానిపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు. నిజానికి దేవస్థానం అధికారులే జరిగిన సంఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేయడమో, లేదా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్ళి సంబంధిత వ్యక్తులపై చర్యలు తీసుకోవడమో జరగాలి. అయితే ఆలయ భద్రతా కారణాలను దృష్టిలో ఉంచుకుని పోలీసులే సుమోటోగా దర్యాప్తు ప్రారంభించారు. సీసీ పుటేజీలో ఉన్న వ్యక్తి దేవస్థానానికి చెందిన వ్యక్తి కాదని తెలుస్తోంది. తాంత్రిక పూజలు చేసే వ్యక్తి అయి ఉంటాడా అన్న ఆనుమానంతో ఆ కోణంలోనూ పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్టు తెలుస్తోంది. 26 వతేదీ అర్ధరాత్రి దేవస్థానానికి చెందిన ఒక సీనియర్ అర్చకుడు, మరో అర్చకుడితో పాటు కొత్తవ్యక్తి కూడా ఉన్నట్టుగా తెలుస్తోంది. ప్రతిరోజూ రాత్రి 9 గంటలకు ఆలయాన్ని మూసి వేస్తారు. అనంతరం తెల్లవారు జాము 3 గంటలకు తెరవాల్సి ఉంటుంది. దీనికి భిన్నంగా 26వతేదీ అర్ధరాత్రి 11 గంటల వరకు అమ్మవారికి అలంకార కార్యక్రమాలను నిర్వహించినట్టు చెబుతున్నారు. ఆ తరువాత అర్ధరాత్రి 12.45 గంటల వరకు పూజలు నిర్వహించినట్టుగా తెలుస్తోంది. అయితే దేవస్థానం అధికారులకు తెలియకుండా అంతరాలయ తలుపులు తీయడం జరగదు. అధికారులు మాత్రం ఆలయం శుభ్రం చేయడానికి ఇద్దరు అర్చకులకు అనుమతి ఇచ్చామని మాత్రం చెబుతున్నారు. శనివారం జరిగిన ట్రస్ట్‌బోర్డు సమావేశంలో ఇదే విషయమై తీవ్రచర్చ జరిగింది. ఈవో మాత్రం దీనిపై విచారణ చేయిస్తామని తేల్చేసినట్టుగా చెబుతున్నారు. ఏదేమైనా ఆలయంలో అర్ధరాత్రి ప్రత్యేక పూజలపై పోలీసులు నిగ్గు తేల్చాల్సి ఉంది.



కొత్త సంవత్సర వేడుకల్లో భాగంగా చిన్నారులు, విద్యార్థినుల నృత్యాలు, వేదిక కింద సందడి చేస్తూ...

ఎన్ఆర్ఐలో కొత్త సంవత్సర సందడి

విజయవాడ, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి) : కానూరులోని ఎన్ఆర్ఐ ఇంటర్మీడియట్ జూనియర్ కళాశాల క్యాంపస్‌లో ఆదివారం సాయంత్రం నుంచి నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యా, సాంస్కృతిక కార్యక్రమాలు నయనానందకరంగా సాగాయి. పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు సీఈవో చంద్రశేఖర్‌రావు బహుమతులు అందజేశారు. ప్రిన్సిపాల్ హరిత పర్యవేక్షణలో వేడుకల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. కేరింతలు, నృత్యాలు, సినీగీతాలతో సందడి చేశారు.

పుస్తక పఠనంతో మంచి పౌరులుగా ఎదగాలి

గ్రంథాలయ సంస్థ రాష్ట్ర కార్యదర్శి శారద

పెనమలూరు రూరల్, డిసెంబరు 31 : పుస్తక పఠనంతో పిల్లలు మంచి పౌరులుగా ఎదగాలని గ్రంథాలయ సంస్థ రాష్ట్ర కార్యదర్శి రావి శారద అన్నారు. మొగల్రాజపురం శిఖరస్కూల్‌లో ఆదివారం బలల నీతి కథా స్రవంతి పేరిట అమరావతి పబ్లికేషన్ నిర్వహణలో సాహితీవేత్తలు రచించిన పది పుస్తకాలను ఆవిష్కరించారు. అరసం ప్రధాన కార్యదర్శి వల్లూరు శివప్రసాద్ అధ్యక్షతన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆమె కథా స్రవంతి పుస్తకాలను ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ పిల్లల్లో చదివే అలవాటు పెంపొందించడానికి ఇలాంటి పుస్తకాలు రావాలన్నారు. శివప్రసాద్ మాట్లాడుతూ నీతితో కూడిన కథలు పిల్లలకు ఉపయోగకరంగా ఉంటాయన్నారు. బాల సాహిత్య పరిషత్ కార్యదర్శి దాసరి వెంకట రమణ మాట్లాడుతూ ప్రయోజనం నెరవేరాలంటే పిల్లలకు బాల సాహిత్యాన్ని విరివిగా అందించాలన్నారు.

ఆవిష్కరించిన పుస్తకాలు

ఢంఢం డబడబ ఢబాఢబా, రూఢీ గారి కాలసుల పేరు (కలువకొలను సదానంద), కాకెత్తుకెళ్లింది (అలపర్తి వెంకట సుబ్బారావు), బడాయి కృష్ణయ్య (వాసాల నరసయ్య), చేదు మాత్రలు (దాసరి వెంకట రమణ), పాపిష్ఠి డబ్బు (మాచిరాజు కామేశ్వరరావు), ఎవరు గొప్ప (డాక్టర్ గంగిశెట్టి శవకుమార్), గొప్పల కప్ప (డాక్టర్ ఎం.హరికిషన్), పిట్ట కథలు (వల్లూరు శివప్రసాద్). కార్యక్రమంలో ఆకాశవాణి విశ్రాంత సంచాలకురాలు కృష్ణకుమారి, విశాలాంధ్ర జనరల్ మేనేజర్ పి.హరినాథ రెడ్డి, అరవింద స్కూల్ డైరెక్టర్ ఇంద్రాణి, జిల్లా అరసం ప్రధాన కార్యదర్శి మాధవరావు తదితరులు పాల్గొన్నారు.



గ్రంథాలయ సంస్థ రాష్ట్ర కార్యదర్శి శారద, రచయిత అలవర్తి వెంకటసుబ్బారావు, ఆకాశవాణి విశ్రాంత సంచాలకురాలు కృష్ణకుమారి తదితరులు



రామారావు భౌతికకాయానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్

ధన్యజీవి ఉడుముల

పటమట, డిసెంబరు 31 : స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొని జైలుకు వెళ్లి, తుదిశ్వాస వరకూ జాతీయ జెండాను మోసిన ఉడుముల రామారావు ధన్యజీవి అని ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ కొనియాడారు. ఉడ్‌పేటలో ఆదివారం ఉదయం ఆయన ఇంటికి వెళ్లి భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ రామారావు జాతీయజెండాను భుజాన వేసుకొని రోజూ నగర వీధుల్లో పాదయాత్ర చేసే వారన్నారు. దేశభక్తిని, నిరాడంబరతను ఆయన నుంచి యువత నేర్చుకోవాలన్నారు. కార్యక్రమంలో సొంగా సంజయ్ వర్మ, కూరపాటి దిలీప్ కుమార్, పేరేపి ఈశ్వర్ పాల్గొన్నారు.

గన్నవరం చేరుకున్న

సైకిల్ ర్యాలీ

ఎయిర్‌పోర్టు (గన్నవరం) డిసెంబరు 31 : 'పర్యావరణ పరిరక్షణ, అందరికీ సంపూర్ణ ఆరోగ్యం' నినాదంతో ప్రత్యేక పోలీస్‌ఫోర్స్ డీజీ మాదిరెడ్డి ప్రతాప్ ఆధ్వర్యంలో ప్రారంభమైన సైకిల్ ర్యాలీ ఆదివారం గన్నవరం ఎయిర్‌పోర్టుకు చేరుకుంది. అల్పాహారం కోసం ఇక్కడికి వచ్చి, శ్రీకాకుళం నుంచి అనంతపురం వరకూ ర్యాలీ కొనసాగుతుందన్నారు. ర్యాలీలో 1500మంది పోలీసులు పాల్గొంటున్నట్లు ప్రతాప్ తెలిపారు. ప్రజల్లో చైతన్యం కలిగించేందుకు ర్యాలీ నిర్వహిస్తున్నామని, వాతావరణంలో కాలుష్యం ఏర్పడి వ్యాధులు ప్రబలుతున్నాయన్నారు. మొక్కలు నాటి పర్యావరణం కాపాడుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. డీఐజీ సి.ఏసురత్నం, కమాండెంట్ కె.ఎన్.రావు, ముగ్గురు డీసీపీలు, ఐదుగురు సీఐలు, పది మంది ఎస్సైలు పాల్గొన్నట్లు తెలిపారు. ఈనెల ఏడో తేదీ వరకూ ర్యాలీ కొనసాగుతుందన్నారు.



పర్యావరణ పరిరక్షణ ర్యాలీ చేస్తున్న పోలీసులు



365 రోజుల గిఫ్ట్!



న్యూ ఇయర్ అంటే ... నూతన అనుభవాలు, మరిన్ని విజయాలతో సరికొత్త జీవితాన్ని మన కిచ్చే సంవత్సరం అని అర్థం. కొత్త సంవత్సరం అంటే పిల్లల పండుగ కూడా. అంటే అడగకుండానే లభించే ఈ 'ఏడాది కాలం' అనే విలువైన బహుమానాన్ని ఉపయోగించుకుంటే పిల్లల జీవితం పండుగ అవుతుంది. లేదా మరో ఏడాది దండగ అవుతుంది. అలా కాకూడదంటే కొత్త సంవత్సరం మొదలైన రోజే పిల్లలు మంచి నిర్ణయాలు తీసుకోవాలి. మరికొన్ని మంచి అలవాట్లు చేసుకోవాలి. అవేంటంటే...

కొత్త విషయాలు నేర్చుకోవడం!

పాటలు పాడటం, నచ్చిన ఆటల పోటీల్లో పాల్గొనటం, ఇష్టమైన పుస్తకాలు, వార్తాపత్రికలు చదవటం, చిన్నపాటి వ్యాయామాలు చేయటం ఇలా.. ఏవైనా మీకు నచ్చిన విషయాల మీద సమయం కేటాయించండి. దానికి సంబంధించి నిర్ణయం తీసుకొని పాటించాలి. దీనివల్ల కొత్త సంగతులు తెలుస్తాయి. ఆరోగ్యంగా ఉంటారు.

చదువుకు ఓటేయండి!

చదువులో మీకు ఇష్టమైన సబ్జెక్ట్‌ను బాగా నేర్చుకోండి. అలాగే కష్టంగా అనిపించే సబ్జెక్ట్‌ల మీద దృష్టి సారించి, మంచి మార్కులు తెచ్చుకోవడానికి ప్రయత్నించండి. దీనికోసం ఇంట్లో అమ్మ, నాన్న, అక్క, అన్నల సహాయం తీసుకోండి. అయినా ఇబ్బందిగా ఉంటే క్లాస్ టీచర్‌తో మాట్లాడండి. తరగతి పుస్తకాలకు మాత్రమే పరిమితమవకండి. మీకు నచ్చిన పుస్తకాలను ఎంచుకొని చదవండి. స్కూల్లో జరిగే వ్యాసరచన పోటీల్లో పాల్గొనండి.

ఆరోగ్యం జాగ్రత్త!

పిజ్జాలు, బర్గర్లు లాంటి చిరుతిండ్ల వల్ల ఆరోగ్యానికి హాని కలగటమే కాదు. దుబారా ఖర్చు పెరుగుతుంది. చిరుతిండ్లను మానేయాలని బంగా నిర్ణయించుకోండి. ఆరోగ్యంగా ఉంటారు. ఇంట్లో అమ్మ, నానమ్మలు వండిపెట్టిన అటుకులు, మురుకులలాంటి బలవర్ధకమైన, ఆరోగ్యకరమైన చిరుతిళ్లు తినండి. ప్రతిరోజూ వ్యాయామం చేయండి. చెమట పోసేదాక ఆటలాడండి. ఈత కొట్టటం, సైకిల్ తొక్కడం లాంటి పనులు తరుచూ చేయడం వల్ల వ్యాయామంతో పాటు ఆనందం మీ సొంతమవుతుంది.





ప్రకృతికి దగ్గరగా మెలగండి!

విద్యుత్తును పొదుపుగా వాడండి. అవసరం లేనప్పుడు ఫ్యాన్లు, లైట్ల స్విచ్‌లను ఆర్పేయండి. టీవీ చూడటం తగ్గించండి. పాఠశాలకు నడిచివెళ్లండి. దీనివల్ల ఖర్చు తగ్గుతుంది. పర్యావరణానికి మేలు చేసినవారవుతారు. అలాగే మొక్కలు పెంచడం, పక్షులు, జంతువులను సాకడం లాంటి పనులు చేయండి. వీటితో స్నేహం వల్ల మీకు మంచి కాలక్షేపంతో పాటు సంతోషం లభిస్తుంది.

ఆనందంగా గడపండి!

ఎప్పుడూ చదువు, క్రమశిక్షణ అంటూ ఉంటే జీవితం బోర్ కొడుతుంది. మార్కులు అప్పటికప్పుడు సంతోషాన్నిస్తాయి. కానీ చిన్నతనంలో స్నేహితులతో కలిసి ఆటలాడటం, ఈతకొట్టటం, ఇంట్లోవాళ్లతో కలిసి సినిమాల కెళ్లటం, తిరునాళ్లలో తిరగటం లాంటివి ఎంతవయసు వచ్చినా తలుచుకున్నప్పుడల్లా ఆనందాన్ని పంచుతాయి. కాబట్టి వాటిని మిస్సవకండి.

హ్యాపీ న్యూఇయర్! ఆల్ ది బెస్ట్!!

ఒకటికి మూడు

చిత్రంలో కనిపిస్తున్న జంతువును తెలుగు, ఇంగ్లీష్, హిందీ భాషల్లో ఏమంటారంటే..!

1.గుర్రం


2.horse

3. घोड़ा




సామెతలు

- అంత్య నిష్ఠూరం కన్నా ఆది నిష్ఠూరం మేలు
- అడిగే వాడికి చెప్పే వాడు లోకువ



— — దారి కనుక్కోండి



రంగులు వేయండి

పొడుపు కథలు

పళ్లున్నా నోరు లేనిది?

తెల్లని పోలీసుకు నల్లని టోపీ

పద్యం

చెప్పులోన రాయి చెవిలోన జోరీగ
కంటిలోని నలుసు కాలిముల్లు
ఇంటిలోని పోరు ఇంతింత గాదయా
విశ్వదాభిరామ వినురవేమ

భావం : చెప్పులో పడిన రాయి, చెవి దగ్గర జోరీగ, కంటిలో పడిన నలుసు, కాలికి గుచ్చుకున్న ముల్లు, ఇంట్లో తగువులు చెప్పలేని బాధ కలిగిస్తాయి.

జంబ్లింగ్‌వర్డ్స్

ఈ కింది పదాలను సరిచేయండి

1. ARYE ▶ ....
2. ESFRH ▶ ....
3. ASTRT ▶ ....
4. PTYAR ▶ ....
5. ENFIDRS ▶ ....

జవాబులు


పొడుపుకథలు: దువ్వెన, అగ్గిపుల్ల

జంబ్లింగ్‌వర్డ్స్: 1. YEAR 2. FRESH 3. START 4. PARTY 5. FRIENDS


సూక్తి

జీవితంలో కోట్లు సంపాదించినా కలగని ఆనందం ఒక మంచి మిత్రుడు దొరికినప్పుడు కలుగుతుంది.

- సర్వేపల్లి రాధాకృష్ణన్



బొమ్మ గీయండి



చుక్కలు కలపండి

బహిరంగ మల, మూత్ర విసర్జన తగదు

నగరంలో ఆత్మగౌరవ సైకిల్ ర్యాలీ

ఆటోనగర్, డిసెంబరు 31 : స్వచ్ఛభారత్ కింద జిల్లాలో 1,57,290 మరుగుదొడ్లు నిర్మించి ఓడీఎఫ్‌గా ప్రకటించడంతోపాటు వాటిని వినియోగంలోకి తెచ్చే విధంగా ప్రచార కార్యక్రమాలు చేపడుతున్నట్లు జల వనరుల శాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు అన్నారు. ఆత్మగౌరవ దీక్షలో భాగంగా విజయవాడ కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, కలెక్టర్ లక్ష్మీకాంతం జాయింట్ కలెక్టర్ విజయ్‌కృష్ణన్‌తో కలిసి ఆదివారం సైకిల్ ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం జిల్లాలో 970 పంచాయతీల్లో 6,15,692 గృహాల లబ్ధిదారులకు 1,57,290 వ్యక్తిగత మురుగుదొడ్ల నిర్మాణం చేపట్టామన్నారు. వాటిని అలంకారప్రాయంగా కాకుండా పూర్తిగా వినియోగంలోకి తెచ్చేవిధంగా విద్యార్థులతో అవగాహన ర్యాలీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామాలలో 'చెంబు చచ్చి పోయింది' అన్న ఆత్మగౌరవ నినాదంతో అవగాహన ప్రచారం చేస్తున్నట్లు వివరిం చారు. ప్రస్తుతం దేశంలో ఓడీఎఫ్ రాష్ట్రంగా అండమాన్ నికోబార్ ఉందనీ, ఆంధ్రప్రదేశ్ ద్వితీయ స్థానంలో ఉందన్నారు. మార్చి నాటికి ఓడీఎఫ్ రాష్ట్రంగా ప్రకటించే విధంగా ముఖ్యమంత్రి ప్రయత్నిస్తున్నారని అన్నారు. కలెక్టర్ లక్ష్మీకాంతం మాట్లాడుతూ అక్టోబరు రెండో తేదీ జిల్లాను ఓడీఎఫ్‌గా ప్రకటించిన తరువాత ప్రజలలో మార్పు కనిపించిందన్నారు. డిసెంబరు 19 నుంచి జనవరి ఎనిమిదో తేదీ వరకు ప్రచార కార్యక్రమాలు జరుగుతాయన్నారు. జిల్లాలో 78వేల మంది కళాశాలల, పాఠశాల విద్యార్థులను టీమ్‌లుగా వేసి గ్రామాల్లో మరుగుదొడ్ల వినియోగంపై పూర్తి అవగాహన కల్పిస్తామన్నారు. ఆరోగ్య రక్షణకు అధికారులు కృషి చేస్తున్నారని తెలిపారు. సోమవారం నుంచి 'ఇంటింటికీ బొట్టు' కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఆర్డీవో హరీష్, శ్రీనివాసరావు, డీఎస్‌డీవోలు ఆత్మగౌరవ దీక్షా, సైకిల్ ర్యాలీ నిర్వహించారు.



సైకిల్ ర్యాలీ నిర్వహిస్తున్న మంత్రి దేవినేని ఉమా, కలెక్టర్ లక్ష్మీకాంతం



సైక్లింగ్‌లో పోటీపడుతున్న మంత్రి రవీంద్ర, ఎమ్మెల్యే వంశీమోహన్

డెకథ్లాన్ స్పోర్ట్స్ స్టోర్ ప్రారంభం

» మంత్రి రవీంద్ర

గుణదల, డిసెంబరు 31 : క్రీడాకారులకు అవసరమైన ఉత్పత్తులన్నీ ఒకేచోట అందిస్తున్న డెకథ్లాన్ స్పోర్ట్స్ స్టోర్‌ను మంత్రి కొల్లు రవీంద్ర ప్రారంభించారు. విజయవాడ రూరల్ మండలం ఎనికేపాడులో కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేన మంత్రి రవీంద్ర, గన్నవరం ఎమ్మెల్యే వల్లభనేని వంశీమోహన్ క్రీడా ఉత్పత్తులను పరిశీలించారు. అనంతరం సైక్లింగ్, టేబుల్ టెన్నిస్ ఆటలో వారు పోటీపడి అందరి దృష్టిని ఆకట్టుకున్నారు. మంత్రి రవీంద్ర విలేకరులతో మాట్లాడుతూ క్రీడల అభివృద్ధికి నియోజకవర్గానికి రూ.2 కోట్లు మంజూరు చేస్తూ, ప్రతి జిల్లాలో క్రీడా అకాడమీలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఎమ్మెల్యే వంశీ మాట్లాడుతూ, ఐదు వేల క్రీడా ఉత్పత్తులను ఒకేచోట అందుబాటులోకి తీసుకురావడం విశేషమని పేర్కొన్నారు. స్పోర్ట్స్ రీజనల్ మేనేజర్ కౌషిక్ మాట్లాడుతూ స్టోర్‌ను రోజూ ఉదయం తొమ్మిది నుంచి రాత్రి పది గంటల వరకు తెరిచి ఉంచుతామన్నారు. ఇక్కడ కొనుగోలు చేసిన ప్రతి ఉత్పత్తిపై రెండేళ్లు గ్యారంటీ ఉంటుందన్నారు. కార్యక్రమంలో స్టోర్ మేనేజర్ సౌరవ్, కమ్యునికేషన్ మేనేజర్ వెంకటేష్, టీడీపీ మండల అధ్యక్షుడు కొల్లా ఆనంద్, ఎంపీటీసీ సభ్యుడు బాలకోటేశ్వరరావు, టీడీపీ ఎనికేపాడు అధ్యక్షుడు సుబ్బారావు, మాజీ సర్పంచ్ శివరామకృష్ణ (పెదబాబు) పాల్గొన్నారు.

గన్నవరం నుంచి విమాన వేళలు

ఎయిరిండియా	సమయం
ఢిల్లీ	9.05 (ప్రతిరోజు)
	17.20, 20.40(ప్రతిరోజూ)
హైదరాబాద్	12.10 (బుధవారంమాత్రమే)
	17.20 (ప్రతిరోజూ)
విశాఖపట్నం	10.55(బుధవారం మినహా)
	15.35 (బుధవారం మాత్రమే)
తిరుపతి	7.55(బుధవారం మినహా)
స్పైస్‌జెట్	
హైదరాబాద్	8.25 (ప్రతిరోజూ)
	15.35 (బుధవారం మినహా)
	17.35 (శనివారం మినహా)
చెన్నై	15.25 (ప్రతిరోజు)
బెంగళూర్	7.45 (ప్రతిరోజూ)
	20.10 (ప్రతిరోజూ)

నిత్యోత్సవాలకు అంకురార్పణ

విజయవాడ కల్చరల్, డిసెంబరు 31 : తిరుమల తిరుపతి వేంకటేశ్వరుడు వేంచేసినట్లు, తిరుమల క్షేత్రం ఆవిష్కృతమైనట్లు ఆధ్యాత్మిక శోభతో పటమట రైతుబజారు ఎదుట శ్రీలక్ష్మీ శ్రీనివాస వాసవీ సేవా సమితి ఏర్పాటు చేసిన శ్రీవారి ఆలయ ప్రాంగణం భక్తులను ఆకట్టుకుంది. సాక్షాత్తు తిరుమల గిరీశున్ని సాక్షాత్కరించినట్లు విగ్రహాన్ని ఏర్పాటు చేసి ఆదివారం అంకురార్పణ చేశారు. వారం రోజుల పాటు తిరుమలలో జరిగే విధంగా నిత్యోత్సవాల వైభవాన్ని ఆస్వాదించేందుకు భక్తులను అనుగ్రహించేందుకు మూడు నామాల సుందరాంగుడు వస్త్ర, పుష్ప, గంధాలాంకృతుడై ప్రథమ పూజలందుకున్నారు. టీటీడీ అర్చకులు బాలాజీ ఆచార్య, మురళీకృష్ణ సమేతంగా 20మంది వేద పండితులు అంకురార్పణ లో పాల్గొని మహాక్రతువు ప్రారంభించారు. ఈ కార్యక్రమం సాఫల్యం కావాలని 49మంది దేవతలను ఆవాహనం చేస్తూ చంద్రాది బ్రహ్మ దేవులను ఆరాధించారు. నవధాన్యాలను అంకురంలో అర్పిస్తూ క్రతువు ప్రారంభించారు. కార్యక్రమంలో నిర్వాహకులు దూపగుంట్ల శ్రీనివాస్, గరిమెళ్ల నాని, ఉదయగిరి శ్రీనివాస్, మామిడి కృష్ణారావు పాల్గొన్నారు.



అంకురార్పణ నిర్వహిస్తున్న అర్చక స్వాములు

» నిత్యోత్సవాలలో నేడు...

నిత్యోత్సవాలను సోమవారం ప్రారంభించేందుకు ముందు ఉదయం ఐదు గంటలకు వేద పండితులు ఏకాంతంగా సుప్రభాతసేవను ప్రారంభిస్తారు. ఎనిమిది గంటలకు మొదటి గంటా నివేదన, 8.30లకు తోమాలసేవ, కొలువు, సహస్రనామార్చన, రెండో గంటానివేదన, వారాంతపు సేవ - విశేష పూజా, 11 గంటలకు శ్రీవారి కళ్యాణోత్సవం, కల్యాణంలో 500మంది దంపతులు పాల్గొంటున్నారు. ఆరు గంటలకు సహస్రదీపాలంకరణ సేవ, ఎని మిది గంటలకు తిరుమాడ, సర్వభూపాల సేవలు నిర్వహిస్తారు.

బ్యాడ్మింటన్ జోడీ విజేతలు శివప్రసాద్, హరనాథ్‌రెడ్డి



విజేత, రన్నరప్‌లతో మాజీ ఎమ్మెల్యే వెలంపల్లి

లబ్బీపేట, డిసెంబరు 31 : లోటస్ ల్యాండ్ మార్క్ సెక్టర్-2 లో ఈనెల 27 నుంచి 31 వరకు జరిగిన బ్యాడ్మింటన్ టోర్నీలో సిహెచ్.శివప్రసాద్, హరనాథ్‌రెడ్డిలు జోడి విజేతగా నిలిచారు. ఆదివారం జరిగిన ఫైనల్స్‌లో వారి జోడి ఎ.సురేష్, ప్రసాదరావుల పై విజయం సాధించారు. మాజీ ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు విజేతలకు, రన్నర్స్‌కు బహుమతులు అందజేశారు. పోటీలను లోటస్ ల్యాండ్ మార్క్ సెక్టర్-2 కమిటీ సభ్యులు కె.వి.చంద్రమోహన్, మురళీకృష్ణ, సాయికిరణ్, డాక్టర్ ఎస్.విజయ్, సురేష్ నిర్వహించారు.

గరుడ, ఇంద్ర బస్సు రిజర్వేషన్



విజయవాడ పండిట్ నెహ్రూ బస్ స్టేషన్ నుంచి దూర ప్రాంతాలకు వెళ్లు ఆర్టీసీ సర్వీసులు

సర్వీసు	సమయం	బస్సు	01	02	03	04
35105	ఉ.04.30	(మియాపూర్,గ)	19	27	47	47
3565	ఉ.05.30	(మియాపూర్,గ)	32	28	46	46
3567	ఉ.06.30	(బీహెచ్‌ఈఎల్)	25	26	45	47
3581	ఉ.07.30	(మియాపూర్)	26	35	43	47
3858	ఉ.11.30	(ఆర్‌జీఐఎ-గరుడ)	08	22	38	34
3599	రా.10.45	(మైలాపూర్ ఎక్స్‌రోడ్డు)	06	46	46	46
3571	మ.13.30	(బీహెచ్‌ఈఎల్)	13	41	45	43
35117	మ.14.15	(ఆర్‌జీఐఏ,గ)	13	38	39	38
3583	మ.14.30	(మియాపూర్,గ+)	19	38	47	44
3886	మ.15.00	(ఆర్‌జీఐఎపి,గ)	08	326	27	33
3573	మ.15.30	(మియాపూర్,గ+)	26	45	47	47
3585	సా.4.30	(మియాపూర్,గ)	24	44	47	47
35133	సా.5.00	(మియాపూర్,గ)	36	42	46	46
35135	సా.05.30	(మియాపూర్,గ)	42	45	46	47
35085	సా.06.30	(మియాపూర్,గ)	31	47	47	47
35189	రా.9.00	(ఆర్‌జీఐ,గ)	03	00	20	19
35155	రా.10.00	(మియాపూర్,గ)	04	20	22	22
35179	రా.10.00	(ఆర్‌జీఐ, ఏపీ,వె)	00	01	06	15
3938	రా.10.00	(మధురవాడ,గ)	24	33	37	36
9377	రా.11.15	(మియాపూర్,గ)	01	36	39	39
9370	రా.1130	(విజే-విశాఖ)	42	46	46	46
3575	రా.10.15	(మియాపూర్,ఏసీ)	04	41	45	47
3559	రా.12.00	(ఏఎస్‌రావునగర్)	00	00	00	00
3633	రా.10.30	(మియాపూర్,గ+)	03	43	47	47
3579	రా.10.45	(ఏఎస్‌రావు, గ)	04	31	37	36
3838	రా.11.00	(మియాపూర్,గ+)	04	45	46	46
3569	రా.11.15	(మియాపూర్,గ)	02	26	34	37
3545	రా.11.30	(బీహెచ్‌ఈఎల్)	04	45	41	47
3872	సా.5.00	(బెంగళూర్, గ)	01	00	28	34
3874	సా.6.00	(బెంగళూర్, గ)	02	01	30	37
35115	రా.8.30	(వీజేఏ-సీఎన్‌ఐ,గ)	02	00	27	37
3918	రా.9.30	(వీజేఏ-సీఎన్‌ఐ, గ)	01	02	31	38
3876	రా.8.00	(కుప్పం, గ)	10	00	30	37
47140	రా.10.00	(తిరుపతి,ఏసీ)	43	45	46	46
47138	రా.10.30	(తిరుపతి,ఏసీ)	39	40	44	42
35103	రా.10.30	(విశాఖ, ఇంద్ర)	37	37	38	38
3870	రా.7.00	(విజయ-బెంగళూరు)	02	00	14	18
6727	రా.6.15	(విజయ-ఏటీపీ)	30	35	35	37

వివరాలకు ఫోన్ : 0866- 2523928లో సంప్రదించవచ్చు

రైతుబజార్ ధరలు



(నిన్నటివి)

టమాటో 10-00, వంకాయ (గులాబీ) 17-00, వంకాయ(గుండ్రం) 14-00, బెండకాయలు 22-00, పచ్చిమిర్చి సన్నం 19-00, బజ్జిమిర్చి 32-00, కాకరకాయలు 20-00, బీరనాటు 26-00, క్యాబేజీ 12-00, క్యారెట్ 39-00, దొండ 14-00, బంగాళాదుంపలు 12-00, ఉల్లిపాయలు 38-00, గోరుచిక్కుళ్ళు 20-00, దోస 18-00, సొరపెద్ద/చిన్న 8-00/7-00, పొట్ల పెద్ద/చిన్న 10-00/8-00, అరటి పెద్ద/చిన్న 5-00/4-00, చిక్కుళ్లు(నాటు) 24-00, క్యాలీఫ్లవర్ పెద్దది/చిన్నది 12-00/10-00, చామదుంప 33-00, మునగ పెద్దది/చిన్నది 8-00/7-00, ఆకుకూరలు కట్ట 3 కట్టలు 5-00, కంద కేజీ 24-00, బీట్‌రూట్ 22-00, కాప్సికం 42-00, కీరదోస 12-00, ఫ్రెంచ్ బీన్స్ 28-00, ఆకాకర 44-00, పెండలం 20-00, నిమ్మ కాయలు డజను 10-00/8-00, బొప్పాయి 22-00, కొత్తిమీర కట్ట 5-00/3-00, పొదీన 2-00/4-00, ముల్లంగి దుంప (ఒకటికి) 5-00, పిచ్చుకపొట్ల 14-00, పచ్చిమామిడి పెద్ద/చిన్న 20-00/18-00, చిలకడ దుంప కేజీ 22-00, విడి గోంగూర కేజీ 50-00, బఠాణీలు కేజీ 48-00, అలచంద కేజీ 22-00,

కల్తీ మాంసం దుకాణాలపై దాడులు



- మీట్ కార్పొరేషన్ ఏపీ చైర్మన్ ఆధ్వర్యంలో
- విజయవాడలోని పలు దుకాణదారులకు జరిమానా
- పటమటలో స్లాటర్ హౌస్ ఏర్పాటు
- ప్లాట్‌ఫాంలపై మాంసం విక్రయించేవారికి చంద్రన్న మాంస విక్రయశాలలు

విజయవాడ, డిసెంబరు 31, (ఆంధ్రజ్యోతి) : ఆకస్మిక తనిఖీలతో కల్తీ మాంస విక్రయదారులు ఠారెత్తారు మీట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఏపీ చైర్మన్ ప్రకాశ్‌నాయుడు ఆధ్వర్యంలో విజయవాడలో ఆదివారం తనిఖీలు జరిగాయి. పలువురు కార్పొరేషన్ అధికారులతో కలిసి పటమట, మొగల్రాజపురంలోని పలు చికెన్, మటన్‌షాపుల్లో తనిఖీలు నిర్వహించారు. నీళ్లలో నానబెట్టి విక్రయానికి సిద్ధంగా ఉంచిన కిలోల కొద్దీ మటన్‌ను, డీప్ ఫ్రిజ్‌లో దాచి ఉంచిన చికెన్‌ను ఆయన గుర్తించారు.నిబంధనలు పాటించని షాపులకు జరిమానాలు విధించారు. మురుగు కాలువల పక్కనే కూర్చుని చికెన్, మటన్, చేప, రొయ్యలు వంటి ఆహార పదార్థాలను విక్రయించడాన్ని గుర్తించి. వారిపై చర్యలు తీసుకోవాల్సిందిగా అధికారులను ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా ప్లాట్‌ఫాంలపై మాంసం వ్యాపారాలు నిర్వహించే వారికి, చికెన్, మటన్ వెండర్స్‌కు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని సూచించారు. తిరుపతి వేంకటేశ్వర యూనివర్సిటీకి చెందిన ప్రొఫెసర్లతో ప్రత్యేక శిక్షణ తరగతులు ఏర్పాటు చేస్తామని చెప్పారు. మటన్ షాపుల్లో పారిశుధ్యం, నిబంధనలు పాటించని వారికే డీఅండ్ఓ ట్రేడ్ లైసెన్సులను పునరుద్ధరించాలని ఆదేశించారు. ప్రతీ షాపులో 60 లీటర్ల సామర్థ్యం గల బిన్లను ఏర్పాటు చేయాలని సూచించారు.

పటమటలో స్లాటర్ హౌస్

ఊరికి చివరన ఉన్న కబేళాలోని స్లాటర్ హౌస్‌తో పాటు పటమటలోని ఏదైనా ప్రభుత్వ స్థలంలో ఒక స్లాటర్ హౌస్ నిర్మిస్తామని ప్రకాశ్ చెప్పారు. అలాగే డ్వాక్రా మహిళలకు, నిరుద్యోగులకు ఈ మీట్ సంబంధిత వ్యాపారాలపై ప్రత్యేక శిక్షణ ఇచ్చి ఉపాధి అవకాశాలు మెరుగుపరిచేందుకు వీలుగా ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపిస్తానని తెలియజేశారు. నగరంలోని ప్లాట్‌పాంపై మాంసం విక్రయించే వారికి, నిరుద్యోగులకు చంద్రన్న మాంస విక్రయశాలల ద్వారా ప్రత్యేక ఉపాధి మార్గాలను చూపిస్తామని చెప్పారు.



నిల్వ ఉంచిన చికెన్ పరిశీలిస్తున్న చైర్మన్ ప్రకాశ్ నాయుడు

వేడుకలే లక్ష్యంగా ...

విజయవాడ, డిసెంబరు31, (ఆంధ్రజ్యోతి): కొత్త సంవత్సరం వేడుకలే లక్ష్యంగా కల్తీ మాంసం విక్రయాలకు నగరంలో సిద్ధమయ్యారు. వీరు రెస్టారెంట్లు, హోటళ్లు, న్యూ ఇయర్ ఈవెంట్లే టార్గెట్‌గా కల్తీ మాంసం విక్రయాలకు తెర లేపారు. ప్రతి ఆదివారం 50-60 వేల కిలోల మాంసం అమ్మకాలు నగరంలో జరుగుతుండగా, ఈసారి ఆది, సోమవారాల్లో (న్యూ ఇయర్ సందర్భంగా) లక్ష కిలోలకు పైగా భారీ వ్యాపారం జరుగుతున్నట్లు అంచనా. మటన్ మాటున బీఫ్ మాంసం నగరంలోని పలు మాంస దుకాణాల్లో విచ్చలవిడిగా విక్రయిస్తున్నారు. ముక్కముక్కలుగా చేసిన బీఫ్‌ను మటన్‌లో కలిపేస్తే నిపుణులు తప్ప సామాన్యులెవరూ అంత తేలిగ్గా గుర్తించలేరు. ఇదే అదునుగా పలు షాపుల యజమానులు, రెస్టారెంట్ల నిర్వాహకులు నిల్వ ఉంచిన కోడి మాంసాన్ని(చికెన్‌ను) కూడా విక్రయిస్తున్నారు. నేరుగా మాంసం విక్రయాలే కాకుండా బిర్యానీలు, ఫ్రైడ్ రైస్, న్యూడిల్స్ రూపంలో కలుపుతున్నారు. ఎక్కువ బరువు తూగుతుందని మటన్‌ను నీళ్లలో నానబెట్ట విక్రయిస్తున్నారు. కొందరు వ్యాపారులు మేక, పొట్టేలు మాంసాన్ని అధికంగా నీళ్లల్లో నానబెడుతుంటారు. ఇది తింటే వాంతులు, విరేచనాలతో పాటు కొన్నిసార్లు శరీర అవయవాలపై కూడా తీవ్రమైన ప్రభావం చూపే అవకాశముంది. నిల్వ ఉంచిన కోడి మాంసంలో పోషక పదార్థాలు నశించడంతో పాటు జీర్ణ సమస్య, వాంతులు, టైఫాయిడ్, ఫుడ్‌పాయిజన్ తదితర ఆరోగ్య సమస్యలు ఏర్పడే ప్రమాదం ఉంది. న్యూ ఇయర్ సందర్భంగా నిల్వ ఉంచిన మాంసాన్ని మార్కెట్లోకి దింపినట్లు వీఎంసీ అధికారులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.



ఫ్రిజ్‌లో నిల్వ ఉంచిన మటన్

రెండు రోజుల్లో రూ.3 కోట్ల 50 లక్షల వ్యాపారం

కిలో చికెన్ రూ.200లు, కిలో మటన్ రూ.500ల వరకు ధరలు పలుకుతున్న నేపథ్యంలో ఈ కల్తీ, నిల్వ మాంసాల విక్రయాలతో కొందరు వ్యాపారులు లాభాలు గడించే ప్రయత్నం చేస్తున్నారు. కిలో మాంసంపై సరాసరి వ్యాపారం రూ. 350ల చొప్పున పరిగణించినా రెండ్రోజుల్లో రూ.3 కోట్ల 50 లక్షల వ్యాపారం జరిగే అవకాశముంది.



అపరిశుభ్ర వాతావరణంలో మాంసం విక్రయాలు

జన్మభూమి అంటే ఆషామాషీకాదు

- ప్రజలు, ప్రజాప్రతినిధుల భాగస్వామ్యం తప్పనిసరి
- ఊరి పండుగలా నిర్వహించాలి
- ప్రజలు ఆకట్టుకునేలా ప్రసంగాలు ఉండాలి
- సంక్షేమ కార్యక్రమాల పనితీరు వివరించాలి
- జన్మభూమి సమీక్ష సమావేశంలో మంత్రి ఉమా

విజయవాడ, డిసెంబరు31 (ఆంధ్రజ్యోతి) : జన్మభూమి అంటే అంటే ఆషామాషిగా నిర్వహించడం కాదని , తప్పనిసరిగా ప్రజలు, ప్రజాప్రతినిధుల భాగస్వామ్యం వుండాలని మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు ఆదేశించారు. విజయవాడలోని మంత్రి క్యాంపు కార్యాయలం వద్ద ఆదివారం మైలవరం నియోజకవర్గ అధికారులు, ప్రజాప్రతినిదులు, సర్పంచ్‌లు, జిల్లా స్థాయిలోని అన్ని శాఖల అధికారులతో సమావేశమయ్యారు. వారికి జన్మభూమి కార్యక్రమాన్ని ఎలా నిర్వహించాలి? ప్రజల భాగస్వామ్యం వుండాలనీ, ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకుని పనిచేయాలని కోరారు. గ్రామాల్లో జన్మభూమిని ఊరి పండుగలా నిర్వహించాలన్నారు. వివిధ శాఖల అధికారులు చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాల వివరాలను క్రోడీకరించి గ్రామ స్థాయిలో చేపట్టిన పథకాలను ప్రజలకు సమగ్రంగా చెప్పాలని ఆదేశించారు. గ్రామ సభల్లో అధికారులు తప్పని సరిగా పల్లె భాషలో మాట్లాడి ప్రజలను ఆకట్టుకునే విధంగా ప్రసంగాలు వుండాలన్నారు. డ్రోన్‌లు, రాకెట్ల సహాయంతో ఉపగ్రహం ద్వారా తక్కువ పెట్టుబడి, తక్కువ ఎరువుల వినియోగంతో అధిక దిగుబడి సాధించే విధానాలను ప్రజలకు తెలియజెప్పాల్సిన బాధ్యత వ్యవసాయ, ఇరిగేషన్, ఉద్యాన శాఖలు తీసుకోవాలని సూచించారు. సర్పంచ్‌లకు వున్న అధికారాలు రాష్ట్రపతి కంటే ఎక్కువ వున్నాయని గ్రామ దొరలకు సిమెంటు రోడ్లు వేయడంపై వున్నంత శ్రద్ధ చెత్త నుంచి సేంద్రియ ఎరువు తయారు చేయడంలో లేకపోవడం దురదృష్టమన్నారు. సీఎం టెక్నాలజీ అభివృద్ధికి చేస్తున్న కృషికి దేశ, విదేశాల నుంచి ప్రశంసలందుతుండగా ఇక్కడ మనం మాత్రం బాధ్యతా రాహిత్యంగా పని చేయడం విచారకరమన్నారు.



అధికారుల సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న దేవినేని ఉమా

జన్మభూమి పరిశీలనకు రెండు టీమ్‌లు

కలెక్టర్ లక్ష్మీకాంతం మాట్లాడుతూ సామాజిక, వ్యక్తిగత అభివృద్ధి జరిగి నప్పుడే రెండెంకల వృద్ధిలో జిల్లా ముందుంటుందన్నారు. జన్మభూమి తీరుతెన్నుల పరిశీలనకు రెండు టీమ్‌లను నియమించామన్నారు. డిస్కం విజయవాడ సర్కిల్ ఎస్ఈ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రూపాయి ఖర్చు లేకుండా రైతులకు ఉచితంగా 5 హెచ్‌పీ సబ్‌మెర్సిబుల్ మోటార్లు ఏర్పాటు చేస్తున్నామని దీని వల్ల ఇంటి వద్ద నుంచే మొబైల్ పోన్ సహాయంతో ఆఫ్, ఆన్ చేసే సౌఖర్యం యాప్ ద్వారా చేసుకోవచ్చునని తెలియజేశారు. మోటారును దొంగలు తీసుకెళ్లాలన్నా సెల్‌కు మెసేజ్ వస్తుందని తెలిపారు. త్వరలో 450 లైన్‌మన్ పోస్టులు భర్తీ చేయనున్నట్లు ప్రకటించారు. డీఎస్ఓ నాగేశ్వరరావు మాట్లాడుతూ జిల్లాలో త్వరలో 32 చంద్రన్న విలేజ్ మాల్స్ ఏర్పాటు చేసి ప్రజలకు నాణ్యమైన అన్ని రకాల సరకులను తక్కువ ధరకే అందించే బృహత్తర కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. ఆర్డీవో హరీష్ మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం, మైల వరం, జి.కొండూరు, కొండపల్లిలోని ప్రజలకు ఇంటి పట్టాలు క్రమబద్ధీకరించి పంపిణీ చేస్తామన్నారు. 388 జీవో ద్వారా ఆక్రమిత స్థలాల్లో ఇళ్లు నిర్మించుకున్న వారందరికీ ఇంటి పట్టాలు ఇవ్వనున్నామని చెప్పారు. అనంతరం వ్యవసాయంలో తక్కువ పెట్టుబడి, ఎరువుల వినియోగం తగ్గించడం, భూసార పరీక్షలు చేయడానికి ఆధునిక టెక్నాలజీతో మిలటరీ సిబ్బంది రూపొందించిన డ్రోన్, రాకెట్‌ల పని విధానాన్ని రైతులకు వివరించారు. ప్రయోగాత్మకంగా వెలగలేరులో ప్రారంభించి అనంతరం వచ్చిన పలితాలను రైతులకు తెలియజెప్పడానికి కొందరు యువకులకు శిక్షణ ఇస్తామని జియో ఏరియల్ సొల్యూషన్స్ సంస్థ ప్రతినిధి శ్రీధర్ చెప్పారు. అనంతరం మంత్రి దేవినేని ఉమా మహేశ్వరరావు కొందరు అధికారులకు వారి విభాగాలపై ప్రశ్నలు సంధించి సమాధానాలు రాబట్టారు. జడ్పీ చైర్ పర్సన్ గద్దె అనురాధ, ఎంపీపీలు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, జిల్లా, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

సంక్షిప్తం

మంత్రి రవీంద్ర, కొనకళ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు

మచిలీపట్నం, డిసెంబరు 31 : నూతన సంవత్సరంలో ప్రజలు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర, ఎంపీ కొనకళ్ల నారాయణ రావు, ఎమ్మెల్సీ బచ్చుల అర్జునుడు, జిల్లా కలెక్టర్ లక్ష్మీకాంతం జిల్లా ప్రజలకు ఆదివారం ఒక ప్రకటనలో శుభాకాంక్షలు తెలిపారు. 2018 సంవత్సరంలో జిల్లా ప్రగతిపథంలో పయనించాలన్నారు. జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు

దుర్గగుడిలో ఆర్ద్రోత్సవ కల్యాణోత్సవం



నటరాజస్వామికి ప్రత్యేక పూజ

వన్‌టౌన్ , డిసెంబర్ 31 : దుర్గామల్లేశ్వరస్వామి దేవస్థానం ప్రాంగణంలోని నటరాజస్వామి ఆలయంలో శివకామ సుందరీ సమేత నటరాజ స్వామి వారి (శివముక్కోటి) ఆర్ద్రోత్సవ కల్యాణోత్సవాలు ఆదివారం వైభవంగా ప్రారంభమయ్యాయి. ఉదయం 8.30 గంటలకు ఆలయ అర్చకులు శివ కామసుందరీ సమేత నటరాజస్వామికి మంగళ స్నానాలు చేయించి, వధూవరులుగా అలంకరించారు. సాయంత్రం మూడు గంటలకు అంకురార్పణ, మంటపారాధన, అగ్ని ప్రతిష్టాపన, బలిహరణ, నీరాజన మంత్ర, ఇతర పూజ కార్య క్రమాలు నిర్వహించారు.

అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా సీఎం కృషి

విద్యాధరపురం, డిసెంబర్ 31: అభివృద్ధి, సంక్షేమమే ప్రధానంగా 2017లో ఆంధ్రప్రదేశ్‌ను తీర్చిదిద్దడానికి సీఎం కృషి చేశారని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి లంకా దినకర్ అన్నారు. టీడీపీ కార్యాలయంలో ఆదివారం విలేకర్ల సమావేశం జరిగింది. ప్రపంచ ఖ్యాతిని చాటే విధంగా అమరావతి నిర్మాణానికి ఇప్పటికే తుది డిజైన్లు పూర్తయ్యాయని ఆయన చెప్పారు. 2018లో పూర్తిస్థాయిలో గాలేరు-నగరి, హంద్రీనీవా చివరిదశ పనులు, పురుషోత్తపట్నం, వెలుగోడు లాంటి మేజర్, మైనర్ 28 ప్రాజక్టులను పూర్తిచేసి అన్ని ప్రాంతాల సమగ్ర అభివృద్ధిని సుసాధ్యం చేయనున్నారని తెలిపారు. పారదర్శకతతో, జియో ట్యాగ్ విధానంతో, ఆధార్ నెంబర్ లింక్‌తో ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నట్లు ఆయన వివరించారు.

7న హిమోఫీలియా సొసైటీ చాప్టర్ సమావేశం

విజయవాడ, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): హిమోఫీలియా సొసైటీ విజయవాడ చాప్టర్ సమావేశం జనవరి 7వతేదీన మంగళగిరిలోని హిమోఫీలియా ఆస్పత్రిలో జరుగుతుందని కార్యదర్శి డాక్టర్ ఎం.బి.ఎస్.వి ప్రసాద్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశంలో డాక్టర్ మాగంటి ప్రసాద్ హిమోపిలియా వ్యాధిపై పూర్తి సమాచారాన్ని అందజేస్తారని తెలిపారు.

రక్త సంబంధాలు



Panditi
Meenakshi pavan
Senior Faculty

ప్రస్తుత పోటీ పరీక్షల్లో రక్తసంబంధాలపై మూడు లేదా నాలుగు ప్రశ్నలు తప్పనిసరిగా ఉంటున్నాయి. వివిధ ప్రశ్నల తీరును అభ్యర్థి సులువుగా అర్థంచేసుకొని స్పష్టమైన అవగాహన ఏర్పరచుకోవాలనే ఉద్దేశంతో ఈ టాపిక్‌కు సంబంధించి ఐదు విధాల ప్రశ్నలను, వివరణలను అందిస్తున్నాం. ఈ విభాగానికి సంబంధించిన ప్రశ్నల్లో అభ్యర్థి నూరు శాతం మార్కులు సాధించడానికి రక్త సంబంధాలపై (fundamentals) పూర్తి అవగాహన అవసరం. కొన్ని ముఖ్య ఫండమెంటల్స్‌ను ఈ దిగువ తెలియజేస్తున్నాం. అభ్యర్థి జాగ్రత్తగా అవగాహన చేసుకొని సమాధానాన్ని గుర్తించాలి.

ఫండమెంటల్స్

1. తల్లి సోదరుడు - మేనమామ
2. మేనమామ భార్య - అత్తయ్య
3. తండ్రి సోదరి - మేనత్త
4. మేనత్త భర్త - మామయ్య
5. భార్య లేక భర్త తండ్రి - మామగారు
6. భార్య లేదా భర్త తల్లి - అత్తగారు

ఈ ఆరు సంబంధాలు చాలా జాగ్రత్తగా గుర్తుపెట్టుకోవాలి.

తండ్రి సోదరుడు - పెదనాన్న లేదా చిన్నాన్న
తల్లి లేదా తండ్రి కుమారుడు - సోదరుడు
తల్లి లేదా తండ్రి కుమార్తె - సోదరి
తల్లి లేదా తండ్రి ఏకైక కుమారుడు - అతనే (Himself)
తల్లి లేదా తండ్రి ఏకైక కుమార్తె - ఆమెనే (Herself)
తల్లి తల్లి - అమ్మమ్మ
తండ్రి తల్లి - నాయనమ్మ
తల్లి సోదరి - పెద్దమ్మ లేదా చిన్నమ్మ లేదా పినతల్లి
కుమారుని భార్య - కోడలు
కుమార్తె భర్త - అల్లుడు
మేనత్త లేదా మేనమామ కుమారుడు - కజిన్
మేనత్త లేదా మేనమామ కుమార్తె - కజిన్
భర్త లేదా భార్య సోదరి -వదిన లేదా మరదలు
భర్త సోదరుడు - బావ లేదా మరిది
భార్య సోదరుడు - బావమరిది
అన్న భార్య - వదిన
తమ్ముని భార్య - మరదలు
సోదరి భర్త - బావ
మా తాతగారి ఏకైక కుమారుడు - తండ్రి
చెపుతున్న వ్యక్తి పురుషుడు అయినప్పుడు: సోదరి కొడుకు - మేనల్లుడు, సోదరి కూతురు - మేనకోడలు
చెపుతున్న వ్యక్తి స్త్రీ అయినప్పుడు: సోదరుడి కుమారుడు - మేనల్లుడు, సోదరుడి కుమార్తె - మేనకోడలు
మేనల్లుడు లేదా మేనకోడలి కుమారుడు - మనవడు
మేనల్లుడు లేదా మేనకోడలి కుమార్తె - మనుమరాలు

మోడల్ - 1

ఈ మోడల్‌కు సంబంధించిన ప్రశ్నలు డైరెక్ట్‌గా గాని అంటే ఫొటోలో ఉన్న వ్యక్తిని చూపిస్తూ, పార్కులో ఉన్న వ్యక్తిని చూపిస్తూ, రోడ్డుపై వెళుతున్న ఒక వ్యక్తిని చూపిస్తూ రేడియో వింటున్న వ్యక్తిని చూపిస్తూ అని ఈ విధంగా ఇన్ డైరెక్ట్‌గా గాని ఉంటాయి. కాబట్టి అభ్యర్థి చాల నిశితంగా పరిశీలిస్తూ అవగాహన చేసుకొని పూర్తిగా జాగ్రత్తగా సమాధానం గుర్తించాల్సి వుంటుంది.

1. ఫొటోలో గల ఒక వ్యక్తిని చూపిస్తూ అజయ్ ఇలా అంటున్నాడు, "అతను నా తల్లి భర్త కుమార్తెకు ఏకైక సోదరుని కుమారుడు" అయిన అజయ్‌కు ఫొటోలోని వ్యక్తి ఏమవుతాడు?

ఎ) తండ్రి బి) కుమారుడు
సి) సోదరుడు డి) ఎవరూకాదు

సమాధానం : (బి)

వివరణ : ప్రశ్నలో అతను అంటే ఫొటోలోని వ్యక్తిగాను, నా అంటే చెపుతున్న వ్యక్తి అజయ్‌గాను భావించాలి.
అతను నా తల్లి భర్త కుమార్తెకు ఏకైక సోదరుని కుమారుడు
నా తల్లి భర్త అంటే అజయ్ తల్లికి భర్త అంటే అజయ్ తండ్రి.
నాతల్లి భర్త కుమార్తె అంటే అజయ్ తండ్రికి కుమార్తె అంటే అజయ్‌కు సోదరి
నా తల్లి భర్త కుమార్తెకు ఏకైక సోదరుడు అంటే అజయ్ సోదరికి ఏకైక సోదరుడు అజయ్‌యే.
నా తల్లి భర్త కుమార్తెకు ఏకైక సోదరుని కుమారుడు అంటే అజయ్‌కు కుమారుడు
కాబట్టి ఫొటోలోని వ్యక్తి అజయ్‌కు కుమారుడు అవుతాడు.

2. అనిల్‌ను పరిచయం చేస్తూ సునీల్ ఇలా అంటున్నాడు, "అతను నా తండ్రి తల్లి ఏకైక కుమార్తెకు కుమారుడు" అయితే సునీల్‌కు అనిల్ ఏమవుతాడు?

ఎ) సోదరుడు బి) మేనల్లుడు
సి) కుమారుడు డి) కజిన్

సమాధానం : (డి)

వివరణ : అతను అంటే పరిచయం అవుతున్న వ్యక్తి అనిల్ నా అంటే పరిచయం చేస్తున్న వ్యక్తి సునీల్.
నా తండ్రి తల్లి అంటే సునీల్ తండ్రికి తల్లి అంటే సునీల్‌కు నాయనమ్మ
నా తండ్రి తల్లి ఏకైన కుమార్తె అంటే సునీల్ నాయనమ్మకు కుమార్తె అంటే సునీల్‌కు మేనత్త.
నా తండ్రి తల్లి ఏకైక కుమార్తెకు కుమారుడు అంటే సునీల్‌కు మేనత్త కుమారుడు అంటే కజిన్.
కాబట్టి సునీల్‌కు అనిల్ కజిన్ అవుతాడు.

3. రేడియో వింటున్న ఒక బాలుని చూపిస్తూ అవినాష్ ఇలా అంటున్నాడు, "అతను నా తల్లికి తల్లి కుమారునికి ఏకైక సోదరి భర్త కుమార్తెకు కుమారుడు" అయిన అవినాష్‌కు రేడియో వింటున్న వ్యక్తి ఏమవుతాడు?

ఎ) మేనల్లుడు బి) మనవడు
సి) సోదరుడు డి) కుమారుడు

సమాధానం : (ఎ)

వివరణ : అతను అంటే రేడియో వింటున్న బాలుడు. నా అంటే చెపుతున్న వ్యక్తి అవినాష్.
నా తల్లి తల్లి అంటే అవినాష్ తల్లికి తల్లి అంటే అవినాష్ అమ్మమ్మ.
నా తల్లి తల్లి కుమారుడు అంటే అవినాష్ అమ్మమ్మకు కుమారుడు అంటే అవినాష్‌కు మేనమామ.
నా తల్లి తల్లి కుమారుని ఏకైక సోదరి భర్త అంటే అవినాష్ మేనమామకు ఏకైకసోదరి అనగా అవినాష్ తల్లికి భర్త అనగా అవినాష్ తండ్రి.
నా తల్లికి తల్లి కుమారుని ఏకైక సోదరి భర్త కుమార్తెకు అనగా అవినాష్ తండ్రికి కుమార్తె అనగా అవినాష్‌కు సోదరి.
నా తల్లి తల్లి కుమారుని ఏకైక సోదరి భర్త కుమార్తెకు కుమారుడు అంటే అవినాష్‌కు సోదరి కుమారుడు అంటే అవినాష్‌కు మేనల్లుడు.
అవినాష్‌కు రేడియో వింటున్న వ్యక్తి మేనల్లుడు అవుతాడు.

4. ఫొటోలో ఉన్న ఒక వ్యక్తిని చూపిస్తూ నిశాంత్ ఇలా అంటున్నాడు, "అతను నా తండ్రి తల్లి భర్తకు ఏకైక కుమారుని సోదరి భర్త" అయితే నిశాంత్‌కు ఫొటోలోని వ్యక్తి ఏమవుతాడు?

ఎ) మేనమామ బి) మామయ్య
సి) మేనల్లుడు డి) బావ

సమాధానం : (బి)

వివరణ : అతను అంటే ఫొటోలోని వ్యక్తి నా అంటే చెపుతున్న వ్యక్తి నిశాంత్.
నా తండ్రి తల్లి అంటే నిశాంత్ తండ్రికి తల్లి అంటే నిశాంత్‌కు నాయనమ్మ.
నా తండ్రి తల్లి భర్త అంటే నిశాంత్ నాయనమ్మకు భర్త అంటే నిశాంత్‌కు తాతగారు.
నా తండ్రి తల్లి భర్తకు ఏకైక కుమారుడు అంటే నిశాంత్ తాతగారికి ఏకైక కుమారుడు అంటే నిశాంత్‌కు తండ్రి.
నా తండ్రి తల్లి భర్తకు ఏకైక కుమారుని సోదరి అంటే నిశాంత్ తండ్రికి సోదరి అంటే నిశాంత్‌కు మేనత్త.
నా తండ్రి తల్లి భర్తకు ఏకైక కుమారుని సోదరి భర్త అంటే నిశాంత్ మేనత్తకు భర్త అంటే నిశాంత్‌కు మామయ్య.
కాబట్టి నిశాంత్‌కు ఫొటోలోని వ్యక్తి మామయ్య అవుతాడు.

5. పార్కుకు వెళుతున్న ఒక వ్యక్తిని చూపిస్తూ నిరంజన్ ఇలా అంటున్నాడు, "అతను నా తండ్రి అత్త భర్తకు ఏకైక కుమారుని ఏకైక సోదరి భర్త" అయిన పార్కుకు వెళుతున్న వ్యక్తికి నిరంజన్ ఏమవుతారు?

ఎ) సోదరుడు బి) మేనల్లుడు
సి) కుమారుడు డి) అల్లుడు

సమాధానం : (సి)

వివరణ: అతను అంటే పార్కుకు వెళుతున్న వ్యక్తి నా అంటే చెపుతున్న వ్యక్తి నిరంజన్.
నా తండ్రి అత్త అంటే నిరంజన్ తండ్రికి అత్త అంటే నిరంజన్‌కు అమ్మమ్మ.
నా తండ్రి అత్త భర్తకు ఏకైక కుమారుడు అంటే నిరంజన్ అమ్మమ్మ భర్తకు ఏకైక కుమారుడు" అంటే నిరంజన్ తాతయ్యకు ఏకైక కుమారుడు అంటే నిరంజన్‌కు మేనమామ.
నా తండ్రి అత్త భర్తకు ఏకైక కుమారుని ఏకైక సోదరి భర్త అంటే నిరంజన్ మేనమామకు ఏకైక సోదరి భర్త" అంటే నిరంజన్ తల్లికి భర్త అంటే నిరంజన్‌కు తండ్రి.
అంటే నిరంజన్‌కు పార్కుకు వెళుతున్న వ్యక్తి తండ్రి ప్రశ్నలో పార్కుకు వెళుతున్న వ్యక్తికి నిరంజన్ ఏమవుతారు అని ఉంది. పార్కుకి వెళుతున్న వ్యక్తి నిరంజన్‌కు తండ్రి కాబట్టి అతనికి నిరంజన్ 'కుమారుడు" అవుతాడు.

రీజనింగ్

6. సినిమాకు వెళుతున్న ఒక వ్యక్తిని చూపిస్తూ సుష్మ ఇలా అంటున్నది. "అతను నా తండ్రి అత్త యొక్క ఏకైక కుమార్తెకు భర్త కుమారుడు". అయితే సుష్మకు సినిమాకు వెళుతున్న వ్యక్తి ఏమవుతారు?

ఎ) సోదరుడు బి) మేనల్లుడు
సి) బావ డి) కుమారుడు

సమాధానం : (ఎ)

వివరణ : అతను అంటే సినిమాకు వెళుతున్న వ్యక్తి నా అంటే చెపుతున్న వ్యక్తి సుష్మ.
నా తండ్రి అత్త అంటే సుష్మ తండ్రికి అత్త అంటే సుష్మకు అమ్మమ్మ.
నా తండ్రి అత్త ఏకైన కుమార్తె అంటే సుష్మ అమ్మమ్మకు ఏకైక కుమార్తె అంటే సుష్మకు తల్లి.
నా తండ్రి అత్త ఏకైక కుమార్తెకు భర్త అంటే సుష్మ తల్లికి భర్త అంటే సుష్మకు తండ్రి.
నా తండ్రి అత్త యొక్క ఏకైక కుమార్తెకు భర్త కుమారుడు అంటే సుష్మ తండ్రికి కుమారుడు అంటే సుష్మకు సోదరుడు అవుతాడు.

7. వేదికపై ఉన్న మహిళను పరిచయం చేస్తూ అనుపమ్ ఇలా అంటున్నాడు, "ఆమె కుమారునికి తండ్రి నా తండ్రికి ఏకైన కుమారుడు" అయితే అనుపమ్‌కు వేదికపై ఉన్న మహిళ ఏమవుతారు?

ఎ) మేనకోడలు బి) సోదరి
సి) భార్య డి) కుమార్తె

సమాధానం : (సి)

వివరణ :ఆమె అంటే వేదికపై ఉన్న మహిళ నా అంటే చెపుతున్న వ్యక్తి అనుపమ్.
ఆమె కుమారునికి తండ్రి అంటే ఆమెకు భర్త.
ఆమె కుమారునికి తండ్రి నా తండ్రికి ఏకైక కుమారుడు.
ఆమెకు భర్త అనుపమ్ తండ్రికి ఏకైక కుమారుడు అంటే అనుపమే
ఆమెకు భర్త అనుపమే. కాబట్టి అనుపమ్‌కు ఆమె అంటే వేదికపై ఉన్న మహిళ భార్య అవుతుంది.

8. ఒక మహిళను పరిచయం చేస్తూ మోహన్ ఇలా అంటున్నాడు, "ఆమె నా తండ్రి భార్యకు ఏకైక కుమారుని భార్య కుమారునికి భార్య" అయితే ఆ మహిళకు మోహన్ ఏమవుతాడు?

ఎ) మేనమామ బి) తాతగారు
సి) భర్త డి) మామగారు

సమాధానం : (డి)

వివరణ: ఆమె అంటే మహిళ. నా అంటే చెపుతున్న వ్యక్తి మోహన్.
నా తండ్రి భార్య అంటే మోహన్ తండ్రికి భార్య అంటూ మోహన్‌కు తల్లి.
నా తండ్రి భార్యకు ఏకైక కుమారుడు అంటే మోహన్ తల్లికి ఏకైక కుమారుడు అంటే మోహనే.
నా తండ్రి భార్యకు ఏకైక కుమారుని భార్య అంటే మోహన్‌కు భార్య
నా తండ్రి భార్యకు ఏకైన కుమారుని భార్య కుమారుడు అంటే మోహన్ భార్యకు కుమారుడు అంటే మోహన్ కుమారుడు.
నా తండ్రి భార్యకు ఏకైక కుమారుని భార్య కుమారునికి భార్య అంటే మోహన్ కుమారునికి భార్య అంటే మోహన్‌కే కోడలు. మోహన్‌కు ఆమె కోడలు అవుతుంది. ప్రశ్నలో ఆ మహిళకు మోహన్ ఏమవుతారు అని ఉంది. కాబట్టి ఆమెకు మోహన్ మామగారు అవుతారు.

9. విక్రమ్‌ను పరిచయం చేస్తూ ఉష ఇలా అంటున్నది, " అతను నా సోదరులలో ఒక సోదరునికి ఏకైక కుమారుడు" అయితే ఉషకు విక్రమ్ ఏమవుతాడు?

ఎ) కుమారుడు (బి) మేనల్లుడు
సి) అల్లుడు డి) మనుమడు

సమాధానం : (బి)

వివరణ: అతను అంటే విక్రమ్
నా అంటే చెబుతున్న వ్యక్తి
నా సోదరులలో ఒక సోదరుడు అంటే ఉష సోదరులలో ఒక సోదరుడు అంటే ఉషకు సోదరుడే
నా సోదరులలో ఒక సోదరునికి ఏకైక కుమారుడు అంటే ఉషకు సోదరుని కుమారుడు అంటే ఉషకు మేనల్లుడు.

అడ్మిషన్స్

ఎన్‌టీఆర్ హెల్త్ వర్సిటీ

విజయవాడలోని డాక్టర్ ఎన్‌టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పిహెచ్‌డీ కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
విభాగాలు: మోడ్రన్ మెడిసిన్, డెంటల్ సైన్సెస్, ఆయుష్, ఫిజియోథెరపీ, నర్సింగ్, నేచురోపతి, అలైడ్ సైన్సెస్.
అర్హత: సంబంధిత విభాగంలో మాస్టర్స్ డిగ్రీ.
దరఖాస్తు విధానం: ఆఫ్‌లైన్
చివరి తేదీ: 2018 జనవరి 20
చిరునామా: Convener, Ph.D. Admissions - 2017-18, Dr. NTR University of Health Sciences, Vijayawada.
వెబ్‌సైట్:http://ntruhs.ap.nic.in/Admissions/2017/phd/PhDNotification2017.htm

ఎఫ్‌టిఐఐ & ఎస్‌ఆర్‌ఎఫ్‌టిఐ జెఇటి-2018

కోల్‌కతాలోని ఫిల్మ్ & టెలివిజన్ ఆఫ్ ఇండియా(పుణె), సత్యజిత్‌రే ఫిల్మ్ & టెలివిజన్ ఇన్‌స్టిట్యూట్(కోల్‌కతా) సంయుక్త ఆధ్వర్యంలో వివిధ కోర్సుల్లో ప్రవేశాలకు దరఖాస్తులు కోరుతున్నాయి.

జాయింట్ ఎంట్రెన్స్ టెస్ట్(జెఇటి)-2018

ఫిల్మ్ కోర్సులు
విభాగాలు: డైరెక్షన్ & స్క్రీన్‌ప్లే రైటింగ్, సినిమాటోగ్రఫీ, ఎడిటింగ్, సౌండ్ రికార్డింగ్ & సౌండ్ డిజైన్, ఆర్ట్ డైరెక్షన్ & ప్రొడక్షన్ డిజైన్, యాక్టింగ్, ఫీచర్ ఫిల్మ్ స్క్రీన్‌ప్లే రైటింగ్, ప్రొడక్షన్ - ఫిల్మ్ &టెలివిజన్, యానిమేషన్ సినిమా.

టీవీ కోర్సులు
విభాగాలు: డైరెక్షన్ - ప్రొడక్షన్ ఫర్ ఎలక్ట్రానిక్ & డిజిటల్ మీడియా, ఎలక్ట్రానిక్ సినిమాటోగ్రఫీ, వీడియో ఎడిటింగ్, సౌండ్ రికార్డింగ్ & టెలివిజన్ ఇంజనీరింగ్, ఎలక్ట్రానిక్ & డిజిటల్ మీడియా మేనేజ్‌మెంట్, రైటింగ్ ఫర్ ఎలక్ట్రానిక్ & డిజిటల్ మీడియా.
దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ ద్వారా
చివరి తేదీ: 2018 జనవరి 25
వెబ్‌సైట్: http://www.ftiindia.com/admission.html

Define population and community

CHAPTER-13

ECOLOGICAL ADAPTATIONS, SUCCESSION AND ECOLOGICAL SERVICES

VERY SHORT ANSWER TYPE QUESTIONS [2 MARKS]

1. **Climax stage is achieved quickly in secondary succession as compared to primary succession. Why ?**

Ans. Some soil or sediment is present in secondary succession.

2. **Among bryophytes, lichens and ferns which one is a pioneer species in a xeric succession ?**

Ans. Lichens are pioneer species.

3. **Give any two examples of xerarch succession.**

Ans. Newly cooled larva, bare rock, desert.

4. **Name the type of land plants that can tolerate the salinities of the sea.**

Ans. Halophytes Ex: Rhizophora, Avicenia

5. **Define heliophytes and sciophytes. Name a plant from your locality that is either heliophyte or sciophyte.**

Ans. Plants which grow in direct sunlight are called heliophytes Ex : Tridax, grass Plants which grow in shady places are called sciophytes Ex : Ferns, Mosses

6. **Define population and community.**

Ans. Population : It is a group of similar individuals belonging to the same species found in an area.
Community : It is an assemblage of all the populations (belonging to different species) occurring in an area.

7. **Define communities. Who classified plant communities into hydrophytes, mesophytes and xerophytes ?**

Ans. 1. Community : An assemblage of all populations (belonging to different species) occurring in an area is called community.
2. Warming classified palnt communities into hydrophytes, mesophytes and xerophytes.

8. **Hydrophytes show reduced xylem. Why ?**

Ans. In hydrophytes, the absorption of water takes place through all over the surface of the plant body. So xylem is reduced.

SHORT ANSWER TYPE QUESTIONS [4 MARKS]

1. **What are hydrophytes? Briefly discuss the different kinds of hydrophytes with examples ?**

Ans. Plant growing in water or in very wet conditions are called hydrophytes.
Hydrophytes are 5 types based on the way of developing in water.
1. Free floating hydrophytes : They float freely on water. They have no contact with soil. Ex : Pistia, Lemna, Salvinia.
2. Rooted hydrophytes with floating leaves : Roots of these plants are fixed in mud. Leaves have long petioles and float on water surface. Ex : Nelumbo, Nymphaea and Victoria regia.
3. Submerged suepended hydrophytes : These are not rooted. But they are completely submerged and suspended in water. Ex : Hydrilla, and Utricularia
4. Submerged rooted hydrophytes : They are rooted at the bottom of the pond and remain submerged in water. Ex : Vallisneria
5. Amphibious plants : They live partly in air and partly in water. Ex : , Limnophila, Sagittaria and Typha

2. **Enumerate the morphological adaptations of hydrophytes.**

Ans. Morphological adaptations in hydrophytes :
1) Roots may be absent or poorty developed.
2) In some plants submerged leaves compensate for roots.
3) Root caps are usually absent. However in some amphibious plants which grow in mud, roots

Jr. Inter Botany

are well developed with distinct root caps.
4) In some plants, root caps are replaced by root pockets.
5) Roots, if present, are generally fibrous, adventitious, reduced in length, unbranched or poorly branched.
6) Stem is long, slender and flexible.
7) Leaves are thin, and either long and ribbon - shaped or long and linear or finely dissected.
8) Floating leaves are large and flat with their upper surfaces coated with tax.

3. **List out the anatomical adaptations of hydrophytes.**

Ans. Anatomical Adaptations :
1) Cuticle is totally absent in the submerged parts of the plants. It may be present as very fine film on the surface of parts that are exposed to atmosphere.
2) Thin walled epidermal cells help in absorption and assimilation by having chloroplasts.
3) Stomata are totally absent in submerged forms or non - functioinal as in Potamogeton.
4) The floating leaves of Nelumbo possess stomata only on the upper surface (epistomatous).
5) Mechanical tissues like collenchyma and sclerenchyma are absent, because the plants are not exposed to stress and strain.
6) Water is absorbed through all over the surface of plant body, so the xylem is poorly developed. But phloem is relatively better developed.
7) Aerenchyma present in all parts of all hydrophytes, provides buoyancy.



Y.Somaprasad Reddy
Senior Faculty

4. **Write a brief account on classification of xerophytes.**

Ans. Plants growing in water deficient or physiologically dry habitats are called xerophytes.
Xerophytes are 3 types based on their morphology, physiology and life cycle pattern.
1. Ephemerals : These are annuals which complete their life cycle within 6 - 8 weeks. They are also called drought evaders or drought escapers. Ex : Tribulus
2. Succulents : These are drought avoiding plants. They absorb large amounts of water during rainy season and store in their parts in the form of mucilage. Those parts become fleshy and succulent. Stored water is used during dry periods.
Eg : (a) Root succulents - Asparagus;
(b) Stem succulents - Opuntia;
(c) Leaf succulents - Bryophyllum, Aloe
3. Non succulents - These are true xerophytes. These are perennial and withstand prolonged period of drought. Eg : Casuarina, Nerium.

5. **Enumerate the morphological adaptations of xerophytes.**

Ans. Morphological adaptations in xerophytes :
1) Roots are long with extensive branching spread over wide areas.
2) Root hairs and root caps are very well developed.
3) Stems are usually covered by hairs and or waxy coatings.
4) Stems are stunted, woody, hard and covered with thick bark.
5) Leaves are very much reduced, small, scale like and some times modified into spines to reduce the rate of transpiration.

6. **Give in detail the anatomical adaptations shown by xerophytes.**

Ans. Anatomical adaptations :
1) Epidermis is covered by thick cuticle to reduce transpiration.
2) Epidermal cells are thick walled and may have silica crystals.
3) Multilayered (multiple) epidermis is present as leaves of Nerium.
4) Leaves and stem of Calotropis consists of waxy coating.
5) Stomata are generally confined to lower epidermis of leaves (hypostomatous) and present in pits (sunken stomata) linked with hairs. Eg : Nerium.
6) Mesophyll in leaves is very well differentiated into palisade and spongy parenchyma.
7) Mechanical tissues are very well developed.
8) Vascular tissues are very well developed.

Scholarship Alert

Lok Sabha Research Fellowships 2018-19

Category: National
Description: To enthuse researchers with the opportunity to undertake research of high standards on parliamentary themes, Lok Sabha Secretariat is offering fellowships for two-years in the same.
Eligibility: The applying candidate should not be less than 25 years and not more than 70 years of age on the last date of application, with post- graduation degree in any social science discipline with outstanding research publications and academic record in any discipline related to parliamentary studies or expert in his or her area of interest.
Prizes & Rewards:INR 10L will be given for writing books and contingency grant of INR 50K for purchase of journals, books, stationaries, travel and other relate expenses. The grant will be given in installments upon satisfactory progress of the project.
Last Date to Apply: January 10, 2018
Application: Applications can be sent online as well as via post to The Director, Lok Sabha Secretariat, Room No. F-121, Parliamentary Library Building, New Delhi-110001.
Short Source URL: http://www.b4s.in/AJ/LSR3

Vel Tech Mahatma Gandhi National Merit Scholarship 2018

Category: National
Description: Students planning to pursue their higher education after class 12who are meritorious and have proven their caliber with academic excellence are invited under this scholarship to avail financial assistance for hassle-free continuation of their studies. The candidate will have to appear in the VTUEEE examination.
Eligibility: Students having cleared class 12 or appearing for the same in the coming examination of 2018 can apply for this scholarship.
Prizes & Rewards: Toppers of PCM and BPC will get 100% tuition fee waiver. Students who secure more than 95% will get 75% waiver in tuition fee, 90-94.9% scorers will get 50% waiver in tuition fee, 80- 89.9% will be given 25% scholarship towards their tuition fee and the ones who score between 70- 79.9% will be eligible for 10% off on tuition fee. Top rank holders will get varying tuition fee waiver based on their position in VTUEEExamination.
Last Date to Apply: January 15, 2018
Application: Application can be submitted online.
Short Source URL: http://www.b4s.in/AJ/VTM1

Humanities and Social Sciences Scholarship, IIT Gandhinagar 2018



Category: National
Description: Indian Institute of Technology, Gandhinagar is accepting applications for scholarships for M.A. in Humanities and Social Sciences. This is offered to provide critical ability to approach the world and its challenges.
Eligibility: Candidate holding graduation degree or waiting for their results of final year from any discipline, but secure 55% or equivalent in GPA or CPI in graduation to be eligible for this scholarship.
Prizes & Rewards: Candidates securing a seat will receive INR 5000 p.m., travel grant of up to INR 60K and hostel accommodation on sharing basis. Candidates belonging to reservation category can also apply based on the guidelines of UGC or Supreme Court of India.
Last Date to Apply: January 15, 2018
Application: Applications can be made online only.
Short Source URL: http://www.b4s.in/AJ/HAS3

Courtesy: www.buddy4study.com

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 1, 2, 3

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): ప్రముఖుల సహకారంతో విద్యా సంస్థలతో పనులు పూర్తి చేస్తారు. ఏజెంట్లు, రిప్రజెంటేటివ్‌లు, బోధనారంగానికి చెందిన వారికి ప్రోత్సాహకరం. ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు. ఒక వార్త కలవరపెడుతుంది.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): విద్య, ప్రయాణాలకు అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. వ్యూహాత్మకంగా వ్యవహరించి ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. సమావేశాలకు ఏర్పాట్లు చేసుకుంటారు. సంకల్ప సిద్ధికి అధికంగా శ్రమించాలి.

మిథునరాశి: (మే21-జూన్21): నిర్ణయాలను సమీక్షించుకుంటారు. పెట్టుబడులు, బీమా, మ్యూచువల్ ఫండ్ వ్యవహారాలపై నిర్ణయానికి వస్తారు. ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపించాలి. విలువైన వస్తువులు కొనుగోలులో జాగ్రత్త అవసరం.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): రాజకీయాలు, సినిమా, టెలివిజన్ రంగాల వారికి ప్రోత్సాహకరం. బంధుమిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. భాగస్వామి వ్యవహారశైలి ఆవేదన కలిగిస్తుంది. ఆధ్యాత్మిక, సాహితీ ప్రముఖుల్ని కలుసుకుంటారు.

సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): వృత్తిపరమైన సమావేశాలలో కొన్ని ఇబ్బందులు ఎదురవుతాయి. హోటల్, ఆస్పత్రులు, బ్యాంకులు, సహకార సంఘాల ఉద్యోగులకు ఆర్థికంగా ప్రోత్సాహకరం. విందు వినోదాలకు ఖర్చులు అధికం.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): వృత్తి, వ్యాపారాల్లో సృజనాత్మకంగా వ్యవహరించి సత్ఫలితాలు సాధిస్తారు. ప్రముఖులను కలుసుకుంటారు. పదవులు లభిస్తాయి. సంకల్ప సిద్ధికి అధికంగా శ్రమించాలి. చిన్నారుల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): విద్యాసంస్థల్లో ప్రవేశానికి ఏర్పాట్లు చేసుకుంటారు. ప్రయాణాలు, సమావేశాలకు అనుకూలం. కీలక సమాచారం అందుకుంటారు. రియల్‌ఎస్టేట్, ఫర్నిచర్ రంగాల వారు ఆచితూచి వ్యవహరించాలి.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ఫీజులు, స్టేషనరీ కొనుగోలుకు నిధులు సర్దుబాటవుతాయి. పెట్టుడులకు సంబంధించిన సమాచారం సేకరిస్తారు. సన్నిహితుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపించాలి. పూర్వమిత్రులను కలుసుకుంటారు.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): ప్రియతముల కోసం విలువైన వస్తువులు సేకరిస్తారు. స్పెక్యులేషన్లు, పెట్టుబడుల్లో నిదానం అవసరం. భాగస్వామ్యాలు లాభిస్తాయి. పందాలు, పోటీల్లో విజయం సాధిస్తారు. వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొంటారు.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): కొత్త ప్రాజెక్టుల గురించి ఆలోచిస్తారు. వైద్యం, యోగ, ధ్యానాలు, ఆహార నియమాలపై దృష్టి పెడతారు. వృత్తి, వ్యాపారాలకు సంబంధించి కీలక నిర్ణయాలకు తగిన సమయం కాదు.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): విద్యార్థులకు శుభప్రదం. విదేశీ విద్య కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. దీర్ఘకాలిక పెట్టుబడులపై దృష్టి సారిస్తారు. ప్రియతములకు సంబంధించిన సమాచారం కలవరం కలిగిస్తుంది.

మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): భూమి లావాదేవీలకు అనుకూలం, నిర్మాణరంగం వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. బంధుమిత్రుల కలయికతో ఇంట్లో సందడి నెలకొంటుంది. సమావేశాలు, ప్రదర్శనలకు ఏర్పాట్లలో అసౌకర్యం కలగవచ్చు.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

సిటీ డైరీ

సమ్మేళనరం
విషయం : విరాట్ సమ్మేళనం
సమయం : ఉదయం 5.00 గం.కు
వేదిక : విజయరాజేశ్వరీ దేవి ఆలయం, పెదపులిపాక

ప్రారంభం
విషయం : పుస్తక మహోత్సవం ప్రారంభం
సమయం : ఉదయం 10.30 గం.కు
వేదిక : స్వరాజ్య మైదానం

సభ
విషయం : పుస్తక మహోత్సవ ప్రారంభ సభ
సమయం : ఉదయం 11.00 గం.కు
వేదిక : తుమ్మలపల్లి కళాక్షేత్రం

సాహిత్య వేదిక
విషయం : సాహిత్య వేదికపై కార్యక్రమాలు
సమయం : సాయంత్రం 5.00 గం.కు
వేదిక : పుస్తక మహోత్సవం, స్వరాజ్య మైదానం

ఆరాధనోత్సవాలు
విషయం : త్యాగరాజ ఆరాధనోత్సవాలు ప్రారంభం
సమయం : సాయంత్రం 6.00గం.కు
వేదిక : సంగీత కళాశాల దుర్గాపురం

నాటకోత్సవాలు
విషయం : మహతి నాటకోత్సవాలు ప్రారంభం
సమయం : సాయంత్రం 6.00 గం.కు
వేదిక : సిద్ధార్థ కళాపీఠం, మొగల్రాజపురం

నగర కమిషనర్ నూతన సంవత్సర శుభాకాంక్షలు

కార్పొరేషన్, డిసెంబరు 31 : ప్రజలకు నగర పాలక సంస్థ కమిషనర్ జె.నివాస్ ఆదివారం ఒక ప్రకటనలో నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా విజయవాడ నగరాన్ని స్వచ్ఛ నగరంగా తీర్చిదిద్దడంలో ప్రజలు భాగస్వాములు కావాలని ఆయన ఈ సందర్భంగా కోరారు.

ఆర్ట్ ఆఫ్ లివింగ్ శిక్షణ తరగతులు రేపటి నుంచి

విజయవాడ, డిసెంబరు 31 : ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఆరు రోజుల హేపినెస్ ప్రోగ్రామ్ శిక్షణతరగతులు ఈనెల రెండో తేదీ నుంచి ఏడో తేదీ వరకు ఉదయం 5.30 నుంచి 8.30 గంటల వరకు, జిమ్ బిల్డింగ్ రెండో లైను, మనోర్ ఫుడ్ ప్లాజా ఎదురుగా, శ్యామ్‌నగర్, సాయంత్రం ఆరు నుంచి రాత్రి తొమ్మిది గంటల వరకు నలందా విద్యానికేతన్, ప్రైమరీ స్కూల్ బిల్డింగ్, రిజిస్ట్రార్ ఆఫీసు రోడ్డు, బెంజ్‌సర్కిల్‌లో నిర్వహించనున్నట్లు ఆర్ట్ ఆఫ్ లివింగ్ టీచర్ దండు శ్రీనివాసరాజు ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇతర వివరాలకు 94401 37201, 94408 20508 నెంబర్లను సంప్రదించాలని వివరించారు.



సమావేశానికి హాజరైన రాష్ట్ర క్రికెట్ కార్యదర్శి అరుణ్‌కుమార్, కేడీసీఏ కార్యదర్శి ఎల్లారావు, పక్కన మార్పులు చేసిన తరువాత క్రికెట్ క్రీడా మైదానం

క్రికెట్ ప్రాంగణం పునరుద్ధరణ

విజయవాడ స్పోర్ట్స్, డిసెంబరు 31 : రాష్ట్ర క్రికెట్ అసోసియేషన్ అందించిన రూ.25 లక్షల నిధులతో ఇందిరాగాంధీ స్టేడియంలోని క్రికెట్ క్రీడా ప్రాంగణాన్ని పునరుద్ధరించనున్నట్లు క్రికెట్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి సిహెచ్.అరుణ్‌కుమార్ పేర్కొన్నారు. ఒకేసారి నెట్‌లో 160మంది ప్రాక్టీస్ చేసే విధంగా ఎనిమిది పిచ్‌లను, అందులో ఆరు గ్రాస్ టర్ఫ్‌లను ఒక ఆర్చోటర్ఫ్‌ను, ఒక సిమెంట్ టర్ఫ్‌ను నిర్మించేందుకు సన్నాహాలు సిద్ధం చేశామని ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరించారు. ఐజీఎం స్టేడియంలో ఇంతకుముందు ఉన్న ప్రాక్టీస్ నెట్స్‌లను ఉన్న దాని కంటే ఎత్తు పెంచి రెన్యువెట్ చేశామన్నారు. ఎనిమిది మంది శిక్షకులు, ఒక ట్రైనర్‌ను కేడీసీఏ అందుబాటులో ఉంచనున్నట్లు పేర్కొన్నారు. ఇందిరాగాంధీ స్టేడియంలో పునరుద్ధరణ కార్యక్రమాన్ని నర్సాపురం ఎంపీ గోకరాజు గంగరాజు సోమవారం ఉదయం ఏడు గంటలకు ప్రారంభిస్తారని వెల్లడించారు. సమావేశంలో కేడీసీఏ కార్యదర్శి ఎల్లారావు, జాయింట్ సెక్రటరీ బి.బాబ్జీ, కేడీసీఏ ట్రెజరర్ మోహన్, పలువురు శిక్షకులు, అడ్మినిస్ట్రేటర్లు పాల్గొన్నారు.

మోపిదేవి ఆలయం కిటకిట

మోపిదేవి, డిసెంబరు 31 : మోపిదేవిలోని సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయం భక్తులతో కిటకిటలాడింది. ఆది వారం ప్రత్యేకత కావటంతో రాష్ట్రంలోని పలు ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులు స్వామి దర్శనం కోసం బారులు తీరారు. నాగపుట్టలో పాలు పోసి స్వామిని దర్శించుకుని విశేష పూజలు జరిపారు. ఆలయ ప్రాంగణంలోని నాగవల్లి వృక్షం వద్ద ముడుపులు కట్టి మొక్కుబడులు చెల్లించుకున్నారు. ఈవో ఎం.శారదాకు మారి ఆధ్వర్యంలో ఆలయ ఉద్యోగులు భక్తులకు అవసరమైన ఏర్పాట్లు పర్యవేక్షించారు.

సినిమా గైడ్

అలంకార్	2 కంట్రీస్
అన్నపూర్ణ	హలో
అప్సర	ఎంసీఏ
శ్రీదుర్గాకళామందిర్	కొండవీటి సింహం
జయరామ్	ప్రాజెక్ట్ జడ్
కళ్యాణచక్రవర్తి	టెన్
కపర్ధి	ఒక్కక్షణం
నవరంగ్	జ్యూమంజి
నీలిమ	2 కంట్రీస్
రాజ్	ఒక్కక్షణం/2 కంట్రీస్
రామ్‌గోపాల్	ఒక్కక్షణం
రాజకుమారి	హలో
రాఘవేంద్ర	ఒక్కక్షణం
స్వర్ణప్యాలెస్	2 కంట్రీస్
శకుంతల	జ్యూమంజి
శైలజ	జ్యూమంజి
శ్రీనివాసమహల్	ఒక్కక్షణం
స్వాతి	ఎంసీఏ
సౌమ్య	ఎంసీఏ
వెంకటేశ్వరప్యాలెస్	ప్రాజెక్ట్ జడ్
వెంకటస్వర్ణ ప్యాలెస్	ఒక్కక్షణం
యువరాజ్	జ్యూమంజి/హలో/ఎంసీఏ

పాయకాపురం

రవీంద్ర సినిమాస్	ఒక్కక్షణం/ఎంసీఏ/ హలో/2 కంట్రీస్
స్వర్ణలక్ష్మి	ఒక్కక్షణం
శ్రీవెంకటేశ్వరడీలక్స్	2 కంట్రీస్

పటమట

దుర్గామహల్	2 కంట్రీస్
రామకృష్ణ	గంధర్వులు
వినాయక్	ఎంసీఏ
విజయలక్ష్మి (కానూరు)	ఒక్కక్షణం

పోరంకి

బాలాజీ సినీవిల్లా	హలో
వెంకటకృష్ణ	ఎంసీఏ
శ్రీనివాస	ఒక్కక్షణం

కంకిపాడు

శ్రీవిజయలక్ష్మి	ఎంసీఏ
శ్రీచంద్ర	ఒక్కక్షణం
శ్రీరామచంద్ర	2 కంట్రీస్

గన్నవరం

శాంతి	హలో
శ్రీవెంకటేశ్వర	ఎంసీఏ

ఇబ్రహీంపట్నం

బాలాజీ	ఎంసీఏ
శ్రీ స్వర్ణ సినీమ్యాక్స్	హలో
శివకృష్ణ(కొండపల్లి)	ఒక్కక్షణం

ఊర్వశి ఐనాక్స్: 2 కంట్రీస్, ఒక్కక్షణం, హలో, ఎంసీఏ **మీరజ్ సినిమాస్:** 2 కంట్రీస్, ఒక్కక్షణం, హలో, ఎంసీఏ, జ్యూమంజి, **పై స్క్రీన్స్:** 2 కంట్రీస్, ఒక్కక్షణం, హలో, ఎంసీఏ **పీవీఆర్ సినిమాస్:** 2 కంట్రీస్, ఒక్కక్షణం, హలో, ఎంసీఏ, టైగర్ జిందాహై, జ్యూమంజి **క్యాపిటల్ సినిమాస్:** 2 కంట్రీస్, ఒక్కక్షణం, హలో, ఎంసీఏ, జ్యూమంజి, మళ్లీ రావా, టైగర్ జిందాహై, ఖోఖో, ది గ్రేటెస్ట్ షోమాన్, **ఎల్ఈపీఎల్ ఐనాక్స్:** 2 కంట్రీస్, ఒక్కక్షణం, హలో, ఎంసీఏ, జ్యూమంజి, టైగర్ జిందాహై

బ్రాయిలర్ ధరలు

అమరావతి (రూపాయల్లో)

బ్రాయిలర్ బర్డ్	96, 104, 115
చికెన్ విత్ స్కిన్	184
చికెన్ స్కిన్‌లెస్	194

వెన్‌కాబ్ (రూపాయల్లో)

ఫారం ధర	91
రిటైల్ ధర	106
చికెన్ విత్ స్కిన్	148
చికెన్‌స్కిన్‌లెస్	175

నెక్ కోడిగుడ్ల ధర

విజయవాడ జోన్ రైతు ధర

రూ. 3.65

బులియన్

బిస్కెట్ (100 గ్రా)	రూ.3,04,500
బిస్కెట్ బంగారం	
22 క్యారెట్లు (10గ్రా)	రూ.28,300
వెండి (కిలో)	రూ.40,200
వెండి (10 గ్రా)	రూ.402



విజేతలైన విద్యార్థులతో ప్రిన్సిపల్, సిబ్బంది

రాష్ట్ర స్థాయి పోటీల్లో గుడ్లవల్లేరు బాలికల ప్రతిభ

గుడ్లవల్లేరు, డిసెంబరు 31 : రాష్ట్ర స్థాయి 22వ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ పోటీల్లో గుడ్లవల్లేరు పాలిటెక్నిక్ విద్యార్థినిలు బాలికల స్పోర్ట్స్ ఓవరాల్ చాంపియన్‌షిప్ కైవసం చేసుకున్నట్టు ప్రిన్సిపాల్ ఎన్.ఎస్.ఎస్.వి.రామాంజనేయులు ఆదివారం తెలిపారు. రాష్ట్ర స్థాయి సాంకేతిక విద్యామండలి ఆధ్వర్యంలో అంతర్ పాలిటెక్నిక్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ డిసెంబరు 28 నుంచి 30వరకు ఒంగోలు పేస్ ఇంజనీరింగ్ కాలేజీలో నిర్వహించగా, గుడ్లవేల్లరు పాలిటెక్నిక్ విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించి సౌత్‌జోన్ పోటీలకు అర్హత సాధించారన్నారు. బాలికల స్పోర్ట్స్ ఓవరాల్ చాంపియన్ షిప్‌ను కైవసం చేసుకోవడం తమ విద్యార్థుల ప్రతిభకు, పోటీతత్వానికి అధ్యాపకుల శిక్షణకు నిదర్శనమన్నారు.

బాలుర విభాగంలో వాలీబాల్ విన్నర్స్, బాల్ బ్యాడ్మింటన్, టేబుల్ టెన్నిస్ డబుల్స్ రన్నర్స్‌గా నిలిచినట్టు తెలిపారు.

బాలికల విభాగంలో జె.గాయత్రి 400 మీటర్లలో తృతీయ, 800 మీటర్లలో ద్వితీయ స్థానాలు సాధించగా జి.సింధు లాంగ్‌జంప్‌లో ప్రథమస్థానం సాధించి బాలికల వ్యక్తిగత స్పోర్ట్స్ ఓవరాల్ చాంపియన్‌షిప్‌తో పాలిటెక్నిక్ తరపున రాష్ట్ర స్థాయి విజయాన్ని కైవసం చేసుకున్నట్టు రామాంజనేయులు తెలిపారు.

దేహదారుఢ్యానికి క్రీడలు దోహదం

- ముగిసిన జూనియర్ కళాశాలల అథ్లెటిక్స్
- శాప్ కోచ్ వినాయక ప్రసాద్

విజయవాడ స్పోర్ట్స్, డిసెంబరు 31 : క్రీడలు దేహదారుఢ్యానికి దోహదం కలిగిస్తాయని శాప్ అథ్లెటిక్స్ కోచ్ డి.వినాయకప్రసాద్ అన్నారు. జిల్లా జూనియర్ కళాశాలల గేమ్స్ అండ్ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రెండు రోజులు నగరంలోని వీపీ సిద్ధార్థ పబ్లిక్ స్కూల్ మైదానంలో నిర్వహించిన జూనియర్ కళాశాల అథ్లెటిక్స్ చాంపియన్ షిప్ పోటీలు ఆదివారంతో ముగిశాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిద్ధార్థ జూనియర్ కళాశాల డైరెక్టర్ మండవ సాంబశివరావు, శాప్ అథ్లెటిక్స్ కోచ్ డి.వినాయకప్రసాద్ పాల్గొని క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. పోటీల్లో పీబీ సిద్ధార్థ జూనియర్ కళాశాల జట్టు విశేష ప్రతిభ కనబరిచి బాలుర విభాగంలో చాంపియన్ షిప్ కైవసం చేసుకుంది. వ్యక్తిగత చాంపియన్‌గా ఉయ్యూరుకు చెందిన విద్యార్థి ఐ.శివకుమార్, బాలికల వ్యక్తిగత చాంపియన్‌గా సిద్ధార్థ మహిళా కళాశాల విద్యార్థిని డి.జ్యోతికశ్రీ నిలిచారు. పీబీ సిద్ధార్థ కళాశాల డైరెక్టర్ ఎం.సాంబశివరావు మాట్లాడారు. కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్లు, మేనేజర్లు, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎం.సంజీవరెడ్డి పాల్గొని క్రీడాకారులకు అభినందనలు తెలిపారు.

విజేతల వివరాలు :

డిస్కస్‌త్రో విభాగంలో ఎన్ఎన్ఆర్వి అపూర్వ (ఎస్‌డీఎంఎస్ఎం కళాశాల, విజయవాడ) ప్రథమ స్థానం, వి.సుష్మ (ఎస్‌డిఎంఎస్ఎస్ కళాశాల, విజయవాడ) ద్వితీయ, ఎస్.శ్రీవల్లిక (ఉయ్యూరు) తృతీయ స్థానం పొందారు. **జావలిన్ విభాగంలో** వి.సుష్మ (ఎస్‌డీఎంఎస్ఎస్ కళాశాల, విజయవాడ) ద్వితీయ స్థానం, ఎస్.శ్రీవల్లి (ఉయ్యూరు) తృతీయ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. **200 మీటర్ల విభాగం**లో డి.జ్యోతికశ్రీ (ఎస్‌డీఎంఎం కళాశాల, విజయవాడ) ప్రథమ, జి.ఎన్.వి.ఎస్.ఎస్.మౌనిక (ఎస్‌డీఎంఎం కళాశాల, విజయవాడ) ద్వితీయ, జె.లక్ష్మి (సిద్ధార్థ కళాశాల, విజయవాడ) తృతీయ స్థానం సాధించారు. **హైజంప్‌లో** ఎం.అనూష (ఎస్‌డీఎంఎస్‌కె, విజయవాడ) ప్రథమ, టి.పద్మ ప్రణీత (ఎస్‌డీఎంఎస్‌కె, విజయవాడ) ద్వితీయ, ఎం.యామిని (ఎల్ఏజే కళాశాల, మచిలీపట్నం) తృతీయ స్థానం చేసుకున్నారు. **1500 మీటర్ల విభాగంలో** ఆర్.అలేఖ్య (ఎస్‌డీఎంఎస్ఎస్ కళాశాల, విజయవాడ) ప్రథమ, బి.లహరి (శారదా కళాశాల, విజయవాడ) ద్వితీయ, జె.లక్ష్మి (ఏజీ అండ్ ఎస్‌జీఎస్ఎం కళాశాల, ఉయ్యూరు) తృతీయ స్థానాలు సాధించారు. 4X100 మీటర్ల విభాగంలో ఎస్‌డీఎంఎస్ఎం కళాశాల విజయవాడ, ప్రథమ, ఎల్ఏజీజేసీ, మచిలీపట్నం ద్వితీయ, ఏజీ అండ్ ఎస్‌జీఎస్ఎం సిద్ధార్థ కళాశాల, ఉయ్యూరు తృతీయ స్థానాల్లో నిలిచాయి. వ్యక్తిగత చాంపియన్ షిప్‌లో డి.జ్యోతికశ్రీ ఎస్‌డీఎంఎస్ఎం కళాశాల, విజయవాడ జట్టు నిలిచింది.


చాంపియన్ షిప్‌ను అందుకుంటున్న పీబీ సిద్ధార్థ కళాశాల క్రీడాకారులు


నూతన సంవత్సర
శుభాకాంక్షలు
మాకు అత్యంత ఆప్తులు
శ్రేయోభిలాషి,
మాజీ శాసనసభ్యులు
గౌ॥శ్రీ మల్లాది విష్ణువర్ధన్
(విష్ణు) గారికి
నూతన సంవత్సర
శుభాకాంక్షలు
చించినాడ దుర్గారావు
వైసీపీ నగర ప్రధాన కార్యదర్శి


V-GUARD
POLYCAB
Crompton
orient electric
POWERPACK
Capri
OM ELECTRICALS
11-25-85, Main Road, Samarangam Chowk,VJA-1.
Ph: 0866-2566212 Cell 98481 14105, 98488 69549


నూతన సంవత్సర మరియు సంక్రాంతి
శుభాకాంక్షలు 2018
బాలకృష్ణ గారి అభిమానులకు,
మిత్రులకు, శ్రేయోభిలాషులకు
నూతన సంవత్సర
మరియు సంక్రాంతి
శుభాకాంక్షలు..
తాతినేని సురేంద్ర
బాలకృష్ణ ఫ్యాన్స్


2018 Happy Year Year 2018
VIJAYAWADA SUPER SPECIALITY
PHYSIOTHERAPY HOSPITAL
Bang Shopping Mall, Dr. Ramachandra Rao Road,
Suryaraopet, Vijayawada-520 002.
Dr. V.B. RAJENDRA PRASAD
MPT (Ortho), MHA, MIAP
PAIN MANAGEMENT HOSPITAL
For Appointment by : 0866-2435125, 92460 34456
OP Timings : 8.00 AM to 8.00 PM


నూతన సంవత్సర శుభాకాంక్షలతో
FLATS FOR SALE
నిడమానూరు, హైవే ప్రక్కన,
ఢిల్లీ పబ్లిక్ స్కూల్ దగ్గరలో
గ్రామ పంచాయితీ ఆఫీస్ వెనుక
శ్రీ రాజరాజేశ్వరి రెసిడెన్సీ నందు
2BHK, 3BHK, CRDA
అప్రూవల్‌తో Full Finishble
Flats గృహ ప్రవేశమునకు
సిద్ధంగా ఉన్నవి అమ్మకం
శ్రీ రాజరాజేశ్వరి రెసిడెన్సీ
ఢిల్లీ పబ్లిక్ స్కూల్ దగ్గర, హైవే ప్రక్కన నిడమానూరు
99120 30774
98499 13676


నూతన
సంవత్సర
శుభాకాంక్షలు
గన్నవరం శాసనసభ్యులు
డా॥ వల్లభనేని వంశీమోహన్ గారికి
మరియు నిడమానూరు
గ్రామ ప్రజలకు, రైతులకు
నూతన సంవత్సర
శుభాకాంక్షలు...
అయినంపూడి వెంకటేశ్వరరావు
పి.ఎ.సి.ఎస్ అధ్యక్షులు, నిడమానూరు
గ్రామ టి.డి.పి. అధ్యక్షులు, నిడమానూరు


Happy New Year -2018
ENERGISE
BY
duroflex STORE
READY FOR TOMORROW
Bedsheets and 2 Pillows free with your mattress purchase
Nilkamal
MATTRESS & FURNITURE
BAJAJ FINSERV
Bajaj Finance Available 0% EMI
శ్రీ వెంకటేశ్వర ట్రేడర్స్
Opp: ధనలక్ష్మి బ్యాంక్, ఏలూరురోడ్, గవర్నరుపేట,
విజయవాడ-2. సెల్: 80080 91369


నూతన సంవత్సర
శుభాకాంక్షలతో...
అందరికీ అందుబాటు ధరలో స్వగృహం
గౌ॥ప్రధానమంత్రి, గౌ॥ముఖ్యమంత్రి గారి ఆశయానికి
పవన్ బిల్డర్స్ & డెవలపర్స్ సంకల్పం.
గౌ॥శ్రీ నరేంద్రమోడీ
ప్రధానమంత్రి
గౌ॥శ్రీ చంద్రబాబు నాయుడు
ముఖ్యమంత్రి
1BHK
₹9,90,000 - 450 SFT
(Super Build Up Area)
2BHK
₹18,70,000 - 850 SFT
(Super Build Up Area)
3BHK
₹29,00,000 - 1320 SFT
(Super Build Up Area)
పై ధరలు సంక్రాంతి వరకు బుకింగ్స్‌పై మాత్రమే
NH-5 కి 1.2 కి.మీ. దూరంలో గూడవల్లి - వేల్పూరు
రోడ్డును ఆనుకొని 2 ఎకరాలల్లో...
'A' కన్వెన్షన్ హాల్‌లో జనవరి 5,6,7 తేదీల్లో
జరిగే (CREDAI) ప్రాపర్టీ షోలో
మా స్టాల్ నెం.16 ను సందర్శించండి.
98481 73110, 93946 26067,
91609 06566, 98851 83346
OUR COMPLETED PROJECTS
Pavan Builders & Developers
T&C APPLY
ముఖ్య గమనిక : సొంత ఇంటి యజమాని కావాలనుకుంటున్నారా?
సరిపడేంత డబ్బు లేదని ఆలోచిస్తున్నారా? సొంత ఇంటిని పొందేందుకు
సులువైన మార్గాన్ని సూచిస్తాం. రండి. సంప్రదించండి.
శ్రీ మైనేని సాయిబాబు M.D
మాచే విజయవంతంగా పూర్తి చేయబడిన ప్రాజెక్ట్స్
మొత్తం చదరపు అడుగులు- 10,49,645 చ॥అ
కమర్షియల్ - 8,21,805 చ॥అ
రెసిడెన్షియల్ - 2,29,840 చ॥అ
సామాజిక బాధ్యత - మా ఆశయం
• పవన్ ఛారిటబుల్ ట్రస్టు ద్వారా వృద్ధ అనాథలకు ఆశ్రయం.
• కేసరపల్లిలోని దుర్గాపురం గ్రామం యంపిపి స్కూల్ అభివృద్ధి, సౌకర్యం కల్పన.
• వన మహోత్సవంలో భాగంగా రూ. 4లక్షలకు పైగా వెచ్చించి 2 వేలకు పైగా మొక్కలు నాటడం జరిగింది.
• RERA ACTకి లోబడి.
PAVAN
BULIDERS & DEVELOPERS
www.pavanbuilders.in
pavanbuildersvja@gmail.com

జోగుతూ... తూగుతూ.. మద్యమా.. మజాకా

హనుమాన్ జంక్షన్ రూరల్, డిసెంబర్ 31: ముందు బాబులు మందు తాగితే తమనే మరిచిపోతున్నారు. తాగి ఎక్కడ పడిపోతున్నారో, దేనికింద దూరిపోతున్నారో తెలియని పరిస్థితి ఆదివారం మధ్యాహ్నం హనుమాన్‌జంక్షన్‌లో చిత్తుగా తాగి ఓ లారీకిందకు దూరి చక్రం కింద పడిపోయాడు. చూసిన వారంతా మద్యం అంటే ఇదే మరి.



లారీ కింద పడలేదు.. మద్యం మత్తులో...

తండ్రి కంటే పోలవరం టెండర్లే జగన్‌కు ఎక్కువ

టీడీపీ నేత చలసాని ఆరోపణ

హనుమాన్‌జంక్షన్, డిసెంబరు 31: తండ్రి వై.ఎస్ రాజశేఖర్‌రెడ్డి కనిపించటం లేదని, ఒకపక్క టి.విల్లో వార్తలు వస్తుంటే, దాన్ని పట్టించుకోకుండా పోలవరం టెండర్లు అప్‌లోడ్ చేసేపనిలో జగన్‌మోహన్‌రెడ్డి నిమగ్నమయ్యాడని, జిల్లా తెలుగురైతు అధ్యక్షుడు, విజయ పాలసమితి డైరెక్టర్ చలసాని ఆంజనేయులు ఆరోపించారు. ఆదివారం సాయంత్రం హనుమాన్ జంక్షన్‌లో ఆయన విలేకరులతో మాట్లాడారు. 2009 సెప్టెంబర్ 2వ తేదీ ఉదయం 9గంటల సమయంలో అప్పటి ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి ప్రయాణిస్తున్న హెలికాప్టర్ కనిపించటం లేదని, రాష్ట్రమంతటా టీవీలు ఘోషిస్తున్నా అవేమి పట్టించుకోకుండా 11 గంటల సమయంలో పోలవరం హైడ్రో పవర్‌స్టేషన్ టెండర్ల కోసం అప్‌లోడ్ చేసే పనిలో జగన్ నిమగ్నమైయ్యాడని తన దగ్గర ఆధారాలు ఉన్నాయని చలసాని చెప్పారు. వై.ఎస్ రాజశేఖర్‌రెడ్డి ఆత్మగా చెప్పుకునే కేవీపీ రామచంద్రరావు, జగన్‌మోహన్‌రెడ్డిలు ఇద్దరు అత్యంత దారుణమైన వ్యక్తులని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ నాడు పోలవరం ప్రాజెక్టులో వాటాలు ఢిల్లీ, కాంగ్రెస్‌పెద్దలతో కుదరకపోవడం వల్లే జగన్‌మోహన్‌రెడ్డి వేరే పార్టీపెట్టాడని ఆరోపించారు. పోలవరం, పట్టిసీమ ప్రాజెక్టులకు వ్యతిరేఖంగా పనిచేస్తున్న జగన్‌మోహన్‌రెడ్డి, కేవీపీ రామచంద్రరావులకు పోలవరం ప్రాజెక్టు గురించి మాట్లాడే నైతిక అర్హతలేదన్నారు. ప్రతి సోమవారం పోలవరం ప్రాజెక్టు నిర్మాణ పనులను పర్యవేక్షిస్తున్న సీఎం చంద్రబాబు నాయుడు, జలవనరుల శాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావులను విమర్శించే అర్హత జగన్‌కు లేదన్నారు.


జగన్ దాఖలు చేసిన టెండర్ ప్రతిని చూపుతున్న చలసాని

ఆత్మగౌరవ దీక్షల్లో ఫ్యాన్సీ డ్రెస్ పోటీలు

హనుమాన్‌జంక్షన్, డిసెంబరు 31: ఆత్మగౌరవ దీక్షల్లో భాగంగా ఆదివారం పలు విద్యాసంస్థలకు చెందిన విద్యార్థులకు ఫ్యాన్సీడ్రస్ పోటీలు నిర్వహించారు. బాపులపాడు సర్పంచ్ కాకాని అరుణ ఆధ్వర్యంలో జరిగిన ఈ పోటీల్లో బాలికలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం జంక్షన్‌లో ద్విచక్రవాహనాల ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కలపాల లక్ష్మి, సుధాకర్, సయ్యద్‌మక్బూల్, గారపాటి విజయలక్ష్మి, కడవకొల్లు నాగరాజు పాల్గొన్నారు.

రేపు నాయీ బ్రాహ్మణ చైతన్యయాత్ర

హనుమాన్‌జంక్షన్, డిసెంబరు 31: రాష్ట్రవ్యాప్త నాయీబ్రాహ్మణ చైతన్య యాత్ర మంగళవారం హనుమాన్‌జంక్షన్ చేరుకుంటుందని, నాయిబ్రాహ్మణ సేవాసంఘం నాయకుడు మేడూరిచంటి తెలిపారు. మంగళవారం మధ్యాహ్నం 3 గంటలకు కాకాని కల్యాణమండపంలో జరిగే బహిరంగసభ జరుగుతుందన్నారు.

నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే వంశీ శుభాకాంక్షలు

గన్నవరం డిసెంబర్ 31: నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే డాక్టర్ వల్లభనేని వంశీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. 2018లో అందరికీ శుభాలు కలగాలని, ఆయురారోగ్యాలతో జీవితం గడపాలని ఆకాంక్షించారు.


వెలమ సంక్షేమ సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను సంఘం ప్రతినిధులు, డిప్యూటీ మేయర్ గోగుల రమణ ఆవిష్కరణ అనంతరం వృద్ధులకు పింఛన్లు అందచేస్తున్న సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు

తాండ్ర పాపారాయుడు విగ్రహాల ఏర్పాటుకు సహకరిస్తా

- పేదలకు వెలమ సంక్షేమ సంఘం పింఛన్లు ఇవ్వడం హర్షణీయం
- సంఘ క్యాలెండర్ ఆవిష్కరణ సభలో ఎమ్మెల్యే బొండా ఉమా

అజిత్‌సింగ్‌నగర్, డిసెంబరు 31: వెనుకబడిన వర్గాలకు చెందిన వెలమలు తమ కులంలోని పేదలైన వృద్దులు, దివ్యాంగులు 80 మందికి ప్రతి నెల రూ.500 పింఛన్ను దాతల సహకారంతో అందించడం అభినందనీయమని సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు హర్షం వ్యక్తం చేశారు. అజిత్‌సింగ్‌నగర్ ఆంధ్రపత్రిక కాలనీలోని వెలమ సంక్షేమ సంఘం కార్యాలయంలో ఆదివారం జరిగిన 2018 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. క్యాలెండర్ ఆవిష్కరణ, సంఘం ప్రతి నెల అందించే పింఛన్లను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. తాండ్ర పాపారాయుడు, రేచర్ల బ్రహ్మనాయుడు విగ్రహాలను సెంట్రల్ నియోజకవర్గంలో ఏర్పాటు చేయడానికి తన వంతు సంపూర్ణ సహకారం అందిస్తానని స్పష్టం చేశారు. ఒక నెల పింఛన్లను 80 మందికి అందించిన పెదపాడు మండలం వీరమ్మకుంట ఎంపీటీసీ మరడాని రవిని ఎమ్మెల్యే సత్కరించారు. డిప్యూటీ మేయర్ గోగుల వెంకటరమణారావు మాట్లాడుతూ విద్య, వైద్యం, సంక్షేమ కార్యక్రమాలను సంఘం మహోద్యమంలా కొనసాగించాలని పిలుపునిచ్చారు. సంఘం అధ్యక్షుడు మూకల అప్పారావు కార్యక్రమానకి అధ్యక్షత వహించారు. ప్రధాన కార్యదర్శి డాక్టర్ కిరణ్‌కుమార్ మాట్లాడుతూ భోగి రోజున ఆది వెలమ సంఘంతో కలసి మహిళలకు ముగ్గుల పోటీలను నిర్వహించనున్నట్లు తెలిపారు. కోశాధికారి గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ 24 మందితో ప్రారంభమైన పింఛన్ పంపిణీ 85 మందికి చేరడం సంతోషమని, ఇందుకు సహకరిస్తున్న దాతలకు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో సంఘం గౌరవాధ్యక్షుడు ఘంటా శ్రీనివాసరావు, రంభప్రసాద్, రుత్తల అప్పలస్వామి, దాసరి శ్రీనివాసరావు, రాజుల అప్పలనాయుడు, సూర్యనారాయణ, పాండురంగారావు, ఘంటా నారాయణరావు, పూర్ణచంద్రరావు, సుబ్బారావు, చింతకాయల నాగ, రుత్తల వెంకటేశ్వరరావు, మహిళా నాయకులు అనురాధ, రుత్తల శ్రీలక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు.

నున్న పంచాయతీలో నూతన సంవత్సర వేడుకలు

నున్న (విజయవాడ రూరల్), డిసెంబరు 31: నున్న పంచాయతీలో నూతన సంవత్సర వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. సర్పంచ్ చాంబర్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సర్పంచ్ కర్రె విజయ కుమార్ కేక్ కట్‌చేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ జీతం శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. గ్రామంలో అభివృద్ధి పనులను ప్రణాళికా బద్ధంగా చేసున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ బొంతు శ్రీనివాసరెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు తాడంకి రాజారావు, వార్డు సభ్యుడు ప్రభు, జన్మభూమి కమిటీ సభ్యుడు సుబ్రహ్మణ్యం, టీడీపీ మండల ప్రచార కార్యదర్శి అంగజాల హనుమా, పార్టీ నాయకులు సాధం శ్రీనివాసరావు, బి.హెచ్. శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మైనార్టీ సంఘం అధ్యక్షుడు ఎం.డి.ఫిజా

మౌజన్ హంతకులను శిక్షించాలి

గంగూరు (పెనమలూరు), డిసెంబరు 31: రాజమండ్రి మసీదులో మౌజన్ ఫారుఖ్‌ను దారుణంగా హత్య చేసిన నిందితులను ప్రభుత్వం కఠినంగా శిక్షించాలని మైనార్టీ సంఘం అధ్యక్షుడు ఎం.డి.ఫిజా డిమాండ్ చేశారు. గంగూరు కార్యాల యంలో మైనార్టీ సంఘ సభ్యుల సమావేశం ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళితులు, ముస్లింలు, క్రైస్తవులపై రోజురోజుకూ దాడులు పెరిగిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. నవంబరు 26న కర్నూలు జిల్లా నంద్యాల పట్టణంలో మసీదు కూల్చివేతకు పాల్పడిన శ్రీశైలం ఎమ్మెల్యే అనుచరులు మసీదు పవిత్రతకు భంగం కలిగించారన్నారు. పవిత్ర గ్రంథాలను తగలబెట్టిన ఉన్మాదులను ప్రభుత్వం శిక్షించాలని డిమాండ్ చేశారు. సంఘ నాయకులు సలాద్దీన్, అబ్దుల్ గని, అజయ్, దాదా తదితరులు పాల్గొన్నారు.



కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే బోడె ప్రసాద్

ప్రతి కార్యకర్త క్రమశిక్షణతో పనిచేయాలి

పెనమలూరు, డిసెంబరు 31: నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే బోడె ప్రసాద్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కానూరు అశోక్‌నగర్‌లో పార్టీ రాష్ట్ర నాయకుడు వెలగపూడి శంకరబాబు కార్యాలయంలో ఆదివారం ఎమ్మెల్యే కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కొత్త సంవత్సరంలో టీడీపీని మరింత బలోపేతం చేసేందుకు శక్తివంచన లేకుండా కృషి చేయాలన్నారు. ప్రతి కార్యకర్త క్రమశిక్షణతో పనిచేయాలని సూచించారు. నాయకులు కోయా ఆనందప్రసాద్, షేక్ బుజ్జి, అన్నపూర్ణ, మొక్కపాటి శ్రీనివాసరావు, కణజం వెంకటేశ్వరరావు, బన్నీ, దోనేపూడి రవికిరణ్, పూర్ణయ్య, కాకి రమేష్ పాల్గొన్నారు.

20 మంది జూదరుల అరెస్టు

పెనమలూరు, డిసెంబరు 31: యనమలకుదురు, కానూరు గ్రామాల్లో జూదరులపై ఎస్సై దుర్గామహేశ్వరరావు ఆదివారం దాడులు చేసి 20 మందిని అరెస్టు చేశారు. యనమలకుదురులో 14 మందిని అదుపు లోకి తీసుకొని రూ.3920, బైక్‌లు, పది సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. కానూరులో ఆరుగురు జూదరులను అదుపులోకి తీసుకొని రెండు సెల్‌ఫోన్లు, రెండు బైక్‌లు, రూ.6950 స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

భవనంపై నుంచి కిందపడి తాపీ కార్మికుడి మృతి

యనమలకుదురు (పెనమలూరు), డిసెంబరు 31: బహుళ అంతస్థుల భవనంపై నుంచి కిందపడి తాపీ కార్మికుడు మృతి చెందాడు. పోలీసుల కథనం ప్రకారం శ్రీకాకుళం జిల్లా బొబ్బిలికి చెందిన పప్పుల సూర్యనారాయణ (35) యనమలకుదురులో తాపీ పనులు చేస్తూ జీవి స్తున్నాడు. రెండో అంతస్థులో పరదా కట్టి ఊడుస్తుండగా కర్ర విరిగిపోవడంతో భవనంపైనుంచి కిందపడి తీవ్రంగా గాయపడ్డాడు. ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. పోలీసులు కేసు నమోదు చేశారు.

బైక్ ఢీకొని రిక్షా కార్మికుడి మృతి

పోరంకి (పెనమలూరు), డిసెంబరు 31: పోరంకిలో బందరు రోడ్డుపై జరిగిన ప్రమాదంలో రిక్షా కార్మికుడు మృతి చెందాడు. పోలీసుల కథనం ప్రకారం బాగాల లక్ష్మా ప్లాట్ ఫాం రిక్షా తొక్కుతూ జీవిస్తున్నాడు. శనివారం రాత్రి ఇంటికి వస్తుండగా బైక్ ఢీకొంది. ఈ ప్రమాదంలో తీ వ్రంగా గాయపడిన లక్ష్మను ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందాడు. పోలీసులు కేసు నమోదు చేశారు.




ఆత్మగౌరవ దీక్ష ర్యాలీలో పాల్గొన్న మండల ప్రత్యేక అధికారి వెంకటరమణారెడ్డి

ఆత్మగౌరవ దీక్షను విజయవంతం చేయాలి

కంకిపాడు, డిసెంబరు 31: ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఆత్మగౌరవ దీక్షలో అధికారులు పాల్గొని విజయవంతం చేయాలని మండల ప్రత్యేకాధికారి వెంకటరమణారెడ్డి అన్నారు. కంకిపాడులో ఆదివారం చేపట్టిన ర్యాలీలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా రమణారెడ్డి మాట్లాడుతూ వ్యక్తిగత మరుగుదొడ్ల వినియోగంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. ప్రతి ఒక్కరికీ వ్యక్తిగత మరుగుదొడ్లు ఉండాలన్న లక్ష్యంతో ప్రభుత్వం రూ.15 వేలు అందించిందన్నారు. ప్రతి ఒక్కరూ బహిరంగ మల విసర్జనను నిషేధించాలని కోరారు. ఈవో ఐ.సుధాకర్, సిబ్బంది దుర్గా ప్రసాద్, కూర్మారావు, మురళి తదితరులు పాల్గొన్నారు.







ఉయ్యూరులో నగర సంకీర్తన

ఉయ్యూరు, డిసెంబరు 31: ధనుర్మాసాన్ని పురస్కరించుకుని శ్రీ విష్ణాలయంలో ప్రతిరోజు భక్తులు నగర సంకీర్తనను భక్తిప్రపత్తులతో నిర్వహిస్తున్నారు. వేకువజాము నుంచి భక్తిగీతాలు ఆలపిస్తూ వీధి వీధిన తిరిగి స్వామివారికి కానుకలు సేకరిస్తున్నారు. ఈ విధంగా సేకరించిన వాటిని ఆలయంలో అప్పగించి సంక్రాంతి రోజున జరిగే వేడుకలో ఉపయోగించడం అనవాయితీగా వస్తుంది. పదో వార్డు కౌన్సిలర్ బొబ్బిలి నాగరాజు తదితరులు నగర సంకీర్తనలో పాల్గొంటున్నారు.





స్వామియే శరణమయ్యప్ప



వన్‌టౌన్ : పాతబస్తీలోని భ్రమరాంబ మల్లేశ్వరస్వామి ఆలయ ప్రాంగణం ఆదివారం అయ్యప్ప దీక్షాధారులతో కిటకిటలాడింది. ప్రధాన అర్చకుడు కె.మురళీధర్ నంబూద్రితో ఇరుముడులు కట్టించుకోవటానికి అయ్యప్పలు వచ్చారు. ఏర్పాట్లను కేవీఎన్‌వీడీవీ ప్రసాద్ పర్యవేక్షించారు.

సండే.. సందడే సందడి..



సినీగీతాలకు అదరగొట్టే స్టెప్పులేస్తున్న యువత



విద్యార్థినుల నృత్య ప్రదర్శన

- వాకర్స్ క్లబ్ ఆధ్వర్యాన ఆనంద ఆదివారం
- చిన్నారులు, యువత కేరింత



చిన్నారుల డ్యాన్స్ అదుర్స్



కేక్ కట్ చేస్తున్న నిర్వాహకులు



పాల్గొన్న వాకర్లు

చిట్టినగర్, డిసెంబరు 31 : కేఎల్‌రావు పార్కులో.. ఆదివారం.. యువత, చిన్నారులు సందడి సందడి చేశారు. ఆట పాటలతో కేరింతలు కొట్టారు. వివిధ నృత్య ప్రదర్శనలు, సినీగీతాలతో అదరహో అనిపించారు. అబ్దుల్ కలాం వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యాన ఆదివారం ఉదయం కె.ఎల్.రావు పార్కులో హ్యాపీ సండే, నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్పొరేటర్ గుర్రం కనకదుర్గ, లయన్స్ దారా కరుణ శ్రీ, కొత్తపేట సీఐ దుర్గారావు, ఏడీహెచ్ ప్రదీప్‌కుమార్, టీడీపీ నగర ఉపాధ్యక్షుడు గుర్రం కొండ, 31వ డివిజన్ అధ్యక్షుడు నాగోతి రామారావు కేక్ కట్ చేసి వాకర్స్ అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. కనకదుర్గ మాట్లాడుతూ ఇలాంటి హ్యాపీ సండే కార్యక్రమాలు అందరినీ ఆనందింపజేస్తాయన్నారు. ఏడీహెచ్ ప్రదీప్‌కుమార్ మాట్లాడుతూ పార్కుకు నూతన శోభ సంతరించుకుందని, రోజు రోజుకూ సందర్శకులు పెరుగుతున్నారన్నారు. సంక్రాంతి లోపు వాటర్ ఫౌంటెన్లకు మరమ్మతులు చేసి అందుబాటులోకి తెస్తామన్నారు. అనంతరం పార్కుకు వచ్చే వాకర్లకు అల్పాహారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు బి.విజయ్‌కుమార్, బి.శివకుమార్ పట్నాయక్, కోశాధికారి వి.వి.శ్రీనివాసులు నాయుడు, కార్యదర్శులు ఎ.దేవి, సుకన్య, ఉపాధ్యక్షుడు రమేష్, శ్రీనివాస్, అసోసియేషన్ గౌరవ సలహాదారులు వేముల వెంకట్రావు, సభ్యుడు సాయి పాల్గొన్నారు.

సంక్షిప్తం

కొత్తవత్సర కళ



కేదారేశ్వరపేట(పాత రాజరాజేశ్వరిపేట), డిసెంబరు 31 : నూతన సంవత్సరం పురస్కరించుకుని పాతరాజ రాజేశ్వరిపేట, కేదారేశ్వరపేట, పెజ్జోనిపేట, పూర్ణానందంపేటలో అడుగడుగునా కేకులను విక్రయించారు. కొన్నిచోట్ల కేక్‌తోపాటు ఉచితంగా శీతల పానీయం సీసా ఇచ్చారు. మహిళలు ముగ్గులు వేయడానికి రంగులు కొనుగోలు చేశారు.

తడిచెత్త, పొడిచెత్తపై అవగాహన అవసరం



విద్యాధరపురం : ప్రతి ఒక్కరికీ తడి, పొడి చెత్తపై అవగాహన ఉండాలని మునిసిపల్ కమిషనర్ జె.నివాస్ అన్నారు. విద్యాధరపురంలోని తాజ్ మసీదు రోడ్డులో ఆదివారం స్వచ్ఛాంధ్రలో భాగంగా తడి, పొడి చెత్తపై స్థానికులకు అవగాహన కల్పించారు. కార్పొరేటర్ హరిబాబు ఆధ్వర్యాన జరిగిన కార్యక్రమంలో వీఎంసీ కమిషనర్ నివాస్ పాల్గొన్నారు. కార్యక్రమంలో స్థానిక నేతలు పాల్గొన్నారు.

● **వించిపేట :** పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఏసీ చంద్ర శేఖర్ తెలిపారు. ఖాదర్ సెంటర్ వద్ద శానిటరీ ఇన్‌స్పెక్టర్ కె. కృష్ణ ఆధ్వర్యంలో తడిచెత్త పొడి చెత్త బుట్టలను ఆదివారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ గాదె ఆదిలక్ష్మి, సిబ్బంది పాల్గొన్నారు.

గోతులమయం



వించిపేట : ఎర్రకట్ట కింద ఫోర్మెన్ బంగళా రోడ్డు గోతులమయంగా కనిపిస్తోంది. రెండు, మూడు నెలలుగా పరిస్థితి ఇలాగే ఉంది. పంజా సెంటర్ నుంచి చిట్టినగర్, పాలఫ్యాక్టరీకి వెళ్లే ద్విచక్ర వాహనచోదకులు ఇటుగా ప్రయాణిస్తుంటారు. ఇక్కడ డ్రెయిన్ పొంగి రోడ్డుపైకి మురుగు చేరుతోంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రోడ్డు బాగు చేయించాల్సి ఉంది.

క్రైస్తవులు ఓర్పు, సహనంతో జీవించాలి

- ఘనంగా తిరు కుటుంబ మహోత్సవం



సమష్టి దివ్యబలిపూజను సమర్పిస్తున్న ఫాదర్లు పసల థామస్, మరియదాసు

పెజ్జోనిపేట (పాత రాజరాజేశ్వరిపేట), డిసెంబరు31 : ప్రేమ, దయ, ఓర్పు, సహనంతో జీవించే క్రైస్తవ కుటుంబాలపై ప్రభువు దీవెనలు మెండుగా ఉంటాయని విజయవాడ సోషల్ సర్వీస్ సొసైటీ డైరెక్టర్ ఫాదర్ పసల థామస్ అన్నారు. పెజ్జోనిపేటలోని మోక్షా రోపణ (ఆర్‌సీఎం) దేవాలయంలో తిరు కుటుంబ మహోత్సవం ఆదివారం ఘనంగా జరిగింది. ఫాదర్ మాట్లాడుతూ దేవునిపై భయ భక్తులు ప్రదర్శిస్తే అతని మార్గంలో నడిచేవారు ధన్యులవు తారన్నారు.

ప్రతి కుటుంబాన్ని క్రైస్తవ విలువలపై స్థాపించు కోవాలని సూచించారు. అనంతరం సమష్టి దివ్యబలి పూజను సమర్పించారు. కార్యక్రమంలో పెజ్జోనిపేట విచారణ ఫాదర్ మరియదాసు, సహాయ ఫాదర్, సంఘస్థులు పాల్గొన్నారు.

సుందరయ్యనగర్ కట్టపై పందెం కోళ్లు పెంచుతున్న వ్యక్తి అరెస్టు

చిట్టినగర్, డిసెంబరు 31 : పందెం కోళ్లను పెంచుతున్న ఓ వ్యక్తిని ఆదివారం కొత్తపేట పోలీసులు అరెస్టు చేసి అతని నుంచి 30 కోడి పుంజులను స్వాధీనం చేసుకున్నారు. అంబాపురం సుందరయ్యనగర్ కట్టపై బి.గోపాలరావు అనే వ్యక్తి పందెం కోళ్లను పెంచుతున్నట్లు కొత్తపేట పోలీసులకు సమాచారం అందింది. ఎస్సై సుబ్బారావు సిబ్బందితో కలిసి పుంజులను పెంచుతున్న గోపాలరావును అరెస్టు చేశారు.



వన్‌టౌన్, కుమ్మరిపాలెం, విద్యాధరపురం, భవానీపురం, కబేళా, పాలప్రాజెక్టు, కొత్తపేట, చిట్టినగర్, పాతరాజరాజేశ్వరిపేట, కేదారేశ్వరపేట తదితర ప్రాంతాల్లో సమస్యలు మీ దృష్టికి వచ్చిన వెంటనే ఫొటో తీసి వాట్సాప్ ద్వారా ఆంధ్రజ్యోతికి పంపవచ్చు. మీ పేరు, ప్రాంతం తప్పనిసరిగా తెలియజేయాలి. వాట్సాప్ నెంబర్ 9700255566 -చిట్టినగర్

చుట్టూ మురుగే



జక్కంపూడి హౌసింగ్ కాలనీలో బ్లాక్ నెంబర్ 45 ప్రాంతంలో యూజీడీ వ్యవస్థ సక్రమంగా లేక పోవడంతో మురుగు నీరు రోడ్లపై పారుతోంది. దీంతో సాయంత్రమైతే దోమలతో అల్లాడుతున్నాం.

- సారథి, స్థానికుడు

సమాధానం : యూజీడీ పైపులైన్‌ను ఇంజనీరింగ్ విభాగం చూస్తోంది. సమస్యను వాళ్ల దృష్టికి తీసుకెళ్తా. మరమ్మతులు చేసే వరకు బ్లాక్ ముందు మురుగు నిలవకుండా చర్యలు తీసుకుంటా.

- పి.వెంకటేశ్వరరావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్

చిత్రకళపై అవగాహన

సత్యనారాయణపురం : ముత్యాలంపాడు జీఎస్ రాజు రోడ్డులోని ఎం.ఎస్. మూర్తి లలిత కళాఆర్ట్స్ గ్యాలరీలో, ఆంధ్ర ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో ఆదివారం చిత్రకళపైన అవగాహన కల్పించారు. చిత్రకారుడు విశ్వనాథం కాన్వాస్‌పై రంగులతో చిత్రాన్ని వేశారు. అనంతరం విశ్వనాథాన్ని కార్పొరేటర్ పి.టి.రాజు, అకాడమీ సెక్రటరీ వి.సాయిబాబు, ఉపాధ్యక్షుడు ఎస్.ఎస్. వరప్రసాద్ శాలువా కప్పి సన్మానించారు. అకాడమీ కార్యదర్శి ఎం.వి.సాయిబాబు మాట్లాడుతూ చిత్రలేఖనం అభివృద్ధికి ప్రతినెల ఒక కార్యక్రమం నిర్వహించాలని నిర్ణయించామని చెప్పారు.

ఇళ్ల పట్టాల రిజిస్ట్రేషన్లకు ఉద్యమించాలి

వన్‌టౌన్, డిసెంబరు 31 : ఇళ్ల పట్టాల రిజిస్ట్రేషన్ కోసం కొండప్రాంతాల ప్రజలు ఉద్యమించాలని జనసేన రాష్ట్ర కార్యకర్త పోతిన వెంకట మహేష్ అన్నారు. కొత్తపేట గణపతిరావు రోడ్డులోని జనసేన కార్యాలయంలో ఆదివారం ఆ పార్టీ రాష్ట్ర కార్యకర్త పోతిన వెంకట మహేష్‌ను పలువురు కొండ ప్రాంత వాసులు కలిసి ఇళ్ల పట్టాల రిజిస్ట్రేషన్ సమస్య తెలియజేశారు. ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీల ప్రకారం కొండప్రాంతాల్లో ఇళ్లకు రిజిస్ట్రేషన్ చేయాలన్నారు. రిజిస్ట్రేషన్లు, ఇళ్ల విషయంలో మాయమాటలు చెప్పి సర్వే చేస్తున్నారని ఆరోపించారు. రామకృష్ణ, టి.సుభాషిణి, కె.రమాదేవి, వి.దుర్గ తదితరులు మహేష్‌ను కలిశారు.


మాట్లాడుతున్న పోతిన వెంకటమహేష్

విజేతలకు బహుమతులు అందజేత

చిట్టినగర్, డిసెంబరు 31 : క్రీస్తు బోధించిన శాంతి, దయ, కరుణ, ప్రేమ త్యాగం వంటివి సర్వమానవాళికి ఆచరణీయమని వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వంగవీటి రాధాకృష్ణ అన్నారు. క్రిస్మస్, నూతన సంవత్సరం పురస్కరించుకొని వేళాంగణి మాత యువజన సేవా సంఘం ఆధ్వర్యాన చిన్నారులకు నిర్వహించిన ఆటలపోటీలు, ముగ్గుల పోటీల్లో విజేతలకు శనివారం రాత్రి టైలర్‌పేటలో బహుమతి ప్రదానోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో చిల్లపల్లి మోహన్, యర్రమాల విజయ్‌కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

ఇక్కడ జాగ్రత్తగా ఉండండి


పూర్ణానందంపేట మెయిన్‌రోడ్డుపై గొయ్యి

పూర్ణానందంపేట(పాతరాజరాజేశ్వరిపేట), డిసెంబరు 31 : పూర్ణానందంపేట మెయిన్‌రోడ్డు అంతా బాగానే ఉంటుంది. ఆ రోడ్డులో బల్లలు అమ్మే ప్రాంతంలో గొయ్యి పడింది. గతంలో ఇక్కడే సమస్య వచ్చింది. అప్పుడు తాత్కాలిక మరమ్మతులు చేసి వదిలేశారు. ఆ రోడ్డులో బస్సులు, ఇతర వాహనాలు ప్రయాణిస్తుంటాయి. దీంతో అక్కడ మళ్లీ గొయ్యి పడింది. అధికారులు శాశ్వత మరమ్మతులు చేయించాల్సి ఉంది.

పంజాసెంటర్‌లో రక్తదానం


రక్తదానం చేస్తున్న ముస్లింలు

వన్‌టౌన్, డిసెంబరు 31 : హజరత్ అమీన్‌పీర్ మాలిక్ స్వామి జన్మదిన సందర్భంగా కడప అమీన్ పీర్ దర్గా కమిటీ సౌజన్యంతో ఆదివారం పాతబస్తీ పంజా సెంటర్ వద్ద రక్తదాన శిబిరం నిర్వహించారు. 40వ డివిజన్ కార్పొరేటర్ షేక్ ఆసిఫ్ శిబిరాన్ని ప్రారంభించారు. హజరత్ ఖ్వాజా సయ్యద్ షా, ఆరిఫుల్లా హుస్సేనీ ఆశీస్సులతో జరిగిన కార్యక్రమంలో విజయవాడ ఇదారా-ఏ-అమినియా చిష్టియా షాక్ అభిమానులు, శిష్య బృందం, తదితరులు పాల్గొన్నారు.

ప్రజలందరూ ఆనందంగా ఉండాలి

అజిత్‌సింగ్‌నగర్, డిసెంబరు 31 : నూతన సంవత్సరం.. ప్రజలందరి జీవితాలను ఆనందమయం చేయాలని, నవ్యాంధ్ర అభివృద్ధి పథంలో దూసుకుపోవాలని ఆకాంక్షిస్తూ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు, డిప్యూటీ మేయర్ గోగుల వెంకటరమణారావు, వైసీపీ వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లాది విష్ణు ఆదివారం వేర్వేరు ప్రకటనల్లో పేర్కొన్నారు. నగర ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

సంక్షిప్తం

చుట్టూ మురుగే



విజయవాడ : జక్కంపూడి కాలనీలో బ్లాక్ నెంబర్ 45 వద్ద యూజీడీ వ్యవస్థ సక్రమంగా లేక పోవడంతో మురుగు నీరు రోడ్లపై పారుతోంది. భరించలేని దుర్వాసన వెదజల్లుతోంది. దీంతో సాయంత్రమైతే దోమల బాధ అధికమవుతోంది. రాత్రయితే కంటిపై కునుకు పట్టడం లేదని స్థానికులు వాపోతున్నారు.

తడిచెత్త, పొడిచెత్తపై అవగాహన అవసరం



విద్యాధరపురం : ప్రతి ఒక్కరికీ తడి, పొడి చెత్తపై అవగాహన ఉండాలని మునిసిపల్ కమిషనర్ జె.నివాస్ అన్నారు. విద్యాధరపురంలోని తాజ్ మసీదు రోడ్డులో ఆదివారం స్వచ్ఛాంధ్రలో భాగంగా తడి, పొడి చెత్తపై స్థానికులకు అవగాహన కల్పించారు. కార్పొరేటర్ హరిబాబు ఆధ్వర్యాన జరిగిన కార్యక్రమంలో వీఎంసీ కమిషనర్ నివాస్ పాల్గొన్నారు. కార్యక్రమంలో స్థానిక నేతలు పాల్గొన్నారు.
● **వించిపేట :** పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఏసీ చంద్రశేఖర్ తెలిపారు. ఖాదర్ సెంటర్ వద్ద శానిటరీ ఇన్‌స్పెక్టర్ కె. కృష్ణ ఆధ్వర్యంలో తడిచెత్త పొడి చెత్త బుట్టలను ఆదివారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ గాదె ఆదిలక్ష్మి, సిబ్బంది పాల్గొన్నారు.

గోతులమయం



వించిపేట : ఎర్రకట్ట కింద ఫోర్మెన్ బంగళా రోడ్డు గోతులమయంగా కనిపిస్తోంది. రెండు, మూడు నెలలుగా పరిస్థితి ఇలాగే ఉంది. పంజా సెంటర్ నుంచి చిట్టినగర్, పాలఫ్యాక్టరీకి వెళ్లే ద్విచక్ర వాహనచోదకులు ఇటుగా ప్రయాణిస్తుంటారు. ఇక్కడ డ్రెయిన్ పొంగి రోడ్డుపైకి మురుగు చేరుతోంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రోడ్డు బాగు చేయించాల్సి ఉంది.



వెలమ సంక్షేమ సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను సంఘం ప్రతినిధులు, డిప్యూటీ మేయర్ గోగుల రమణ ఆవిష్కరణ అనంతరం వృద్ధులకు పింఛన్లు అందజేస్తున్న సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు

తాండ్ర, రేచర్ల విగ్రహాల ఏర్పాటుకు సహకరిస్తా

- పేదలకు వెలమ సంక్షేమ సంఘం పింఛన్లు ఇవ్వడం హర్షణీయం
- సంఘ క్యాలెండర్ ఆవిష్కరణలో ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు

అజిత్‌సింగ్‌నగర్, డిసెంబరు 31: తాండ్ర పాపారాయుడు, రేచర్ల బ్రహ్మనాయుడు విగ్రహాలను నియోజకవర్గంలో ఏర్పాటుచేయడానికి సహకరిస్తానని ఎమ్మెల్యే బొండా ఉమా తెలిపారు. వెనుకబడిన వర్గాలకు చెందిన వెలమలు తమ కులంలోని పేదలైన వృద్ధులు, దివ్యాం గులు 80 మందికి ప్రతి నెల రూ.500 పింఛ న్‌ను దాతల సహకారంతో అందించడం అభి నందనీయమని సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు హర్షం వ్యక్తం చేశారు. అజిత్‌సింగ్‌నగర్ ఆంధ్రపత్రిక కాలనీలోని వెలమ సంక్షేమ సంఘం కార్యాలయంలో ఆదివారం జరిగిన 2018 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. క్యాలెండర్ ఆవి ష్కరణ, సంఘం ప్రతి నెల అందించే పింఛ న్లను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల సంక్షేమానికి ప్రభుత్వాలతో పాటు సామాజిక సంఘాలు బాధ్యత తీసుకోవడం మంచి పరిణామమన్నారు. ఒక నెల పింఛన్లను 80 మందికి అందించిన పెదపాడు మండలం వీరమ్మకుంట ఎంపీటీసీ మరడాని రవిని ఎమ్మెల్యే సత్కరించారు. డిప్యూటీ మేయర్ గోగుల వెంకటరమణారావు మాట్లాడుతూ విద్య, వైద్యం, సంక్షేమ కార్యక్రమాలను సంఘం మహోద్యమంలా కొనసాగించాలని పిలుపునిచ్చారు. సంఘం అధ్యక్షుడు మూకల అప్పారావు అధ్యక్షతన జరిగిన ఈ కార్య క్రమంలో మరడాని రవి మాట్లాడుతూ శక్తి మేరకు సంఘం నిర్వహించే సంక్షేమ కార్యక్ర మాలలో భాగస్వామినవుతానన్నారు. ప్రధాన కార్యదర్శి డాక్టర్ కిరణ్‌కుమార్ మాట్లాడుతూ సంక్రాంతి సంబరాల్లో భాగంగా భోగి రోజున ఆది వెలమ సంఘంతో కలసి మహిళలకు ముగ్గుల పోటీలను నిర్వహించనున్నట్టు తెలిపారు. కోశాధికారి గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ 24 మందితో ప్రారంభమైన పింఛన్ పంపిణీ 85 మందికి చేరడం సంతోష మని, ఇందుకు సహకరిస్తున్న దాతలకు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో సంఘం గౌరవా ధ్యక్షుడు ఘంటా శ్రీనివాస రావు, కార్యవర్గ సభ్యులు రంభ ప్రసాద్, రుత్తల అప్పల స్వామి, దాసరి శ్రీనివాసరావు, రాజుల అప్పల నాయుడు, సూర్యనారాయణ, పాండురంగారావు, పెద్దలు ఘంటా నారాయ ణరావు, పూర్ణచంద్రరావు, సుబ్బారావు, చింతకాయల నాగ, రుత్తల వెంకటేశ్వరరావు, మహిళా నాయకులు వాసిరెడ్డి అనురాధ, రుత్తల శ్రీలక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు.

ముస్లింలకు రక్షణ కరువైంది

గాంధీనగర్ : ముస్లింల పవిత్ర గ్రంథమైన ఖురాన్‌ను తగలబెట్టడం, మౌజన్‌ను హత్య చేయడం, ట్రిపుల్ తలాక్ బిల్లును ప్రవేశపెట్టడం వంటి సంఘటనలతో ముస్లింలకు రక్షణ లేకుండా పోయిందనే విషయం స్పష్టమవుతోందని, ముస్లిం ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.కె.జలీల్ ఆవేదన వ్యక్తం చేశారు. గాంధీనగర్‌లోని సంఘ కార్యాలయంలో ఆదివారం విలేఖర్ల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ముస్లింలను అణగదొక్కడానికి యత్నిస్తున్న బీజేపీకి రాష్ట్ర ప్రభుత్వం సహకరిస్తోందని ఆరోపించారు. రాజమండ్రి మసీదులో హత్యకు గురైన మౌజన్ కుటుంబానికి ప్రభుత్వం రూ. 25 లక్షల నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. దోషులను మరో నాలుగు రోజుల్లో పట్టుకోకపోతే, ఐదో తేదీ నుంచి రాష్ట్ర వ్యాప్త ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ముస్లిం ఐక్యవేదిక నేతలు అహ్మద్‌బాషా, అబ్దుల్ రహమాన్, అమానుల్లాఖాన్ పాల్గొన్నారు.

30 కోళ్లు స్వాధీనం

చిట్టినగర్, డిసెంబరు 31 : పందెం కోళ్లను పెంచుతున్న ఓ వ్యక్తిని ఆదివారం కొత్తపేట పోలీసులు అరెస్టు చేసి అతని నుంచి 30 కోడి పుంజులను స్వాధీనం చేసుకున్నారు. అంబాపురం సుందరయ్యనగర్ కట్టపై బి.గోపాలరావు అనే వ్యక్తి పందెం కోళ్లను పెంచుతున్నట్లు కొత్తపేట పోలీసులకు సమాచారం అందింది. ఎస్సై సుబ్బారావు సిబ్బందితో కలసి పుంజులను పెంచుతున్న గోపాలరావును అరెస్టు చేశారు.

సండే.. సందడే సందడి..



సినీగీతాలకు అదరగొట్టే స్టెప్పులేస్తున్న యువత



విద్యార్థినుల నృత్య ప్రదర్శన

- వాకర్స్ క్లబ్ ఆధ్వర్యాన ఆనంద ఆదివారం
- చిన్నారులు, యువత కేరింత

చిట్టినగర్, డిసెంబరు 31 : కేఎల్‌రావు పార్కులో.. ఆదివారం.. యువత, చిన్నారులు సందడి సందడి చేశారు. ఆట పాటలతో కేరింతలు కొట్టారు. వివిధ నృత్య ప్రదర్శనలు, సినీగీతాలతో అదరహో అనిపించారు. అబ్దుల్ కలాం వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యాన ఆదివారం ఉదయం కె.ఎల్.రావు పార్కులో హ్యాపీ సండే, నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్పొరేటర్ గుర్రం కనకదుర్గ, లయన్స్ దారా కరుణ శ్రీ, కొత్తపేట సీఐ దుర్గారావు, ఏడీహెచ్ ప్రదీప్‌కుమార్, టీడీపీ నగర ఉపాధ్యక్షుడు గుర్రం కొండ, 31వ డివిజన్ అధ్యక్షుడు నాగోతి రామారావు కేక్ కట్ చేసి వాకర్స్ అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. కనకదుర్గ మాట్లాడుతూ ఇలాంటి హ్యాపీ సండే కార్యక్రమాలు అందరినీ ఆనందింపజేస్తాయన్నారు. ఏడీహెచ్ ప్రదీప్‌కుమార్ మాట్లాడుతూ పార్కుకు నూతన శోభ సంతరించుకుందని, రోజు రోజుకూ సందర్శకులు పెరుగుతున్నారన్నారు. సంక్రాంతి లోపు వాటర్ ఫౌంటెన్లకు మరమ్మతులు చేసి అందుబాటులోకి తెస్తామన్నారు. అనంతరం పార్కుకు వచ్చే వాకర్లకు అల్పాహారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు బి.విజయ్‌కుమార్, బి.శివకుమార్ పట్నాయక్, కోశాధికారి వి.వి.శ్రీనివాసులు నాయుడు, కార్యదర్శులు ఎ.దేవి, సుకన్య, ఉపాధ్యక్షుడు రమేష్, శ్రీనివాస్, అసోసియేషన్ గౌరవ సలహాదారులు వేముల వెంకట్రావు, సభ్యుడు సాయి పాల్గొన్నారు.



హ్యాపీ సండేలో పాల్గొన్న వాకర్లు

చిత్రకళపై అవగాహన

సత్యనారాయణపురం : ముత్యాలంపాడు జీఎస్ రాజు రోడ్డులోని ఎం.ఎస్. మూర్తి లలిత కళాఆర్ట్స్ గ్యాలరీలో, ఆంధ్ర ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో ఆదివారం చిత్రకళపైన అవగాహన కల్పించారు. చిత్రకారుడు విశ్వనాథం కాన్వాస్‌పై రంగులతో చిత్రాన్ని వేశారు. అనంతరం విశ్వనాథాన్ని కార్పొరేటర్ పి.టి.రాజు, అకాడమీ సెక్రటరీ వి.సాయిబాబు, ఉపాధ్యక్షుడు ఎస్.ఎస్. వరప్రసాద్ శాలువా కప్పి సన్మానించారు. అకాడమీ కార్యదర్శి ఎం.వి.సాయిబాబు మాట్లాడుతూ చిత్రలేఖనం అభివృద్ధికి ప్రతినెల ఒక కార్యక్రమం నిర్వహించాలని నిర్ణయించామని చెప్పారు.

వీధుల్లో కొత్తవత్సర కళ




ఎన్నార్పీ రోడ్డులో పూలబొకేలు, ముగ్గుల కోసం రంగులు సిద్ధం

నూతన సంవత్సరం సందర్భంగా ఆదివారం రోడ్లన్నీ కొనుగోలుదారులతో కళకళలాడాయి. మహిళలు ముగ్గులు వేయడానికి రంగులు కొంటున్నారు. ఈ ఏడాది ప్రత్యేకంగా ప్రతి కూడలిలో పూల బొకేలు అమ్ముతున్నారు. బంతిపూలతో చేసినవి రూ.30 ఉండగా, వివిధ రకాల పూలతో చేసినవి రూ.150 నుంచి 300 వరకు విక్రయించారు ప్రతి జంక్షన్‌లో కేకులు అమ్ముతున్నారు. మిఠాయి దుకాణాలు కిటకిటలాడాయి. **-సత్యనారాయణపురం**

కోడి పందేలు వేస్తే తాట తీస్తాం

- పండుగ మూడు రోజులూ ఇళ్లలోనే ఉండాలి
- మద్యం తాగి రోడ్లపై తిరిగితే నగర బహిష్కరణ
- రౌడీషీటర్లకు పాయకాపురం సీఐ సహేరాబేగం హెచ్చరిక



రౌడీషీటర్లకు కౌన్సెలింగ్ ఇస్తున్న సీఐ సహేరా, ఎస్సై శివప్రసాద్

అజిత్‌సింగ్‌నగర్, డిసెంబరు 31: సంక్రాంతి పండుగ కదా.. పోలీసులు పట్టించుకోరులే.. అనే పిచ్చి ఆలోచనలతో కోడిపందేలకు వెళ్లినా.. నిర్వహించినా తాట తీస్తామని రౌడీషీటర్లను పాయకాపురం సీఐ ఎండీ సహేరాబేగం హెచ్చరించారు. పండగ మూడు రోజులూ ఇళ్లలో ఉండాలని, మద్యం మత్తులో రోడ్లపై గొడవలు చేస్తే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. స్టేషన్ ఆవరణలో ఆదివారం రౌడీషీటర్లకు గంట పాటు ప్రత్యేక కౌన్సెలింగ్ ఇచ్చారు. ఆమె మాట్లాడుతూ రౌడీషీటర్లు కోడిపందేలు, పేకాటకు దూరంగా ఉండి, ఇతర ప్రాంతాల నుంచి వచ్చే రౌడీషీటర్ల సమాచారాన్ని ఇవ్వాలని సూచించారు. తోక జాడిస్తే నగర బహిష్కరణ వేటు పడుతుందని ఘాటుగా హెచ్చరించారు. అనంతరం సీఐ విలేఖర్లతో మాట్లాడుతూ స్టేషన్ పరిధిలోని సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గతంలో కోడిపందేలు నిర్వహించిన వారితో పాటు కోళ్లకు కత్తులు కట్టేవారిని, వాటిని తయారు చేసే వారిపై ఇప్పటికే బైండోవర్ కేసులు పెట్టినట్లు వివరించారు. రౌడీషీటర్లలో మార్పు కోసం ఎస్సై శివప్రసాద్ పలు సూచనలు చేశారు. స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

పంజాసెంటర్‌లో రక్తదానం

వన్‌టౌన్, డిసెంబరు 31 : హజరత్ అమీన్‌పీర్ మాలిక్ స్వామి జన్మదిన సందర్భంగా కడప అమీన్ పీర్ దర్గా కమిటీ సౌజన్యంతో ఆదివారం పాతబస్తీ పంజా సెంటర్ వద్ద రక్తదాన శిబిరం నిర్వహించారు. 40వ డివిజన్ కార్పొరేటర్ షేక్ ఆసిఫ్ శిబిరాన్ని ప్రారంభించారు. హజరత్ ఖ్వాజా సయ్యద్ షా, ఆరిఫుల్లా హుస్సేనీ ఆశీస్సులతో జరిగిన కార్యక్రమంలో విజయవాడ ఇదారా-ఏ-అమినియా చిష్టియా షాక్ అభిమానులు, శిష్య బృందం, తదితరులు పాల్గొన్నారు.

11 నుంచి కన్యకాపరమేశ్వరి ఆత్మాహుతి ఉత్సవాలు



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న మందిరం నిర్వాహకులు

అజిత్‌సింగ్‌నగర్, డిసెంబరు 31 : వాసవి కన్యకాపరమేశ్వరి ఆత్మాహుతి ఉత్సవాలను 11వ తేదీ నుంచి నిర్వహిస్తున్నట్లు కన్యకాపరమేశ్వరి దేవస్థాన కళ్యాణ మందిర సంఘం ప్రధాన కార్యదర్శి పైడిమర్రి వెంకటరామారావు తెలిపారు. ఉత్సవాల ఆహ్వాన పత్రికలను ఆదివారం అజిత్ సింగ్‌నగర్ లూనాసెంటర్‌లోని విఘ్నేశ్వర ఆలయంలో కమిటీ సభ్యులు ఆవిష్కరించారు. తొలుత ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆయన మాట్లాడుతూ 11 నుంచి 13 వరకు నిత్యం పలు పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. 14 సాయంత్రం భోగి పండ్లు పోయడం, 21న అన్నప్రసాద వితరణ జరుగుతుందని తెలిపారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు.



సమష్టి దివ్యబలిపూజను సమర్పిస్తున్న ఫాదర్లు పసల థామస్, మరియదాసు

క్రైస్తవులు సహనంతో జీవించాలి

పెజ్జోనిపేట (పాతరాజరాజేశ్వరిపేట), డిసెంబరు31 : ప్రేమ, దయ, ఓర్పు, సహనంతో జీవించే క్రైస్తవ కుటుంబాలపై ప్రభువు దీవెనలు మెండుగా ఉంటాయని విజయవాడ సోషల్ సర్వీస్ సొసైటీ డైరెక్టర్ ఫాదర్ పసల థామస్ అన్నారు. పెజ్జోనిపేటలోని మోక్షారోపణ (ఆర్‌సీఎం) దేవాలయంలో తిరు కుటుంబ మహోత్సవం ఆదివారం ఘనంగా జరిగింది. ఫాదర్ మాట్లాడుతూ దేవునిపై భయ భక్తులు ప్రదర్శిస్తే అతని మార్గంలో నడిచేవారు ధన్యులవుతారన్నారు. ప్రతి కుటుంబాన్ని క్రైస్తవ విలువలపై స్థాపించుకోవాలని సూచించారు. అనంతరం సమష్టి దివ్యబలి పూజను సమర్పించారు. కార్యక్రమంలో పెజ్జోనిపేట విచారణ ఫాదర్ మరియదాసు, సహాయ ఫాదర్, సంఘస్థులు పాల్గొన్నారు.

మూడున్నరేళ్లలో రూ.300 కోట్లతో అభివృద్ధి

- చిత్తశుద్ధితో పని చేస్తున్నాం.. హామీలు నెరవేరుస్తున్నాం
- జన్మభూమిలో అర్హులకు కార్డులు, పింఛన్ల పంపిణీ
- సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరావు

అజిత్‌సింగ్‌నగర్, డిసెంబరు 31 : మూడున్నరేళ్ల టీడీపీ పాలనలో నియోజకవర్గంలో రూ.300 కోట్లతో అభివృద్ధి చేసినట్లు ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు చెప్పారు. రోడ్ల విస్తరణ, అభివృద్ధి, రహదారుల నిర్మాణం, డ్రెయినేజీ వ్యవస్థ ఆధునీకరణ, సింగ్‌నగర్ ఫ్లైఓవర్ దిగువన ఆర్‌యూబీ ఏర్పాటు వంటి దీర్ఘకాలిక సమస్యలను టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పరిష్కారమవడంపై హర్షం వ్యక్తం చేశారు. అజిత్‌సింగ్‌నగర్ సెంట్రల్ టీడీపీ కార్యాలయంలో ఆదివారం విలేఖర్ల సమావేశం జరిగింది. ఆయన మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందులున్నా.. అన్ని వర్గాల సంక్షేమానికి సీఎం చంద్రబాబు అనేక చర్యలు తీసుకుంటున్నారని వివరించారు. రెండో తేదీ నుంచి జరిగే జన్మభూమి సభల్లో గతంలో దరఖాస్తు చేసుకున్న వారికి పింఛన్లు, రేషన్‌కార్డులు ఇవ్వడంతో పాటు ఎల్‌బీఎస్ నగర్, పటేల్‌నగర్, వాంబేకాలనీ ప్రజలకు ఇళ్ల పట్టాలను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. పథకాలు వినియోగించుకోవడానికి జన్మభూమిలో దరఖాస్తులు అందజేయాలని సూచించారు. సీఎం చంద్రబాబును నిండు మనస్సుతో ఆశీర్వదించాలని కోరారు.

బహుమతుల అందజేత

చిట్టినగర్, డిసెంబరు 31 : క్రీస్తు బోధించిన శాంతి, దయ, కరుణ, ప్రేమ త్యాగం వంటివి సర్వమానవాళికి ఆచరణీయమని వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వంగవీటి రాధాకృష్ణ అన్నారు. క్రిస్మస్, నూతన సంవత్సరం పురస్కరించుకొని వేళాంగణి మాత యువజన సేవా సంఘం ఆధ్వర్యాన చిన్నారులకు నిర్వహించిన ఆటలపోటీలు, ముగ్గుల పోటీల్లో విజేతలకు శనివారం రాత్రి టైలర్‌పేటలో బహుమతి ప్రదానోత్సవం నిర్వహించారు.

సమస్యలు పరిష్కరించాలి

కంకిపాడు, డిసెంబరు 31: దస్తావేజు లేఖరుల సమస్యలు పరిష్కరించాలని ఆ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల పల్లి హరికృష్ణ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడికి ఆదివారం వినతిపత్రం సమర్పించారు.



ఉప రాష్ట్రపతికి వినతిపత్రం అందిస్తున్న తుమ్మలపల్లి హరికృష్ణ

ముఖ్యమంత్రి దూరదృష్టికి నిదర్శనమే చంద్రన్న బీమా

భారతీనగర్, డిసెంబరు 31 : ముఖ్యమంత్రి దూరదృష్టికి నిదర్శనమే చంద్రన్న బీమా పథకమని ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ అన్నారు. ఆదివారం రెండో డివిజన్‌లోని విజయలక్ష్మి కాలనీలో చంద్రన్న బీమా పథకంలో భాగంగా మంజూరైన నగదు మార్పిడి పత్రాన్ని మృతురాలు నడిపూడి రమణమ్మ కుమారుడు నడపూడి శ్రీనుకు గద్దె రామ్మోహన్, స్థానిక కార్పొరేటర్ దేవినేని అపర్ణ అందజేశారు. ఆయన మాట్లాడుతూ ప్రజా సంక్షేమానికి చంద్రబాబు నాయుడు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారన్నారు. అందులో ప్రముఖ్యమైనదని చంద్రన్న భీమా పథకమన్నారు. . కమ్యునిటీ ఆర్గనైజర్ డి. జ్యోతి, బీమామిత్ర సునీత నిర్వహించారు. పేరేపి ఈశ్వర్, గల్లా రవి, నాని పాల్గొన్నారు.

జన్మభూమిని సద్వినియోగం చేసుకోవాలి

» బీమా బాండ్ల పంపిణీలో గద్దె రామ్మోహన్

భారతీనగర్, డిసెంబర్ 31 : రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న జన్మభూమి కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ అన్నారు. మూడో డివిజన్‌లోని క్రీస్తురాజు పురంలోని దొడ్డా జానీ గుండెపోటుతో మరణించగా అతని భార్య బొడ్డా పాపకు చంద్రన్నభీమా కింద మంజూ రైన రూ. 2 లక్షల చెక్కును ఆదివారం అందజేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు సంబంధించి ఈ జన్మభూమిలో దరఖాస్తులు చేసుకోవచ్చున్నారు. 2వ తేదీ నుంచి 11వ తేదీ వరకు నియోజకవర్గంలోని అన్ని డివిజన్లలో ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను కూడా అధికారుల దృష్టికి తీసుకువస్తే చిన్న సమస్యలను సాధ్యమైనంత వరకు అక్కడికక్కడే పరిష్కరిస్తారన్నారు. డివిజన్ పార్టీ అధ్యక్షులు నందిపాటి దేవనంద, కోడూరు సుబ్రమణ్యం, గోదా రాము, షేక్, షరిఫ్, కిలారు చంద్రశేఖర్, గల్లా రవి, పి.విజయకుమార్, నరేంద్ర, కాశీ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఆరో డివిజన్‌లో

మాచవరం, డిసెంబర్ 31 : చంద్రన్న బీమాలో సభ్యులుగా చేరిన వారి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం చేయడమే కాక వారి పిల్లల చదువుకోసం ఉపకార వేతనాలను కూడా అందజేస్తామని గద్దె రామ్మోహన్ తెలిపారు. ఆదివారం ఆరో డివిజన్‌లో చంద్రన్న బీమా కింద మృతుల కుటుంబాలకు మంజూరైన చెక్కులతో పాటు బీమా బాండ్లను పంపిణీ చేశారు. డివిజన్‌లోని వి.శ్రీను కుటుంబ సభ్యులకు రూ. 2 లక్షలు, టి.శ్రీనివాసరావు కుటుంబ సభ్యులకు రూ. 2 లక్షలు, వి.వెంకటేశ్వరరావు కుటుంబ సభ్యులకు 2 లక్షల చెక్కులను ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ అందజేశారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శి గన్నె వెంకట నారాయణప్రసాద్ (అన్నా) మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వం పేదల సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తుందన్నారు. డివిజన్ పార్టీ అధ్యక్షులు షేక్ కరిముల్లా, కార్పొరేటర్ షేక్ సహేరాబాను, పడాల గంగాధర్, పి.వి.సత్యనారాయణ, హాజీ, రహీం అప్సర, గల్లా రవి, పేరేపి ఈశ్వర్, కార్పొరేషన్ యూసీడీ అధికారి సుబ్బారెడ్డి, సిట కొండబాబు తదితరులు పాల్గొన్నారు.



చంద్రన్న బీమా పత్రాన్ని అందజేస్తున్న రామ్మోహన్

ఇంటింటికీ తెలుగుదేశం విజయవంతం

పటమట, డిసెంబరు 31 : తొమ్మిదో డివిజన్‌లో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం విజయ వంతంగా పూర్తయిందని డివిజన్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కోనేరు రాజేష్ అన్నారు. ఆదివారం జరిగిన ముగింపు కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ 'ఇంటింటికి తెలుగుదేశం' కార్యక్రమంలో భాగంగా డివిజన్ పరిధిలోని ప్రతి ఇంటికి వెళ్లి సమస్యలను అడిగి తెలు సుకున్నామని, అదే విధంగా సమస్యల పరిష్కారానికి కృషి చేసినట్లు తెలిపారు. . స్థానిక శాసన సభ్యుడు గద్దె రామ్మో హన్, తెలుగుదేశం పార్టీ సభ్యులు తమ సహకారాన్ని అందించి ఈ కార్యక్రమం విజయవంతం అవటానికి తమ వంతు తోడ్పాటు నందించారన్నారు. ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.



ఇంటింటికీ తెలుగుదేశంలో కోనేరు రాజేష్

పాపారాయుడు విగ్రహాల ఏర్పాటుకు సహకరిస్తా

● సంఘ క్యాలెండర్ ఆవిష్కరణ సభలో ఎమ్మెల్యే బొండా ఉమా

అజిత్‌సింగ్‌నగర్, డిసెంబరు 31: వెనుకబడిన వర్గాలకు చెందిన వెలమలు తమ కులంలోని పేదలైన వృద్దులు, దివ్యాం గులు 80 మందికి ప్రతి నెల రూ.500 పింఛ న్‌ను దాతల సహకారంతో అందించడం అభి నందనీయమని సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు అన్నారు. . అజిత్‌సింగ్‌నగర్ ఆంధ్రపత్రిక కాలనీలోని వెలమ సంక్షేమ సంఘం కార్యాలయంలో ఆదివారం జరిగిన 2018 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ జరిగింది. క్యాలెండర్ ఆవి ష్కరణ, సంఘం ప్రతి నెల అందించే పింఛ న్లను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల సంక్షేమానికి ప్రభుత్వాలతో పాటు సామాజిక సంఘాలు బాధ్యత తీసుకోవడం మంచి పరిణామమన్నారు. తాండ్ర పాపారాయుడు, రేచర్ల బ్రహ్మనాయుడు విగ్రహాలను సెంట్రల్ నియోజకవర్గంలో ఏర్పాటు చేయడానికి తన వంతు సంపూర్ణ సహకారం అందిస్తానని స్పష్టం చేశారు. ఒక నెల పింఛన్లను 80 మందికి అందించిన పెదపాడు మండలం వీరమ్మకుంట ఎంపీటీసీ మరడాని రవిని ఎమ్మెల్యే సత్కరించారు. డిప్యూటీ మేయర్ గోగుల వెంకటరమణారావు మాట్లాడుతూ విద్య, వైద్యం, సంక్షేమ కార్యక్రమాలను సంఘం మహోద్యమంలా కొనసాగించాలని పిలుపునిచ్చారు. సంఘం అధ్యక్షుడు మూకల అప్పారావు అధ్యక్షత వహించారు.

మారుతీ కాలనీలో స్వచ్ఛతే సేవ

పటమట, డిసెంబరు 31 : తొమిదో డివిజన్ మారుతి కోఆపరేటివ్ కాలనీలోని ఉడా పార్కులో ఆదివారం స్వచ్ఛతే సేవా కార్యక్రమాన్ని తెలుగు యువత అర్బన్ ఉపాధ్యక్షుడు బెజవాడ నజీర్ నిర్వహించారు. స్థానిక యువతతో కలిసి ఆయన పార్కులో పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించారు. ఆయన మాట్లాడుతూ ఉడా ఖాళీ స్థలాన్ని ఖాళీగా వదిలివేయటంతో పిచ్చి మొక్కలు పెరిగిపోతున్నాయని, అలాగే స్థానికులు చెత్తాచెదారాన్ని ఈ స్థలంలోనే పడవేయడంలో దోమల బెడద ఎక్కువైందని ఆయన తెలిపారు. ఉడా అధికారులు ఇప్పటికైనా మేల్కొని ప్రజలకు ఉపయోగపడే విధంగా ఏదైనా నిర్మాణాన్ని చేపట్టాల్సిందిగా ఆయన కోరారు. అలాగే మారుతీ కోఆపరేటివ్ కాలనీలో నిరుపయోగంగా మారిన ఓపెన్ డ్రైన్ సిస్టమ్‌ను వినియోగంలోకి తీసుకురావాల్సిందిగా ఆయన కోరారు. రాజీవ్‌గాంధీ, రాము, ఈశ్వర్, సాయిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



'స్వచ్ఛతే సేవా' కార్యక్రమంలో పాల్గొన్న బెజవాడ నజీర్ తదితరులు











తూర్పు నియోజకవర్గం

ఎమ్మెల్యే శుభాకాంక్షలు

భారతీనగర్ : తెలుగుదేశం ప్రభుత్వం 2018 సంవత్సరంలో మరిన్ని ప్రజా సంక్షేమ కార్యక్రమాలు చేపడుతుందని ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ అన్నారు. ప్రజలందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

కార్పొరేషన్ పాఠశాలలకు బెంచీలు

» కమిషనర్ జె.నివాస్


మాట్లాడుతున్న కమిషనర్ శ్రీనివాస్, వేదికపై మేయర్ తదితరులు

కృష్ణలంక : నగరపాలక సంస్థ పరిధిలోని ప్రాథమిక, హైస్కూల్ విద్యార్థులకు కార్పొరేట్ విద్యనందించడమే నగరపాలక సంస్థ స్కూళ్ల లక్ష్యమని నగర కమిషనర్ జె.నివాస్ తెలిపారు. ఆదివారం కృష్ణలంకలోని పొట్టి శ్రీరాములు హైస్కూల్ ఆవరణలో నగరపాలక సంస్థ స్కూళ్లకు బెంచీల పంపిణీ జరిగింది. కమిషనర్ జె.నివాస్ మాట్లాడుతూ నగరపాలక సంస్థలోని దాదాపు 105 స్కూళ్లకు రూ. కోటి ఖర్చుతో 2,400 బెంచీలను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ సహకారంతో నగరపాలక సంస్థలోని అన్ని పాఠశాలల విద్యార్థులు కింద కూర్చుని చదవకుండా కార్పొరేట్ స్థాయిలో విద్యనభ్యసించే ఉద్దేశంతో ఈ బెంచీలను ఇస్తున్నట్లు తెలిపారు. మేయర్ కోనేరు శ్రీధర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు మంచి మార్కులతో ఉత్తీర్ణులై కార్పొరేట్ స్కూళ్లకు దీటుగా ఉత్తీర్ణతా శాతాన్ని పెంచాలన్నారు. విద్యార్థులకు ఎటువంటి సమస్యలున్నా పరిష్కరించడంతో పాటు వారు చదువుకునేందుకు అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తామన్నారు. స్థానిక కార్పొరేటర్ గొరిపర్తి నర్సింహారావు, టీడీపీ నాయకులు కేశనం భావన్నారాయణ, మహ్మద్ హాజీ, వేములపల్లి రంగారావు, దాత దమ్మాలపాటి రంగారావు, డీవైఈఓ దుర్గాప్రసాద్, అన్ని పాఠశాలల హెచ్.ఎంలు తదితరులు పాల్గొన్నారు.

మూఢ నమ్మకాలు వ్యక్తిత్వ వికాసానికి అవరోధం

బెంజిసర్కిల్ (పెనమ లూరు రూరల్) డిసెం బరు 31 : మూఢ నమ్మకాలు వ్యక్తిత్వ వికాసానికి అవరోధమని ప్రముఖ వైద్యుడు సమరం అన్నారు. బెంజిసర్కిల్ సమీపంలోని నాస్తిక కేంద్రంలో అశాస్త్రీయమైన సంఖ్యా శాస్త్రం, బల్లి శాస్త్రం అంశంపై అవగాహన సదస్సు జరిగింది. సూర్యుడు, చంద్రుడు, కుజుడు, బుధుడు, గురుడు, శుక్రుడు, రాహువు, కేతువులను జ్యోతిష శాస్త్రం నవగ్రహాలుగా పేర్కొందన్నారు. నక్షత్రాల గుంపులను 12 రాశులుగా పేర్కొనవచ్చన్నారు. భూమికి ఉపగ్రహంగా పేర్కొన్న చంద్రుడిని ఒక గ్రహంగా పేర్కొనడం అశాస్త్రీయమైన జ్యోతిషానికి ఉదాహరణ అన్నారు. గ్రహాల గుణగణాలను బట్టి జయాపజయాలు, సుఖ దుఃఖాలు, ఆరోగ్య అనారోగ్యాలు ముడిపడి ఉన్నాయని చెప్పడం మూర్ఖత్వమన్నారు. సదస్సులో నాస్తిక మిత్ర మండలి అధ్యక్షుడు హరి సుబ్రహ్మణ్యం, విజయం, మారు, నియంత, నౌ, తదితరు నాస్తిక వాదులు పాల్గొన్నారు.

ముస్లింలకు రక్షణ కరువైంది

గాంధీనగర్ : ముస్లింల పవిత్ర గ్రంథమైన ఖురాన్‌ను తగలబెట్టడం, మౌజన్‌ను హత్య చేయడం, ట్రిపుల్ తలాక్ బిల్లును ప్రవేశపెట్టడం వంటి సంఘటనలతో ముస్లింలకు రక్షణ లేకుండా పోయిందని, ముస్లిం ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.కె.జలీల్ ఆవేదన వ్యక్తం చేశారు.

లూర్దు నగర్‌లో నూతన సంవత్సర వేడుకలు

భారతీనగర్, డిసెం బరు 31 :: లూర్దు నగర్‌లో నూతన సంవత్సర వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. వైసీపీ తూర్పు నియోజకవర్గ ఇన్‌చార్జ్ బొప్పన భవకుమార్ ను స్థానిక పెద్దలు సన్మానించారు. అనంతరం ఆయన చిన్నారులతో కలిసి కేక్‌కట్ చేశారు. ఆయన మాట్లాడుతూ లూర్దునగర్‌లో తనకు ప్రత్యేకమైన అనుబంధం ఉందన్నారు. యాపిల్ ట్రస్ట్ చిన్నారులు నృత్యాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షుడు మాతంగి రాజేష్‌కుమార్, రత్న ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

ఈ ఏడాది ట్రేడింగ్ సెలవులు ఇవే..

హాలీడే	తేదీ	రోజు
రిపబ్లిక్ డే	జనవరి 26	శుక్రవారం
మహాశివరాత్రి	ఫిబ్రవరి 13	మంగళవారం
హోళీ	మార్చి 2	శుక్రవారం
మహావీర్ జయంతి	మార్చి 29	గురువారం
గుడ్ ఫ్రైడే	మార్చి 30	శుక్రవారం
మహారాష్ట్ర డే	మే1	మంగళవారం
స్వాతంత్ర్య దినోత్సవం	ఆగస్టు 15	బుధవారం
బక్రీద్	ఆగస్టు 22	బుధవారం
గణేష్ చతుర్థి	సెప్టెంబరు 13	గురువారం
మొహర్రం	సెప్టెంబరు 20	గురువారం
గాంధీ జయంతి	అక్టోబరు 2	మంగళవారం
దసరా	అక్టోబరు 18	గురువారం
దీపావళి	నవంబరు 7	బుధవారం
దీవాళి బలిప్రదా	నవంబరు 8	గురువారం
గురునానక్ జయంతి	నవంబరు 23	శుక్రవారం
క్రిస్మస్	డిసెంబరు 25	మంగళవారం

సొమ్ము ఎంతన్నది కాదు.. ఎక్కడ ఇన్వెస్ట్ చేశారన్నదే పాయింటు



పంట పండాలంటే పక్కా వ్యూహం ఉండాలి

ఇన్వెస్ట్‌మెంట్ వ్యూహాలు ప్రతి ఏడాది మారుతుండాలి. ఒక సంవత్సరంలో అద్భుతమైన రాబడులను ఇచ్చిన అసెట్స్ ఆ తర్వాత సంవత్సరంలోనూ అదే దూకుడు ప్రదర్శించాలని లేదు. బూమ్ మళ్లీ ఒక కొత్త అసెట్‌లో ఉంటుంది. బూమ్ ఎందులో ఉంటుందో కచ్చితంగా అంచనా వేయడం కష్టం. అయితే గత ఏడాది అనుభవాలను దృష్టిలో ఉంచుకొని కొత్త సంవత్సరం ఇన్వెస్ట్‌మెంట్ వ్యూహాలకు పదునుపెట్టాలి. తదనుగుణంగా కేటాయింపులను మార్చుకోవాలి. ఇన్వెస్ట్‌మెంట్స్ లక్ష్యం అధిక రాబడి అనడంలో సందేహం లేదు. అయితే దానితోపాటు పన్ను రాయితీ, జీవిత బీమా వంటి ఇతర ప్రయోజనాలు ఉండేలా జాగ్రత్తపడాలి. 2018 వ్యూహం ఎలా ఉండాలంటే...

ఈక్విటీల్లో ఆచితూచి



సందేహం లేదు. గత ఏడాది ఈక్విటీలు ఇరగదీశాయి. అన్నీ సవ్యంగా ఉన్నప్పుడు ఈక్విటీలు ఇచ్చిన రాబడులను మరో అసెట్ క్లాస్‌లో ఊహించడం కూడా కష్టమే. 2017లో షేర్లను నమ్ముకున్నవారు బోలెడు లాభాలు సంపాదించారు. కొత్త సంవత్సరంలో ఈక్విటీల పనితీరుపై మాత్రం భిన్నమైన అంచనాలు వెలువడుతున్నాయి. వాల్యుయేషన్స్ శృతి మించి పెరిగిన కారణంగా కరెక్షన్ భారీగా ఉంటుందని కొందరు విశ్లేషకులు చెబుతున్నారు. వారి ఉద్దేశంలో మార్కెట్ బబుల్ జోన్‌లో ఉంది. అంటే బుడగ ఏ క్షణంలోనైనా ఠప్ మనే అవకాశం ఉంది. అయితే మరికొందరు పండితులు మాత్రం 'మార్కెట్ మహిషము' స్వైరవిహారానికి అడ్డుఅదుపు ఉండదని ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో వివిధ రంగాల్లో ప్రభుత్వ వ్యయం పెరిగే అవకాశం ఉండటం, అదే సమయంలో ప్రైవేట్ పెట్టుబడుల్లోనూ కదలిక వల్ల కార్పొరేట్ ఎర్నింగ్స్‌లో వృద్ధి ఉంటుందని, వారి అభిప్రాయం. సెన్సెక్స్ కొత్త సంవత్సరంలో కనీసం 14-15 శాతం పెరగవచ్చని అంచనా. అయితే 2017లో ఉన్నట్టుగా మార్కెట్లు కొత్త సంవత్సరంలోనూ ఏకపక్షంగా దూసుకుపోతాయని ఆశలు పెట్టుకోవద్దు. చాలా జాగ్రత్తగా వ్యవహరించాలి. విపరీతంగా పెరిగిన షేర్ల జోలికి వెళ్లకుండా జాగ్రత్తపడాలి. రాబడుల వృద్ధికి అనుగుణంగా పెరుగుతున్న షేర్లను గుర్తించాలి. అదే సమయంలో దేశీయ, అంతర్జాతీయ ఆర్థిక పరిణామాలను నిశితంగా గమనిస్తూ ఉండాలి. ఎంపిక చేసిన షేర్లలో ఇన్వెస్ట్ చేస్తూ పోవాలి. రిస్క్ ఏ మాత్రం వద్దనుకుంటే అందుబాటులో ఉన్న నిధుల్లో 30 శాతానికి మించకుండా ఈక్విటీల్లో ఇన్వెస్ట్‌చేయాల్సిందిగా నిపుణులు సలహా ఇస్తున్నారు.

స్థిరాస్తులు..

ఇందులో పెట్టుబడులకు భారీ మొత్తాలు కావాల్సి ఉంటుంది. అలా కాకుండా రియల్ ఎస్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ట్రస్ట్స్ (రీట్స్), ఇన్‌ఫ్రా, లాజిస్టిక్స్, హౌజింగ్ కంపెనీల షేర్లలో స్వల్ప మొత్తాల్లో పెట్టుబడి పెట్టి కూడా రియల్ బూమ్‌లోని లాభాలను అందుకోవచ్చు. డబ్బు ఎక్కువగా ఉంటే పెరుగుదలకు అవకాశం ఉన్న ప్రాంతాల్లో ఫ్లాట్స్ లేదా ప్లాట్స్‌లో ఇన్వెస్ట్ చేయవచ్చు.



బీమా.. సరిపోతుందా ?

జీవిత బీమా కవరేజ్‌ను కొత్త పరిస్థితులకు అనుగుణంగా పెంచుకోవడం చాలా అవసరం. కొత్తగా రుణాలు తీసుకున్నా, పిల్లలను విదేశీ విద్య కోసం పంపిస్తున్నా, భార్యాభర్తల్లో ఒకరు ఉద్యోగం మానేస్తున్నా.. బీమా కవరేజ్ పెంచుకోవడం మంచిదన్నది నిపుణుల సలహా. లభిస్తున్న బీమా కవరేజ్‌కు చెల్లిస్తున్న ప్రీమియం మొత్తాన్ని కూడా మదింపు వేసి తక్కువ ప్రీమియం రేట్లతో కవరేజ్ పెంచుకోగల అవకాశాలను పరిశీలించండి. యూనిట్ లింక్‌డ్ స్కీమ్స్‌లో ఇన్వెస్ట్ చేసి ఉంటే వాటి పనితీరును మదింపు వేయండి పోర్ట్‌ఫోలియోను మార్చే ప్రయత్నం చేయండి. జీవిత బీమాతో పాటు అత్యవసరమైన ఆరోగ్య బీమాను కూడా ఇన్వెస్ట్‌మెంట్‌గానే భావించండి. దీనిపై రాబడి రాకపోవచ్చు. అనూహ్యమైన పరిణామాలు ఎదురైనప్పుడు కష్టపడి సంపాదించిన రాబడిని కార్పొరేట్ హాస్పిటల్స్ తుడిచిపెట్టకుండా ఆరోగ్య బీమా రక్షిస్తుంది. ఇంటిల్లిపాదికి సంబంధించి ఆరోగ్య బీమా కోసం బెస్ట్ ఆప్షన్స్‌ను పరిశీలించండి. పనిచేసే చోట గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం ఉంటే ఉపయోగించుకోండి.



బంగారం మంచిదేనా ?



2017లో బంగారం పెట్టుబడుల్లో రాబడి 2.9 శాతం ఉంది. వాస్తవానికి జనవరి-సెప్టెంబరు మధ్య బంగారంలో వృద్ధి 7 శాతం వరకు ఉంది. ఆ తర్వాత కరెక్షన్ చవిచూసింది. కొత్త సంవత్సరంలో ఈక్విటీల్లో కరెక్షన్ ఉంటే బంగారంలో వృద్ధి ఉంటుంది. అయితే ఫిజికల్ బంగారం కంటే ప్రభుత్వం ప్రత్యామ్నాయంగా ముందుకు తెచ్చిన సావరిన్ గోల్డ్ బాండ్స్‌లో ఎంతో కొంత ఇన్వెస్ట్ చేయవచ్చు. మొత్తం ఇన్వెస్ట్‌మెంట్‌లో 10 శాతం వరకు బంగారానికి కేటాయించవచ్చని విశ్లేషకులు అంటున్నారు.

కమోడిటీల్లో ర్యాలీ



కమోడిటీల మార్కెట్లోనూ పెరుగుదల బాగా ఉంది. లోహాలు, ముడి చమురుతో పాటు కొన్ని రకాల వ్యవసాయ ఉత్పత్తుల ధరలు ఎలా పెరుగుతున్నాయో కమోడిటీల మార్కెట్లను చూస్తే బోధపడుతుంది. సొంత పరిజ్ఞానంతో కాకుండా నిపుణుల సలహాలతో ఈక్విటీలతో పాటు కొంతమొత్తాన్ని కమోడిటీల్లోనూ ఇన్వెస్ట్ చేయవచ్చు.

డెట్ మ్యూచువల్‌ఫండ్స్



దీర్ఘకాలిక డెట్ ఫండ్స్ కంటే స్వల్పకాలిక డెట్ ఫండ్స్ 2017లో బ్రహ్మాండంగా రాణించాయి. ఆఖరు త్రైమాసికంలో 10 ఏళ్ల ప్రభుత్వ బాండ్‌లో రాబడి 7.22 శాతం వరకు దూసుకుపోయింది. పెరుగుతున్న ముడి చమురు ధరల వల్ల కరెంట్ ఖాతా లోటు విస్తరిస్తుందన్న భయాలు, జీఎస్‌టి రాబడులు తగ్గడంతో ద్రవ్య లోటు నియంత్రణపై సందేహాలు, పశ్చిమ దేశాల సెంట్రల్ బ్యాంకుల చర్యల వల్ల డాలర్ పెట్టుబడులు తరలిపోతాయన్న అంచనాలు.. ఇలాంటి అనేక కారణాలు స్వల్పకాలిక డెట్ ఫండ్స్ రాణించడానికి దోహదం చేశాయి. కాలపరిమితి ఫండ్స్ కంటే కూడా కార్పొరేట్ బాండ్స్ మెరుగైన రాబడులను ఇచ్చాయి. ఎఫ్ఐఐల ఇన్వెస్ట్‌మెంట్స్ వల్ల ఇది సాధ్యమైంది. పరిమితంగానైనా డెట్‌ఫండ్స్‌లో ముఖ్యంగా స్వల్పకాలిక ఫండ్స్‌లో ఇన్వెస్ట్ చేయవచ్చని నిపుణులు చెబుతున్నారు.

స్థిర రాబడుల కోసం

బ్యాంకు ఎఫ్‌డిలు, పోస్టాఫీస్ పథకాలపై వడ్డీ రేట్లు మరింత తగ్గే అవకాశం లేదు. ద్రవ్యోల్బణ భయాలు, ఆర్‌బిఐ పాలసీ విధానాన్ని బట్టి ఇది స్పష్టమవుతోంది. షార్ట్ టర్మ్ డెట్ ఫండ్స్‌తో పాటు ఇన్వెస్టర్లు కొంతమొత్తాన్ని స్మాల్‌సేవింగ్స్ స్కీమ్స్‌లోనూ, టాక్స్ ఫ్రీ బాండ్స్‌లో ఇన్వెస్ట్ చేయడం మంచిది. పన్నుల విషయంలో కూడా లబ్ధి ఉంటుంది. బ్యాంకు ఎఫ్‌డిలు పెద్దగా రాబడులను ఇచ్చేట్టుగా కనిపించడం లేదు.

జైడస్ వెల్‌నెస్



షేర్‌షాట్



ప్యాకేజ్డ్ హెల్త్ ఫుడ్, న్యూట్రిషన్, స్కిన్‌కేర్ ఉత్పత్తులను తయారు చేస్తున్న సంస్థ ఇది. క్యాడిలా హెల్త్‌కేర్ కంపెనీకి అనుబంధ కంపెనీ కూడా. చక్కెరకు ప్రత్యామ్నాయంగా ఉపయోగించే స్వీట్‌నర్ (షుగర్ ఫ్రీ), కొలెస్ట్రాల్ లేని ప్రత్యామ్నాయ బట్టర్ (న్యూట్రాలైట్)లతో పాటు న్యూట్రిషనల్ హెల్త్ డ్రింక్‌లను తయారు చేస్తోంది. ఎవర్ యూత్ స్క్రబ్, ఎవర్ యూత్ పీల్ ఆఫ్ మాస్క్, ఫేస్‌వాష్, క్లీన్సర్, టోనర్, తదితర స్కిన్‌కేర్ ఉత్పత్తులను కూడా ఉత్పత్తి చేస్తోంది. సెప్టెంబరు నాటికి అత్యధికంగా అమ్ముడవుతున్న ఉత్పత్తి షుగర్ ఫ్రీ బ్రాండ్‌తో విక్రయిస్తున్న చక్కెరకు ప్రత్యామ్నాయ స్వీట్‌నర్. దేశీయ మార్కెట్లో 94.4 శాతం వాటాను కలిగి ఉంది. స్కిన్‌కేర్ ఉత్పత్తి ఎవర్ యూత్ స్క్రబ్‌కు దేశీయ మార్కెట్లో 32.4 శాతం వాటా ఉంది. కాగా ఎవర్ యూత్ పీల్ ఆఫ్ మాస్క్‌కు 87.7 శాతం వాటా దేశీ మార్కెట్లో ఉంది. ఈ వాటాను మరింతగా పెంచుకునేందుకు గాను మరిన్ని ప్రకటనల ద్వారా వినియోగదారులను ఆకర్షించటానికి ప్రణాళికలను సిద్ధం చేసుకుంది.

సెత్వియా బేస్ట్ ఫార్ములేషన్‌తో ఇటీవలే షుగర్ ఫ్రీ గ్రీన్ అనే ఉత్పత్తిని మార్కెట్లోకి ప్రవేశపెట్టింది. దీనిపై కంపెనీ చాలా ఆశలను పెట్టుకుంది. కాగా సౌదీ అరేబియా, ఖతార్, ఒమన్, మయన్మార్ తదితర ఆసియా దేశాలకు ఇటీవల ఉత్పత్తులను ఎగుమతి చేయటం ప్రారంభించింది. కనీసం మరో ఐదు దేశాలకు త్వరలో విస్తరించాలని యోచిస్తోంది.

షుగర్ ఫ్రీ, ఎవర్ యూత్ ఉత్పత్తులకు ప్రీమియం ధరలను నిర్ణయించటంతో స్థూల లాభ మార్జిన్లు గరిష్ఠ స్థాయిలో దాదాపు 69 శాతం పైగా ఉన్నాయి. న్యూట్రాలైట్ ఉత్పత్తి మార్జిన్లు ముడి సరుకుల ధరలపైన ఆధారపడి ఎప్పటికప్పుడు మారుతూ ఉంటుంది. ఎఫ్ఎంసిజి రంగంలోని ఈ విభాగంలో ప్రస్తుతానికి కంపెనీకి పోటీ లేనందున మార్జిన్లపై ఇప్పుడిప్పుడే ప్రభావం పడే అవకాశం లేదు. దేశీయంగా మూడో అతిపెద్ద పరిశ్రమ అయిన ఎఫ్ఎంసిజిలో 31 శాతం మేర హెల్త్‌కేర్ విభాగానిదే. హౌజ్‌హోల్డ్, పర్సనల్ కేర్ ఉత్పత్తులది మరో 50 శాతం మేర ఉంది. మిగిలింది ఫుడ్ అండ్ బెవరేజెస్ విభాగానిది. ఎఫ్ఎంసిజి రంగంలో కన్స్యూమర్ వెల్‌నెస్ విభాగంలో వచ్చే కొన్నేళ్లపాటు భారీగా వృద్ధి రేటును నమోదు చేయనున్నదని అంచనా. దీంతో ఒక బలమైన కంపెనీగా ఎదగటానికి జైడస్ క్యాడిలా ప్రణాళికలను సిద్ధం చేసుకుంది. అన్ని విభాగాల్లో వాల్యూమ్స్ పెంచుకోవటం ద్వారా లాభాలను పెంచుకోవాలని ఆశిస్తోంది.

ఫండమెంటల్స్

ప్రస్తుత ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికంలో రూ.123.54 కోట్ల నికర లాభం ఆర్జించింది. గత ఏడాదితో పోల్చితే ఇది 18 శాతం అధికం. స్థూల లాభ మార్జిన్లు 2.3 శాతం మేర పెరిగి 69.1 శాతానికి చేరుకున్నాయి. ముడి సరుకుల ధరలు తగ్గిన కారణంగా మార్జిన్లు మెరుగుపడ్డాయి. నికర లాభం 13 శాతం పెరిగి 36.22 మేర సాధించింది. రిటర్న్ ఆన్ ఈక్విటీ ప్రస్తుతం 19 శాతంగా ఉంది. గత మూడేళ్ల సగటు ఆర్ఓఇ 24.11 శాతం. కంపెనీకి దాదాపు రుణాలు లేవు. లాభాల్లో 23.11 శాతం మేర డివిడెండ్ రూపేణా ఇన్వెస్టర్లకు పంచుతోంది. పటిష్ఠమైన ఫండమెంటల్స్ కారణంగా ఇటీవల కాలంలో సంస్థాగత ఇన్వెస్టర్ల దృష్టిని ఆకర్షిస్తోంది. మొత్తం సంస్థాగత ఇన్వెస్టర్ల వాటా 14.39 శాతంగా ఉంది. ఇందులో 7.9 శాతం ఎఫ్ఐఐలది. సెప్టెంబరు త్రైమాసికంలో ఇందులో మదుపు చేసిన ఎఫ్ఐఐల సంఖ్య 5 నుంచి 66కు పెరిగింది. మ్యూచువల్ ఫండ్స్ సంఖ్య కూడా 2 నుంచి 10కి పెరిగింది. గతవారం ఇందులో భారీ వాల్యూమ్స్ నమోదయ్యాయి. 50 వారాల సగటు వాల్యూమ్స్ కన్నా ఎక్కువగా నమోదయ్యాయి.

టెక్నికల్స్

కంపెనీ షేరు రూ.988 స్థాయిలో ఉన్న పైవోట్‌ను స్థాయిని అధిగమించి ముగిసింది. అలాగే గత ఏడాదిన్నరగా ఉన్న కన్సాలిడేషన్ నుంచి బయటపడింది. దీనికి తోడు దాదాపు రెండున్నరేళ్ల అసెండింగ్ ట్రయాంగిల్ బ్రేకౌట్ జరిగింది. స్వల్ప, దీర్ఘకాలిక మూవింగ్ సగటుకు ఎగువన ట్రేడవుతోంది. మూమెంటమ్ ఇండికేటర్లన్నీ బుల్లిష్ ధోరణిని ధ్రువీకరిస్తున్నాయి. ఈ షేరును వచ్చే వారం రూ.1,000 నుంచి రూ.1,050 మధ్య శ్రేణిలో అక్యుములేట్ చేయవచ్చు. టెక్నికల్ స్టాప్‌లాస్ రూ.920. స్వల్పకాలిక లక్ష్యం రూ.1,220. వచ్చే 12 నుంచి 18 నెలల లక్ష్యం రూ.1,515.

టి బ్రహ్మచారి
హెడ్, అసోసియేషన్ ఆఫ్ టెక్నికల్ మార్కెట్ ఎనలిస్ట్స్, హైదరాబాద్ చాప్టర్
tbchary@gmail.com

ఈ ఏడాది 'బుల్' షేర్లు ఇవే!



గత ఏడాది స్టాక్ మార్కెట్ మదుపరులకు మంచి లాభాలు పంచింది. బిఎస్ఇ మార్కెట్ క్యాపిటలైజేషన్ ఏడాది కాలంలోనే రూ.45 లక్షల కోట్లు పెరిగి రూ.152 లక్షల కోట్లకు చేరింది. కొన్ని కంపెనీల షేర్లు నిరాశ పరిచినా సెన్సెక్స్, నిఫ్టీల్లోని ఎక్కువ కంపెనీల షేర్లు ఇన్వెస్టర్లకు మంచి లాభాలే పంచాయి. మరి ఈ ఏడాది ఏ కంపెనీల షేర్లు పరుగెత్తే అవకాశం ఉంది? బ్రోకరేజ్ సంస్థలు ఏ కంపెనీల షేర్లను సిఫారసు చేస్తున్నాయి? ఆంధ్రజ్యోతి 'బిజినెస్ ప్లస్' పాఠకుల కోసం ఆ వివరాలు..

ఆనంద్ రాఠి ఫైనాన్సియల్ సర్వీసెస్

జమ్నా ఆటో

ప్రస్తుత ధర రూ.80.95 **టార్గెట్ ధర** : రూ.95

దేశంలో అతిపెద్ద లీఫ్ స్ప్రింగ్స్ ఉత్పత్తి కంపెనీ ఇది. ఆటోమొబైల్ రంగంలో వీటికి మంచి గిరాకీ ఉంది. ఆర్థిక వ్యవస్థ గాడిలో పడడంతో భారీ, మధ్య తరహా వాణిజ్య వాహనాల వాహనాల తయారీదారులకు కలిసిరానుంది. దీంతో వచ్చే మూడేళ్లలో ఈ కంపెనీ రాబడి ఏటా 13 శాతం చొప్పున పెరిగే అవకాశం ఉంది.

డాబర్ ఇండియా

ప్రస్తుత ధర రూ.348.60 **టార్గెట్ ధర** రూ.400

ఆయుర్వేదం, మూలికలు, ప్రకృతి సిద్ధమైన ఔషధాలు, ఇతర ఉత్పత్తులు అందించే దేశంలోని అతిపెద్ద కంపెనీల్లో డాబర్ ఇండియా ఒకటి. 2017-20 మధ్య కాలంలోనూ డాబర్ ఇండియా అమ్మకాలు ఏటా 16 శాతం చొప్పున పెరిగే అవకాశం ఉంది.

దీపక్ నైట్రైట్

ప్రస్తుత ధర రూ.231.90 **టార్గెట్ ధర** రూ.264

వినూత్నమైన రసాయన ఉత్పత్తులు తయారు చేసే ప్రపంచంలోని ప్రముఖ కంపెనీల్లో ఇది ఒకటి. రబ్బర్, ఫార్మా, ఆగ్రో కెమికల్స్, పేపర్, టెక్స్‌టైల్, పెట్రోకెమికల్ రంగాల్లో ఈ కంపెనీ ఉత్పత్తులకు మంచి డిమాండ్ ఉంది. కంపెనీ ఇటీవలే గుజరాత్‌లోని దహేజ్ దగ్గర రెండు లక్షల టన్నుల వార్షిక ఉత్పత్తి సామర్థ్యంతో ఫెనాల్ ప్లాంట్ ఏర్పాటు చేసింది.

రెలిగేర్ సెక్యూరిటీస్

ఏషియన్ గ్రానిటో ఇండియా

ప్రస్తుత ధర రూ.576.25 **టార్గెట్ ధర** రూ.642

అన్ని వర్గాలకు తగిన ధరలతో ఈ కంపెనీ రకరకాల టైల్స్‌ను మార్కెట్ చేస్తోంది. మిగతా టైల్స్ కంపెనీలతో పోలిస్తే ఉత్పత్తి సామర్థ్యం వినియోగంలోనూ కంపెనీ ముందుంది. 2017-2020 మధ్య కాలంలోనూ కంపెనీ ఆదాయం ఏటా 16 శాతం చొప్పున, నికర లాభం 32 శాతం చొప్పున పెరిగే అవకాశం ఉందని అంచనా.

నీల్‌కమల్

ప్రస్తుత ధర రూ.1,835.75 **టార్గెట్ ధర** రూ.2,097

మౌల్డెడ్ ప్లాస్టిక్ ఫర్నీచర్ రంగంలో నీల్‌కమల్‌కు మార్కెట్లో మంచి పేరుంది. ముడి చమురు ధర పెరుగుతున్నా బ్రాండ్ ఇమేజ్, మార్కెట్లో ఉన్న నాయకత్వ స్థానం కంపెనీకి కలిసి రానున్నాయి. అప్పుల భారం లేకపోవడం కంపెనీకి కలిసొచ్చే మరో ప్లస్ పాయింట్.

భారత్ ఎలక్ట్రానిక్స్

ప్రస్తుత ధర రూ.182.05 **టార్గెట్ ధర** రూ.217

దేశ రక్షణ బడ్జెట్ ఏటా పెరుగుతోంది. ఆయుధ వ్యవస్థలన్నిటినీ దేశంలోనే తయారు చేయడాన్ని ప్రభుత్వం ప్రోత్సహిస్తోంది. కంపెనీ వద్ద ఇప్పటికే రూ.40,000 కోట్ల ఆర్డర్లు ఉన్నాయి. మరో రూ.13,000 కోట్ల ఆర్డర్ల కోసం కంపెనీ చర్చలు జరుపుతోంది.

ఎస్‌ఎంసి ఇన్వెస్ట్‌మెంట్స్ అడ్వైజర్స్

ఎల్ అండ్ టి

ప్రస్తుత ధర రూ.1,256.95 **టార్గెట్ ధర** రూ.1,450

మౌలిక సదుపాయాలకు సంబంధించిన ఇంజినీరింగ్ నిర్మాణ కంపెనీల్లో లార్సన్ అండ్ టూబ్రో (ఎల్ అండ్ టి) దేశంలోనే అతిపెద్ద కంపెనీ. దేశ, విదేశాల్లో ఎల్ అండ్ టి అనేక మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు నిర్మిస్తోంది.

గతి లిమిటెడ్

ప్రస్తుత ధర రూ.135.55 **టార్గెట్ ధర** రూ.158

ఈ కంపెనీ దేశవ్యాప్తంగా సప్లయ్ చెయిన్‌కు సంబంధించి సమగ్ర సేవలు అందిస్తోంది. కొద్ది సంవత్సరాలుగా మార్కెట్లో స్థానాన్ని మరింత పటిష్టం చేసుకుంది.

అహ్లూవాలియా కాంట్రాక్ట్స్

ప్రస్తుత ధర రూ.390.05 **టార్గెట్ ధర** రూ.473

ఈ కాంట్రాక్ట్స్ కంపెనీ వ్యాపారం ఆశాజనకంగా కనిపిస్తోంది. కంపెనీ చేతిలో ఇప్పటికే చెప్పుకోదగ్గ స్థాయిలో ఆర్డర్లు ఉన్నాయి.

గన్నవరం

నియోజకవర్గం

వృద్ధులకు పేస్ట్‌ల పంపిణీ

బుద్ధవరం(గన్నవరం) డిసెంబర్ 31: బుద్ధవరం మహాత్మ గాంధీ సేవా సమితి ఆధ్వర్యంలో వృద్ధులకు, మహిళలకు టూత్ పేస్ట్‌లు, కొబ్బరి నూనె, ఓఆర్‌ఎస్ ప్యాకెట్‌ల కిట్‌ను ఆదివారం పంపిణీ చేశారు. జగన్ యూత్ ఫోర్స్ అధ్యక్షులు కంభంపాటి బస్వంత్ మాట్లాడుతూ, పేదల అభ్యున్నతికిసేవసమితి ద్వారా సేవలందించటం అభినందనీయమన్నారు.



పేస్ట్‌లు అందచేస్తున్న బశ్వంత్

ఎన్ని అడ్డంకులైనా... కోడి రెఢీ

» నిర్వహణ కోసం ప్రత్యేకంగా కమిటీలు » పోలీసు ఆంక్షలున్నా...జరుగుతున్న ఏర్పాట్లు

విజయవాడ రూరల్, డిసెంబర్ 31: సంక్రాంతి అంటేనే కోడి పందాలు గుర్తుకు వస్తాయి. ఈసారి కోడి పందాల నిర్వహణపై హైకోర్టు ఆదేశాలను అమలు చేస్తామని పోలీసులు చెబుతున్నా, నిర్వా హకులు మాత్రం పందాలు వేసేందుకు సిద్ధమవుతున్నారు. విజయవాడ రూరల్ మండలంలోని నున్న, కొత్తూరు తాడేపల్లి గ్రామాల్లోపందాల నిర్వాహకులు సంక్రాంతి మూడు రోజులలో పందాల నిర్వహణ కోసం ఇప్పటికే బరిలను సిద్ధంచేసే పనిలో నిమగ్నమయ్యారు. పందాల నిర్వహణలో భాగంగా గ్రామస్థాయిలో సమావేశాలు పెట్టుకుని ప్రత్యకంగా కమిటీలను కూడా ఏర్పాటు చేసుకున్నారు. ఏదేమైనా కోడి పందాలు వేసి తీరుతామని నిర్వాహకులు చెబుతున్నారు. మూడేళ్ల క్రితం వరకు విజయవాడ రూరల్ మండలంలో కోడి పందాలు జరిగిన దాఖలాలు లేవు. టీడీపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి సంక్రాంతికి పందాలు వేస్తూనే ఉన్నారు. ఈసారి పందాలపై ఉక్కుపాదం మోపుతామని పోలీసు ఉన్నతాధికారులు ఇప్పటికే ప్రకటించారు. జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా కమిటీని కూడా ఏర్పాటు చేశారు. కోడి పందాల నిర్వహణపై హైకోర్టు ఉత్తర్వులను అమలు చేస్తామంటున్న పోలీసులు, సమాచారం ఇస్తేఅడ్డుకుంటామనే చెబుతున్నారు. దీంతో రాజకీయ పార్టీల నాయకులు, ప్రజా ప్రతినిధుల సహకారంతో పందాలు వేసేందుకు ఏర్పాట్లు చేసేస్తున్నారు. కేవలం సంక్రాంతి పందాల కోసమే నున్న, కొత్తూరు తాడేపల్లి, పాతపాడు, మంగళాపురం ప్రాంతాలలోని పలు తోటలలో కోడి పుంజుల ఫారాలను ఏర్పాటు చేయటం గమనార్హం. ఒక్క నున్న గ్రామంలోనే సుమారు 50 వరకు కోడి పుంజుల ఫారాలు ఉన్నాయంటే పందాలకు నిర్వాహకులు ఏమేర సిద్ధమవుతున్నారో అర్థం చేసుకోవచ్చు. కోడి పందాలు వేసేవారితోపాటు, ఆదాయం కోసం కూడా పుంజులను పెంచేవారు కూడా ఉన్నారు. కోడి పందాల నిర్వహణలో అంతా ఏకాభిప్రాయంతో ఉండాలనే ఉద్దేశంతో గ్రామాల్లో సమావేశాలు నిర్వహించుకుని కమిటీలు వేసుకుంటున్నారు. పందాల నిర్వహణకు ఎలాంటి ఆటంకాలు లేకుండా చూసుకునే బాధ్యత ఆ కమిటీలకే అప్పగించినట్లు తెలిసింది.



వేతన కమిటీ సిఫార్సుల అమలుకు హామీ

» ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడును కలిసిన తపాలా ఉద్యోగుల సంఘం

ఆత్కూరు(ఉంగుటూరు) డిసెంబరు 31: య గ్రామీణ తపాల ఉద్యోగుల వేతన కమిటీ సిఫార్సులు త్వరితగతిన అమలు చేసేవిధంగా తమ సహకారం అందించాలని ఉప రాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడిని గ్రామీణ తపాల ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు దోమ రఘుబాబు కోరారు. స్వర్ణభారత్ ట్రస్ట్‌లో ఆదివారం వెంకయ్యనాయుడును గ్రామీణ తపాల ఉద్యోగుల సంఘం వారు మర్యాద పూర్వకంగా కలిసి వినతి పత్రం అందించారు. రఘుబాబు విలేకరులతో మాట్లాడుతూ కమిటీ సిఫార్సులు ప్రస్తుత క్యాబినెట్‌కి అనుకూలంగా ఉందని, గ్రామీణ ప్రాంతాల్లో పనిచేస్తున్న 2.70వేల మంది తపాల ఉద్యోగులకు సంక్రాంతి పండుగ కానుకగా నూతన వేతనాలు, బకాయిలు చెల్లించేవిధంగా తమ సహకారం అందిచాల్సింది అభ్యర్థించినట్లు తెలిపారు. దీనికి స్పందించిన ఉప రాష్ట్రపతి వేతన కమిటీ సీఫార్సులు అమలు చేసేవిధంగా సంబంధిత మంత్రులతో మాట్లాడతానని హామీ ఇచ్చారన్నారు. వెంక్యనాయుడుని కలసినవారిలో ఆలిండియా పోస్టల్ గ్రూప్ సి జనరల్ సెక్రటరీ ఎస్కే. లాల్‌వజీర్, సహాయ కార్యదర్శి కాకర్ల దుర్గాప్రసాద్, యూనియన్ నాయకులు పాల్గొన్నారు.



వెంకయ్యనాయుడుకి వినతి పత్రం అందజేస్తున్న గ్రామీణ తపాల రాష్ట్ర అధ్యక్షులు దోమ రఘుబాబు తదితరులు

మరుగుదొడ్డి నిర్మాణంతోనే ఆరోగ్యవంత సమాజం

గన్నవరం డిసెంబర్ 31: ప్రతి ఇంటిలో మరుగుదొడ్డి ఉంటే ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించవచ్చునని తహసీల్దార్ ఎం.మాధురీ అన్నారు. ఆదివారం స్థానిక పంచాయతీ కార్యాలయం నుంచి ఆత్మగౌరవ బైక్ ర్యాలీ నిర్వహించారు. తొలుత ప్రతిజ్ఞ చేశారు. ద్విచక్ర వాహనాల మీద పట్టణంలో ర్యాలీ నిర్వహించి ఓడిఎఫ్‌పై అవగాహన కల్పించారు. తహసీల్దారు మాట్లాడుతూ ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించేందుకు ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందన్నారు. ఎంపీడీవో వై.ఇందిరా ప్రియదర్శిని మాట్లాడుతూ ప్రజల్లో చైతన్యం తెచ్చి చెంబుకు స్వస్తి పలికించటమే లక్ష్యమన్నారు. ఈవోపిఆర్డీ విఎస్ జాన్సన్, పంచాయతీ కార్యదర్శులు టి.విజయసారధి, శ్రీరామమూర్తి, శ్రీనువణేష్, వీఆర్వోలు రఘురామ ప్రసాద్, సునీల్ పాల్గొన్నారు.



ర్యాలీలో బైక్ డ్రైవ్ చేస్తున్న తహసీల్దార్ మాధురీ

వితంతువులకు చీరల పంపిణీ

హనుమాన్‌జంక్షన్‌రూరల్, డిసెంబరు 31:నూతన సంవత్సర వేడుక సందర్భంగా బాపులపాడు మండలం శేరినరసన్నపాలెం గ్రామంలో ఆదివారం గ్రామ తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు చెన్నుబోయిన రామకోటేశ్వరరావు తన కుటుంబసభ్యులతో కలిసి పేద వితంతు మహిళలకు చీరెలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. గన్నవరం శాసనసభ్యులు వంశీమోహన్ స్ఫూర్తితో పేదలకు వస్త్రదానం చేసినట్లు రామకోటేశ్వరరావు పేర్కొన్నారు. రాజకీయాలకు అతీతంగా వంశీమోహన్ చేస్తున్న సేవాకార్యక్రమాలు స్ఫూర్తిదాయకంగా ఉన్నాయన్నారు. కార్యక్రమంలో గ్రామ తెలుగుదేశం పార్టీ కార్యదర్శి తమ్మిశెట్టి ప్రసాద్, మత్తి లక్ష్మణబాబు, బొలిగర్ల వెంకటేశ్వరరావు సుందరం, తదతరులు పాల్గొన్నారు.



వితంతువులకు చీరలు పంపిణీ చేస్తున్న చెన్నుబోయిన రామకోటేశ్వరరావు

ముస్తాబాదలో సుభానీ గ్యార్మీ వేడుకలు

ముస్తాబాద(గన్నవరం) డిసెంబర్ 31: మండల పరిధిలోని ముస్తాబాదలో శనివారం రాత్రి మహబూబ్ సుభానీ గ్యార్మీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. హైస్కూల్ రోడ్డులోని మహబూబ్ సుభానీ జెండాల వద్ద నుంచి ఊరేగింపు ప్రారంభమైంది. గ్రామ పురవీధులలో తిరిగి ఆదివారం తెల్లవారు ఝామున జెండాల వద్దకు చేరింది. మసీద్ ఇమాం హఫీజ్ హసీన్ ఇక్బాల్ ప్రత్యేక ప్రార్ధనలు చేసి జెండాలను ప్రతిష్టింపజేశారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ ప్రతి ఒక్కరు మహబూబ్ సుభాని చూపిన మార్గంలో నడవాలన్నారు. ఫకీర్లు మేళతాళాలతో పాటు కర్రసాము ప్రదర్శించారు. రాత్రంతా ప్రత్యేక ప్రార్ధనల్లో మిలాద్ జరుగుతుందన్నారు.

జంక్షన్‌లో జెత్మాలానీ సందడి

హనుమాన్ జంక్షన్ రూరల్, డిసెంబరు 31: సినీ నటి కామ్న జెత్మాలనీ ఆదివారం హనుమాన్‌జంక్షన్‌లో హల్‌చల్ చేసింది. ఆమె గన్నవరం విమానశ్రయంలో దిగి రోడ్డు మార్గాన భీమవరంలో రియల్ ఎస్టేట్ వేడుకలో పాల్గొనేందుకు వెళుతూ, హనుమాన్‌జంక్షన్‌లోని పారిశ్రామిక వేత్త పుట్టగుంట సతీష్ గృహంలో కొద్ది సేపు విశ్రాంతి తీసుకున్నారు. అనంతరం బొమ్ములూరులోని సతీష్ లెదర్ ఇండస్ట్రీని సందర్శించారు. పేద విద్యార్థికి ఎడ్యుకేషన్ కిట్‌ను కామ్నా జెత్మాలని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె విలేకరులతో మాట్లాడుతూ తనకు ఏపిలో చంద్రబాబు పాలన, కేంద్రంలో నరేంద్ర మోదీ పాలన నచ్చాయని చెప్పారు. నేను తెలుగుదేశం పార్టీ అభిమానిని పేర్కొన్నారు.కార్యక్రమంలో పుట్టగుంటతోపాటు తెలుగుదేశం పార్టీ బాపులపాడు మండల అధ్యక్షులు వీరమాచినేని సత్యప్రసాద్, లయన్ నేత తాడి రంగారావు, తదితరులు పాల్గొన్నారు.



జెత్మాలానీకి పుష్పగుచ్ఛం ఇస్తున్న పుట్టగుంట సతీష్

ప్రేమ విందుకు ఎమ్మెల్యే వంశీ ఆర్థిక సాయం

ముస్తాబాద(గన్నవరం) డిసెంబర్ 31: మండల పరిధిలోని ముస్తాబాద చిన్న దళితవాడ బాబూ జగ్జీవన్‌రాం కమిటీ ఆధ్వర్యంలో సోమవారం జరిగే ప్రేమ విందుకు ఎమ్మెల్యే వల్లభనేని వంశీ రూ.10వేలు పంపించారు. ఆదివారం ఆ నగదుతో పాటు మరో రూ.5వేలు కలిపి రూ.15 వేలను టీడీపీ జిల్లా కార్యదర్శి మేచినేని బాబు అందజేశారు. పార్టీ గ్రామ అధ్యక్షుడు కనగాల ప్రసాద్, మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ బాజీ, బ్యాంక్ డైరెక్టర్ కంచర్ల ఈశ్వరరావు, బోడా కోటేశ్వరరావు, బోడపాటి రవికుమార్, ప్రదీప్‌దాస్, రామారావు, వేము బసవరావు పాల్గొన్నారు.

లెప్రసీ కాలనీలో నిత్యావసర సరుకుల పంపిణీ

కేసరపల్లి(గన్నవరం): మండల పరిధిలోని కేసరపల్లి శివారు లెప్రసి కాలనీలో బోయపాటి శ్రీమన్నారాయణ, సీతారామాంజనేయులు తల్లిదండ్రులు వెంకట సుబ్బయ్య, సుబ్బమ్మ జ్ఞాపకార్ధం 125మందికి అల్పాహారంతో పాటు నిత్యావసర సరుకులు ఆదివారం అందజేశారు. గన్నవరం ప్రభుత్వ ఆస్పత్రి అభివృద్ధి కమిటీ ఛైర్మన్ మన్నే సుందరరావు మాట్లాడుతూ తల్లిదండ్రుల పేరిట పేదలకు సేవ చేయటం అభినందనీయమన్నారు. కుష్టు రోగులకు తమవంతు సహకారం అందించి ఆదర్శంగా నిలిచారన్నారు. కడియాల హనుమంతురావు, బుచ్చేశ్వరరావు పాల్గొన్నారు.

ఆత్మగౌరవ మోటారు సైకిల్ ర్యాలీలు

హనుమాన్ జంక్షన్ రూరల్, డిసెంబర్ 31: ఆత్మ గౌరవ దీక్షలో భాగంగా ఆదివారం బాపులపాడు మండలంలోని పలు గ్రామాల్లో మోటారు సైకిల్ ర్యాలీలు నిర్వహించారు. వీరవల్లిలో నిర్వహించిన బైక్ ర్యాలీలో ఎంపీడీవో ఆర్ కేశవరెడ్డి, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ సుధాకర్ బాపులపాడులో, ఈఓపిర్డీ కె.శివపార్వతీ ఆరుగోలను తదితర మండల స్థాయి అధికారులు పలు గ్రామాల్లో నిర్వహించిన అవగాహన కార్యకమాల్లో పాల్గొని మరుగు దొడ్ల వాడకంపై అవగాహన కల్పించారు. తిప్పనగుంటలో సర్పంచ్ కలపాల భీమయ్య ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. పలు గ్రామాల్లో సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు ఆశా వర్కర్లు, ఆరోగ్యకార్యకర్తలు పాల్గొని అవగాహన కల్పించారు.

ఇరువురికి చంద్రన్న బీమా పరిహారం అందజేత

హనుమాన్ జంక్షన్ రూరల్, డిసెంబర్ 31: బాపులపాడు మండలం రంగన్నగూడెం గ్రామంలో ఇరువురి కుటంబాలకు చంద్రన్న బీమా పథకం కింద మంజూరైన పరిహారాన్ని రాష్ట్ర ఎపెక్సు కమిటి సభ్యులు ఆళ్ల వెంకటగోపాల కృష్ణారావు ఆదివారం అందించారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కాటూరి శ్రీనివాసరావుకు రూ.5 లక్షలు ప్రమాద బీమా మంజూరు కాగా తక్షణ సాయంగా రూ.5 వేలు అందించారు. గత నెలలో మరణించిన కొలుసు శాంతకుమారికి చంద్రన్న బీమా పథకం కింద మంజూరైన రూ. రెండు లక్షలు అందించారు. కార్యక్రమంలో సర్పంచ్ నత్తా ప్రసన్నరావు, సోసైటి అధ్యక్షులు తుమ్మల దశరధరామయ్య, మిల్కు సోసైటి అధ్యక్షులు మొవ్వా శ్రీనివాసరావు, మాజీ అధ్యక్షులు ఆళ్ల శివశంకరరావు, జన్మభూమి కమిటిసభ్యులు కసుకుర్తి వేణు తదితరులు పాల్గొన్నారు.

జన్మభూమి సభలను విజయవంతం చేయండి

గన్నవరం డిసెంబర్ 31: మంగళవారం నుంచి జరిగే జన్మభూమి సభలను విజయవంతం చేయాలని ఎంపీడీవో వై.ఇందిరా ప్రియదర్శిని సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు, ప్రత్యేకాధికారులు, ప్రజా ప్రతినిధులతో సమావేశం ఆదివారం జరిగింది. ఎంపీడీవో మాట్లాడుతూ అందరూ బాధ్యతాయుతంగా పని చేయాలన్నారు. ప్రతి రోజు రెండు గ్రామాల్లో సభలు ఉంటాయని చెప్పారు. అన్ని శాఖల అధికారులు తప్పని సరిగా పాల్గొనాలన్నారు. ప్రజల సందేహాలను నివృత్తి చేసేందుకు సిద్ధంగా ఉండాలని చెప్పారు.